ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

14-5-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 103, పేజీలు : 12 వెల : 8.00

మాజీ సిఎం జగదీష్ షెట్టార్‌కు తప్పని ఓటమి 5లో

ఒకేఒక్క రోజు ప్రచారం లక్ష పైచిలుకు మెజారిటీ

## కన్నడనాట.. కాంగ్రెస్ జయభేరి

### 136 స్థానాలు హస్తగతం





బలవంతులపై బలహీనుల విజయం: రాహుల్



హైకమాండ్‌దే సిఎం అభ్యర్థి నిర్ణయం: ఖర్గే

### 65కే పరిమితమైన బిజెపి

### 19 స్థానాల్లో జెడిఎస్

### డికెఎస్‌కు లక్షకు పైగా మెజార్టీ

**బెంగళూరు, మే 13:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పూర్తి ఆధిక్యత సాధించింది. మీడియా సంస్థల ఎగ్జిట్‌పోల్ సర్వేల అంచనాలనుదాటి కాంగ్రెస్ మెజార్టీ సీట్లు సాధించింది. శనివారం సాయంత్రానికి మొత్తం 224 స్థానాల ఫలితాలు వెల్లడయ్యాయి. కాంగ్రెస్ 136 స్థానాల్లో గెలుపొందగా, బిజెపి 65 స్థానాల్లో, జెడిఎస్ 19 స్థానాల్లో, ఇతరులు 4 స్థానాల్లో విజయం సాధించారు. ఈ 4 స్థానాల్లో ఒకటి గాలి ≫7



శనివారం బెంగళూరులో గెలుపు అనంతరం కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



కాంగ్రెస్‌కు అభినందనలు - ప్రధాని మోడీ



ఓటమికి బాధ్యత నాదే -సిఎం బొమ్మై



సోనియాకు మాటిచ్చా: - డికెఎస్



ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన గుంతకల్లు వైఎస్సార్సీపీ నాయకులు

## గుంతకల్లు వైఎస్సార్సీ నేతల్లో అసమ్మతి

ఎమ్మెల్యేలపై ఫిర్యాదుల వర్షం

కళ్యాణదుర్గంలో అసమ్మతి వర్గం బాయ్‌కాట్

**అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో:** వచ్చే ఎన్నికల్లోపు అసమ్మతి కార్యకలాపాలను తగ్గించి స్తబ్దతగా ఉన్న నాయకులను మళ్లీ చురుగ్గా పని చేసే విధంగా చర్యలు తీసుకునేందుకు వైఎస్సార్సీ ప్రయత్నాలు చేస్తోంది. దిద్దుబాటు చర్యల్లో భాగంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం నుంచి కసరత్తు ప్రారంభించారు. శుక్రవారం రోజు మూడు నియోజక వర్గాల సమీక్షలుముగియగా.. శనివారంరోజు మరో మూడు నియోజక వర్గాల వైఎస్సార్సీ నాయకులతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలను తీసుకున్నారు. శనివారం రోజు కళ్యాణ దుర్గం, అనంతపురం అర్బన్, గుంతకల్లు నియోజకవర్గా ≫7

## వ్యవసాయ మహిళా కార్మికుల ఆరోగ్య పరిరక్షణ



● రక్తహీనత, సర్వైకల్ కేన్సర్ సమస్యలకు శాశ్వత పరిష్కారం ● ఎఎన్‌ఎంలతో ఇంటింటి ఆరా: సిఎం జగన్

**విజయవాడ, మే13, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీలల్లో, శిశువుల్లో ఉన్న కీలక ఆరోగ్యసమస్యలను పరిష్కరించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. గ్రామాల్లో వ్యవసాయ మహిళా కార్మికుల ఆరోగ్య సమస్యలను గుర్తించి అందుకు తగినట్లు వైద్యం సహాయక చర్యలను అందించేందుకు సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంలోను, పాడి రంగంలోను మహిళల పాత్ర కీలకంగా ఉంటుంది. ఆరోగ్యపరంగా గమనించినప్పుడు వ్యవసాయ కార్మిక మహిళల్లో అనారోగ్య సమస్యలను గుర్తించారు. వారిని దృష్టిలో ఉంచుకుని సిఎం జగన్ ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకుని వచ్చారు.వారికి ఫోలిక్‌యాసిడ్‌తో కూడిన మందులు అందజేస్తున్నారు. ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటికి విధిగావెళ్లి వైద్యసేవలు పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఈ అంశానికి సంబంధించి గ్రామీణ వైద్యసేవలు, మహిళలకు అందుతున్న వైద్య సర్వీసులు ఆరోగ్య పరీక్షలపై సిఎం జగన్ అధికారులతో అప్డేట్ ఫీడ్ బ్యాక్ కోసం విస్తతంగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. నేరుగా వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో సమన్వయం అవుతున్నారు.

ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీల్లో అత్యధికంగా కన్పించే రక్తహీనత పరిస్థితిని అధిగమించేందుకు చర్యలు చేపట్టింది. ఏడాదిలోగా రక్తహీనత అనే సమస్య ఉండకూడదని సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు గడువును నిర్దేశిస్తూ కీలకాదేశాలు జారీచేసారు. స్త్రీలల్లో రక్తహీనతతో పాటుగా ఎక్కువగానే కన్పిస్తున్న సర్వేకల్ క్యాన్సర్ నియంత్రణకు అన్ని విధాలుగా చర్యలు చేపట్టింది.పిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. నవజాత శిశువుల మరణాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది.వారిలో అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా వున్న పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది.ఆ దిశలో సిఎం జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు స్త్రీశిశు సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్య శాఖను అప్రమత్తం చేస్తున్నారు. ఆరోగ్యవంతమైన మంచి సమాజాన్ని నిర్మించే క్రమంలో తల్లులు, వారి పిల్లలకు నిరంతరాయంగా పోషకాహారం అందిస్తున్నట్లు సిఎం జగన్ స్పష్టం చేసారు.

పిల్లలు,తల్లుల్లో ఆహారలేమి కారణంగా బలహీనత, రక్తహీనత వంటి అనారోగ్య సమస్యలున్నాయన్నారు. గర్భిణీల్లో 53%మందికి రక్తహీనత ఉందని, తక్కువ బరువున్న పిల్లలు 31,9శాతం ఉన్నారన్నారు.17.9శాతం మంది పిల్లలు ఎత్తుకు తగిన బరువులేరన్నారు.మరో 31శాతం మంది పిల్లలు బరువుకు తగిన ఎత్తులో లేరన్నారు.ఇంత దుస్థితి ఉన్నప్పటికి గతంలో వున్న పాలకులు పట్టించుకోలేదనే విషయాన్ని గుర్తించాలన్నారు. రాష్ట్రంలో. పిల్లలు, తల్లులు ఎలాంటి అనారోగ్యకర పరిస్థితుల్లో వున్నారో గణాంకాలు, నివేదికలు చెప్పినా అప్పటి ప్రభుత్వాలు కనీసం స్పందించలేదన్నారు. ఇంట్లో తినడానికి తగిన పోషక విలువలతో కూడిన ఆహారం లేకపోతే, అది పిల్లలు మేదస్సు, ఎదుగుదలలో కనిపిస్తోందన్నారు. వైఎస్సా ఆర్ సంపూర్ణపోషణ పథకం, వైఎస్సా ఆర్ సంపూర్ణ పోషణ పథకం ప్లస్ పథకాల ద్వారా దాదాపు 30.16లక్షలమంది అక్కచెల్లెమ్మలకు లబ్ధి అన్నారు. మొత్తంగా ఏటా రూ.1863.11కోట్లు వ్యయంతో పౌష్టికాహారం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం రూ.500కోట్లుకుడా వ్యయం చేయలేదని పునరుద్ఘాటించారు. గతంలో ≫2



కర్ణాటక విజయంపై

## కాంగ్రెస్ సంబరాలు

**విజయవాడ, మే13, ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ భారతదేశంలో బిజెపికి ఇక స్థానం ఉండదని పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు వ్యాఖ్యానించారు.కర్ణాటక సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం ఇందుకు నిదర్శనమన్నారు.దేశ ప్రజలు రాహుల్‌ను భవిష్యత్తు ప్రధానిగా నిర్ణయించారన్నారు.కర్ణాటకలో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆపార్టీ శ్రేణులు సంబరాలు జరుపు కున్నాయి. విజయవాడలో పిసిసి అధ్యక్షుడు రుద్రరాజు,కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా గిడుగు మాట్లాడుతూ కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ ఆశీర్వదించి అద్భుత విజయం అందించారన్నారు.ఎన్నికల ప్రారంభమైన దగ్గర నుంచి ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జు ఖర్గే ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ సహా ఎందరో టీమ్ వర్క్ చేసారన్నారు.2024 ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ విజయం ఖాయమన్నారు. గృహాజ్యోతి, గృహలక్ష్మి, అన్నదాత, యువనిధి, మహిళా శక్తి పథకాలు ప్రజల్లోకి బాగా తీసుకుని వెళ్లారన్నారు.

## తిరుమల కొండపై పరిశుభ్రతకు కృషి

### ప్లాస్టిక్ రహిత కేంద్రంగా తిరుమల: మాజీ సిజెఐ జస్టిస్ రమణ



శనివారం తిరుమలలో ఉచిత బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న మాజీ చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ

**తిరుమల,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని ప్రతిఒక్కరూ తమ ఇళ్లలో దేవుడి గదిలాగే తిరుమలకొండలను భావించి పరిశుభ్రంగా, పవిత్రంగా ఉంచేందుకు కృషి చేయాలని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ పిలుపునిచ్చారు. తిరుమల క్షేత్రాన్ని ప్లాస్టిక్‌రహిత ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చడానికి తిరుమల తిరుపతి దేవస్థానం చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

2008లో అప్పటి టిటిడి జెఇఒ,ప్రస్తుత ఇఒ ఏవి ధర్మారెడ్డిని తమకు ఇలాంటి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరానన్నారు. భగవంతుడు తనకు ఇన్నాళ్ళకు ఆ అవకాశం ఇచ్చారని, "సుందర తిరుమల శుద్ధతిరుమల" కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారని ఆయన తెలిపారు.టిటిడి చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో గొప్పదని,ఇందులో పాల్గొంటున్న ఉద్యోగులు, శ్రీవారిసేవకులు, భక్తులను ఆయన అభినందించారు. తిరుమలలో 1,600మంది పారిశుధ్యకార్మికులు ముందస్తు సమాచారం లేకుండా సమ్మెలోకి వెళ్లడంతో 13రోజులుగా తిరుమలను టిటిడి అధికారులు, ఉద్యోగులు,మీడియా పరిశుభ్రంగా ఉంచేలా స్వచ్ఛందంగా చర్యలు చేపట్టిందన్నారు. శనివారం "సుందర తిరుమల శుద్ధ తిరుమల" కార్యక్రమంలో తిరుమల రెండు ఘాట్‌రోడ్లు, కాలినడక మార్గాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం కోసం నిర్వహించిన కార్యక్రమం విజయవంతమైంది. మాజీప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ కుటుంబ సభ్యులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత, తిరుపతి జిల్లా డిఎంహెచ్ఒ డాక్టర్ యు.శ్రీహరి , టిటిడి సిఇ నాగేశ్వరరావు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సలహాదారుడు డాక్టర్ జయప్రకాష్ ≫2

ఆరోసారి గెలిచిన కాంగ్రెస్ కురువృద్ధుడు 'అప్పాజీ' 5లో

## తుళ్లూరులో ఉద్రిక్తత

### వైఎస్సార్సీ- అమరావతి రైతుల పోటాపోటీ ర్యాలీలు

**తుళ్లూరు, మే13, ప్రభాతవార్త:** రాజధాని ప్రాంతం తుళ్లూరులో శనివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్5 జోన్‌కు వ్యతిరేకంగా జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షుడు, న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్, అమరావతి రైతులు అంబేద్కర్ స్మృతీవనానికి పాదయాత్రగా వెళ్లాలని సంకల్పించారు. మరోవైపు వైఎస్సార్సీ నేతలు కూడా ఇళ్ల పట్టాల పంపిణీకి మద్దతుగా ర్యాలీ చేస్తామని ప్రకటించారు. దీంతో లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా తుళ్లూరు మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేశారు. శనివారం ఉదయాన్నే వైఎస్సార్సీ నేతలు శృంగారపాటి సందీప్, తుమ్మూరు రమణారెడ్డిలను హౌస్ అరెస్టు చేశారు. తుళ్లూరులోని దీక్షా శిబిరం వద్దకు కూడా భారీగా పోలీసులను మోహరించి నిరసన చేస్తున్న రైతులను అడ్డుకున్నారు. కొంతమంది దీక్షా శిబిరం వెనుకవైపు ఉన్న పొలాల్లోకి వెళ్లి అక్కడ నుంచి స్మృతీవనం చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. 144 సెక్షన్ అమల్లో ఉందని పోలీసులు తమను ఆపారే తప్ప రైతులను ఎందుకు ఆపలేదని వైఎస్సార్సీ నేత శృంగారపాటి సందీప్ ప్రశ్నించారు. రోడ్లపైకి వచ్చి రెచ్చగొట్టే విధంగా ముఖ్యమంత్రిని దూషించారని, పోలీసులను సైతం తోసేసి శాంతిభద్రతలకు విఘాతం కలిగించారని మండిపడ్డారు.

## బెంగాల్‌లో 36 వేలమంది టీచర్ల తొలగింపు

### జాబ్ ఫర్ క్యాష్ కేసులో కోల్‌కత్తా హైకోర్టు ఆదేశం

**కోల్‌కతా, మే 13:** ఉపాధ్యాయుల నియామకాల్లో కుంభకోణం కేసులో కలకత్తా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో గతంలో నియమితులైన 36వేలమంది ఉపాధ్యాయుల నియామకాలను రద్దు చేసింది. నియామక ప్రక్రియలో విధివిధానాలు పాటించనందున ఆ నియామకాలు చెల్లవని ప్రకటించింది. ఈమేరకు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ ఆదేశాలు జారీ చేశారు. 'పశ్చిమబెంగాల్‌లో 2016లో నియమితులైన 36వేలమంది ఎలాంటి శిక్షణ తీసుకోకుండా నియమితులయ్యారు. కాబట్టి ఈ నియామకాలు చెల్లవ్వ అని సింగిల్ జడ్జి తీర్పు చెప్పారు. 17 పేజీల తీర్పును వెల్లడించారు. ఖాళీ ఏర్పడిన పోస్టులను మూడు నెలల్లో భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. తొలగించిన ఉపాధ్యాయులు 4 నెలలపాటు పని చేయొచ్చని..అయితే,వారికి పారాటీచర్లకు ≫2

## వారం - వర్జ్యం

14-5-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక
దశమి తె.03-24; శతభిషం ఉ.11-20
వర్జ్యం సా.05-20 ల 06-50
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వారఫలం

**మేషం:** భాగస్వామ్య వ్యాపారులకు యథాతథం. కుటుంబ సమస్యలు పరిష్కారం.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. సమస్యలు తీరుతాయి.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి శుభ యోగం. వాహన యోగం.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. వివాదాలకు దూరంగా వుండడం మంచిది.

**సింహం:** వృత్తి వ్యాపారులకు ధన లాభం. శుభ వార్తలు వింటారు.

**కన్య:** ప్రయాణం లాభిస్తుంది. గృహం/భూమి కొనుగోలు చేస్తారు.

**తుల:** ప్రతికూలతలు వున్నా పనులు పూర్తి చేస్తారు. శుభ వార్తలు వింటారు.

**వృశ్చికం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**ధనుస్సు:** రుణాలు చేతికందివస్తాయి. కుటుంబంలో స్వల్ప మనస్పర్థలు.

**మకరం:** వ్యాపారులకు యథాతథం. చాకచక్యంతో పనులు పూర్తి చేస్తారు.

**కుంభం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. స్వల్ప ధన నష్ట సూచన.

**మీనం:** కుటుంబంలో సమస్యలుంటాయి. ఆర్థికంగా బాగుంటుంది.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*



శనివారం న్యూఢిల్లీలో హజ్ యాత్రికులకు అవగాహన సందర్భంగా మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర శిశు సంక్షేమశాఖ మంత్రి స్మృతి ఇరాని

# పరిశుభ్రతకు కృషి

≫సాయి 2వేలమంది టిటిడి,జిల్లా యంత్రాంగం,తిరుపతి నగరపాలకసంస్థ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, పోలీసులు భాగస్వామ్యంతో ఘాట్‌రోడ్లు, కాలినడక మార్గాల్లో పేరుకుపోయిన,నిల్వవున్న ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి తొలగించారు. ఈ కార్యక్రమం శనివారం ఉదయం 7గంటల నుంచి 11.30గంటల వరకు దాదాపు నాలుగన్నరగంటలకుపైగా సాగింది. అధికారులే పారిశుధ్యకార్మికులుగా ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు చేయడంతో మొదటిఘాట్‌రోడ్డు (డౌన్‌రోడ్డు)లో 582 సంచులు, రెండోఘాట్‌రోడ్డు (అప్‌రోడ్డు)686 సంచులు, అలిపిరి నడకమార్గంలో 296సంచులు, శ్రీవారిమెట్టు నడకమార్గంలో 66 సంచులు మొత్తం 1590 సంచులలో వ్యర్థాలను తొలగించారు. తిరుమలకు వచ్చే భక్తులు కూడా పరిశుభ్రతను పరిరక్షించడం తమ బాధ్యతగా భావించాలని, నిర్ధేశించిన ప్రదేశాల్లోనే ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను పారవేయాలని జస్టిస్ రమణ సూచించారు. తిరుమలనుంచి తిరుపతికి వెళ్లే మొదటిఘాట్‌లో 7వమైలు ఆంజనేయస్వామి విగ్రహం వద్ద జస్టిస్ రమణ, టిటిడిఇఒ ధర్మారెడ్డి పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఉన్నఫళంగా 25రోజుల క్రిందట సమ్మెలోకి వెళ్లినా భక్తులకు ఇబ్బంది కలగకుండా తిరుపతితో బాటు చుట్టుపక్కల ఉన్న మున్సిపల్‌కార్పొరేషన్లు, పంచాయతీల నుంచి పారిశుధ్యకార్మికులను రప్పించి టిటిడి అధికారులు,ఉద్యోగులతో పారిశుధ్య పనులు చేశామన్నారు. ఇదే స్ఫూర్తితో రెండు ఘాట్‌రోడ్లు, రెండు నడకమార్గాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేయడానికి శనివారం సామూహిక పారిశుధ్య కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఇకపై ప్రతినెలా రెండో శనివారం సుందర తిరుమల శుద్ధ తిరుమల కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. తిరుమలకు భక్తులు ఎవరూ ప్లాస్టిక్ ఉత్పత్తులను తీసుకురావద్దని కోరారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారికి సేవచేయడానికి వచ్చిన అవకాశంగా అన్ని విభాగాల అధికారులు భావించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఘాట్ రోడ్లు, నడకమార్గాల్లో పక్కన పడేసిన ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ సీసాలు సంబంధిత వస్తువుల చెత్త విరివిగా ఉన్నాయని, వాటిలో శనివారం ప్లాస్టిక్ సీసాలు నాన్ డీగ్రేడబుల్ ప్లాస్టిక్ సంచులు తదితర చెత్తను వేరుచేసి సేకరించి వాటిని టిటిడి వాహనాల్లో తరలించారు. తిరుమల కొండలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు తామంతా ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని పోలీసు, రెవెన్యూ, వైద్యఆరోగ్య,టిటిడివిభాగాల అధికారులు, ఉద్యోగులు సేవా స్ఫూర్తితో వెల్లడించారు.

# టీచర్ల తొలగింపు

≫ ఇచ్చే జీతాలు మాత్రమే చెల్లించాలని ఆదేశించారు. పశ్చిమబెంగాల్‌లో ఇంతటి అవినీతిని గతంలో ఎన్నడూ చూడలేదని జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ వ్యాఖ్యానించారు. స్కూల్‌జాబ్ ఫర్ క్యాష్ స్కామ్‌గా పేరున్న ఈ కేసులో ఇప్పటికే మాజీమంత్రి పార్థాఛటర్జీ, ప్రైమరీ ఎడ్యుకేషన్ మాజీచైర్మన్ మాణిక్‌భట్టాచార్య అరెస్టయ్యారు. కాగా, హైకోర్టు తీర్పుపై బెంగాల్ ప్రభుత్వం స్పందించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణుల సలహా తీసుకుంటామని తెలిపింది.

# ఆరోగ్య పరిరక్షణ

≫ బాలింతలు, చూలింతల విషయంలోగాని,నవజాత శిశువుల ఆరోగ్య విషయంలోగాని ఎటువంటి ప్రమాణాలు పాటించలేదన్నారు.ఆ ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు కారణంగా బాలింతలు,చూలింతలు,నవజాత శిశువుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా,ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.తమ ప్రభుత్వం పిల్లలకు,తల్లులకు పౌష్టికాహారాన్ని అందించడాన్ని కీలక లక్ష్యంగా తీసుకుందన్నారు..రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారాం అందిస్తామని, చదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కి, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్దిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. అంగన్‌వాడీల ద్వారా వారి కోసం నిర్దేశించిన సంపూర్ణ పోషణ్,పోషణ్+లను ద్వారా వారికి అందాల్సిన పోషకాహారం అందివ్వాలని ఈ విషయంలో అలసత్వం ఉండకూడదని తెలిపారు.రక్తహీనత(అనేమీయా) సమస్యను గుర్తించిన స్త్రీలకు కచ్చితంగా ఆరోగ్యకార్యకర్తల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు.

ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్‌ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అన్నం.పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కి, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు. దీనికొరకు ప్రభుత్వం ఒక్కొక్కరిపై నెలకు రు.850 చొప్పున మొత్తం రు.591.60కోట్లు ఖర్చుచేయనుంది.ఈ అంశాలన్నింటి సీఎం జగన్ తన ప్రసంగంలో వివరిస్తూ సంపూర్ణ పోషణ పథకంలో మెనుపరంగా ఇంకా ఏమైనా మార్పులు తీసుకుని రావాలంటే అధికారులు సూచించాలన్నారు.ఎకు ్కవ ఖర్చయినా పర్వాలేదు,తినడానికి ఆసక్తికరంగా మెను ఉండాలన్నారు.ప్రతి లబ్ ్ధదారునికి గతంలో రూ.రెండువందలు కుడా ఖర్చుచేసిన పరిస్దితులేవన్నారు.అయితే తమ ప్రభుత్వం రూ.1100 ఖర్చు చేస్తోందన్నారు.ఆరోగ్యవంతమై సమాజం ఏర్పడాలంటే తల్లుల.పిల్లల ఆరోగ్యం బాగుండాలన్నారు.తల్లులకు,పిల్ ్లలకు పౌష్టికాహారం అందించే సంక్షేమ కార్యక్రమాల అలసత్వం ఉండకూడదన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని బాలింతలు,చూలింతలు,నవజాత శిశువుల్లో రక్తహీనత ప్రధాన సమస్యగా ఉందన్నారు.

ఈ నేపథ్యంలో వారికి మంచి పౌష్టికాహారం అందచేయాల్సిన బాధ్యతను అధికారులు కచ్చితంగా గుర్తించాలన్నారు.వైఎస్సార్ సంపూర్ణపోషణప్లస్, వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాలను ద్వారా వారికి ప్రయోజనాన్ని కల్పించడంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. ఈ పథకాల నిర్వాహణ విషయంలో జిల్లా కలెక్టరు,జాయింట్ కలెక్టర్లు,స్త్రీ.శిశుసంక్షేమ శాఖాధికారులు నిరంత పర్యవేక్షణను కలిగివుండాలన్నారు.గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పథకం అమలు తీరుపై నిత్య నివేదికలను ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు పంపించాలన్నారు. రాష్ట్రంలో శిశుమరణాలను తగ్గించే దిశలో ప్రభుత్వం చిత్తశుద్దితో పనిచేస్తుం దన్నారు. సంపూర్ణపోషణ్ పథకాల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంతోపాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు బలవర్దకమైన పౌష్టికాహారాన్ని అందజేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. గ్రామీణ స్త్రీల్లో అత్యధికంగా కన్పిస్తున్న సర్వైకల్ క్యాన్సర్‌పై దృష్టి పెట్టాలని సిఎం జగన్ ఆదేశించారు.ఈ విషయంలో ఆరోగ్య కార్యకర్తల నుంచి ఉన్నత వైద్యాధికారులు దృష్టి పెట్టాలన్నారు.



శనివారం ఆత్మకూరు బహిరంగసభలో మాట్లాడుతున్న నారా లోకేష్

# చక్రపాణి చీటింగ్ బయటపెడతా

## ఎన్నికేసులు పెట్టుకుంటావో...పెట్టుకో...తగ్గేదేలే

## యువగళం పాదయాత్రలో నారా లోకేష్

**నంద్యాల, మే 13, ప్రభాతవార్త:** టిడిపి కార్యకర్తల పార్టీ అని జగన్‌రెడ్డిది దొంగలు, డకాయిట్‌ల పార్టీ అని శ్రీశైలం ఎమ్మెల్యే చీటింగ్ చక్రపాణిరెడ్డి ఎన్నో అన్యాయాలు, అక్రమాలు, అవినీతి చేశారని మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏవరికి ఇవ్వాల్సింది వారికి అందజేస్తామని నారా లోకేష్ హెచ్చరించారు. శనివారం శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు బహిరంగ సభలో మాట్లాడారు. నియోజకవర్గ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జీ గౌరు వెంకటరెడ్డి సమక్షంలో బహిరంగ సభ నిర్వహించారు. శ్రీశైలం నియోజకవర్గం అధ్యాత్మిక, పర్యాటక కేంద్రమని వృదాగా పోతున్న కృష్ణ జలాలను రాయలసీమకు తరలించాలని మొదట అలోచించి తెలుగుగంగ ప్రాజెక్టు వెలుగోడు జలాశయం నిర్మించింది స్వర్గీయ నందమూరి తారకరామారావు అని గుర్తుచేశారు. జగన్ ఓ పిరికోడని అందుకే మీ లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడానికి జిఒనం.1 తెచ్చారన్నారు అంబేద్కర్ రాజ్యంగం గెలిచింది. రాజారెడ్డి రాజ్యాంగం చెత్తబుట్టలో పడింది. ఎన్ని కేసులు పెట్టుకుంటావో పెట్టుకో తగ్గేదేలే అంటూ పేర్కొన్నారు. బ్రదర్ బీకేర్‌ఫుల్, భయం మా బయోడెటాలో లేదు. సాగనిస్తే పాదయాత్ర అడ్డుకుంటే దండయాత్ర ఏవడైనా అడ్డుకుంటారో వారి తోలుతీస్తామని హెచ్చరించారు. శ్రీశైలం నియోజకవర్గంలో అడుగడుగునా పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కరివేన గ్రామస్థులు తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నామని వైద్యసౌకర్యాలు లేవని పేర్కొన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే పేరుచెప్పి చీటింగ్ చక్రపాణి అంటూ సంబోదిస్తు అవినీతి చిట్టాను విప్పుతానని తెలుపుతూ రేపు వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే మా కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదుచేశారు. ఇంతకింతకు తీర్చుకుంటామని హెచ్చరించారు.

శ్రీశైలం గడ్డపై తిరిగి పసుపు జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలందరు ఐక్యమత్యంతో పోరాడి టిడిపిని అధికారంలోకి తేవాలని ఆయన సభికులకు తెలిపారు. ఉసరవెల్లి జగన్ అధికారం పోయే రోజులు దగ్గరకు వచ్చాయని రాయలసీమకు బిడ్డను అంటారు కానీ ఆయన రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ అని అరోపించారు. రాయలసీమలో ఎత్తిపోతల పథకం ఏఒక్కటైనా చేశారా అంటూ ప్రశ్నించారు. ఆత్మకూరులో వైసీపీ కార్యకర్తల దందా కొనసాగుతుందని అవినీతి, అక్రమాలతో రాజ్యమేలుతున్నారని ప్రజల సొమ్ముతో బ్యాంకు ఎత్తిపోతే అందులో వైసీపీ వారికి వాట ఉందని అరోపించారు. రాయలసీమలో 1000 అడుగుల వరకు బోర్లు వేస్తే కానీ నీరు రావు కరెంటు బిల్లు వస్తుందో రైతులు ఎలా కట్టకుంటారు అని అరోపించారు. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు, పేద ప్రజలకు అండగా ఉండి అందరికి సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. శ్రీశైలం ఏమైనా అభివృద్ధి చెందిదా, ఏవరిజీవితాలైన మారాయా? ఎమ్మెల్యే, ఆయన తమ్ముడు, బంధువులు, అనుచరులు కలిసి దోచుకుంటున్నారు. భూ కబ్జాలు, ఇసుక, ఎర్రమట్టి అక్రమంగా తరలిస్తున్నారు. అందుకే ఆయన పేరు శిల్పా చక్రపాణి కాదు చీటింగ్ చక్రపాణి అని అరోపించారు. రూ.5 లక్షల పనికి కూడ 10 శాతం కమిషను తీసుకుంటున్నారంటే డబ్బు పిచ్చి ఎంత ఉందో అర్థం చేసుకోవాలన్నారు. వర్ధన్ బా ్యంకు అంటే శిల్పా బ్యాంకు అన్నారు. ఆ బ్యాంకు వంద కోట్లు సేకరించి దుకాణం సర్దేసిందని బ్యాంకు పెట్టిన బీనామీని పార్టీ నుంచి సస్పెండ్ చేయించి డబ్బు మొత్తం చీటింగ్ చక్రపాణి కోట్టెశారని అరోపించారు. చివరకు శ్రీశైలం దేవస్థానాన్ని ఏటిఎం లా మార్చుకున్నారని తన ఏజేన్సీ ద్వారా కాంట్రాక్టు ఉద్యోగాల నియమాకాల్లో భారీ అక్రమాలకు పాల్పడ్డారని అరోపించారు. వ్యాపారుల నుంచి అక్రమ వసూళ్లు, అక్రమ షాపుల ఏర్పాటు, లడ్డు తయారీలో అక్రమాలకు పాల్పడి దేవుడి సొమ్ము కాజేస్తున్నారని పేర్కొన్నారు. కృష్ణాపురం గ్రామంలో దేవాలయానికి చెందిన 40 ఎకరాల భూమిని ఆయన అనుచరుడు పుల్లారెడ్డి కబ్జాచేసి అమ్మేసుకున్నారని అరోపించారు. రియల్ ఏస్టేట్ వెంచర్‌లో తమ్ముడికి 10 శాతం కప్పం కట్టాల్సిందే అన్నారు. ఆయన అనుచరుడు అంజాద్ అలీ రూ.10 కోట్ల విలువచేసే అసైన్డ్ భూములు కబ్జాచేశారని అరోపించారు. ఇచ్చిన హామిలు ఏఒక్కటి నిలబెట్టుకోలేదని పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌కు అభినందనలు: ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి , హైదరాబాద్,మే13:** కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు నేపథ్యంలో ఆ పార్టీ నేతలకు ప్రధాని నరేంద్రమోడి శుభాకాంక్షలు తెలిపారు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి అభినందనలు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని మోడీ ట్వీట్ చేశారు. ఇదే సమయంలో బిజెపి కోసం కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అకుంఠిత దీక్షతో పనిచేసిన ప్రతి ఒక్క బిజెపి కార్యకర్తను అభినందిస్తున్నానని, రానున్న కాలంలో శక్తివంచన లేకుండా కర్ణాటకకు సేవ చేద్దామని కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ మరో ట్వీట్ చేశారు. కర్ణాటక ఎన్నికల్లో ప్రధాని మోడీ విస్తృతంగా ప్రచారం నిర్వహించిన సంగతి తెలిసిందే. దాదాపు 20 సమావేశాలు, రోడ్‌షోల్లో ఆయన పాల్గొన్నారు. ప్రధాని రాకతో బిజెపి శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది.ఈసారి కూడా బిజెపి విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేసింది. కానీ ఫలితాలు భిన్నంగా వచ్చాయి. మరోవైపు కర్ణాటకలో బిజెపి పరాజయానికి పూర్తి బాధ్యత వహిస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై తెలిపారు. ఓటమికి గల కారణాలను విశ్లేషించుకుని 2024 లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతామని ఆయన అన్నారు.

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా స్పందించారు. బిజెపికి ఇన్నాళ్లు సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు కర్ణాటక ప్రజలకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలోని బిజెపి కర్ణాటక ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తుందని తెలిపారు.

# బలవంతులపై బలహీనుల విజయం: రాహుల్

**బెంగళూరు, మే 13:** కర్ణాటక ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇది బలవంతులపై బలహీనులు సాధించిన విజయమని అన్నారు. పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కర్ణాటక ప్రజలకు అభినందనలు తెలిపారు. ఢిల్లీలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ ద్వేషంతో నడిచే మార్కెట్ మూతబడింది. ప్రేమ దుకాణాలు తెరుచుకున్నాయి అని అన్నారు. పేద ప్రజల శక్తి గెలిచిందనిచెప్పారు. తాము నిజాయతీతో, ప్రేమతో పోరాటం చేశామనని, దాన్ని ప్రజలు స్వీకరించి ఇంత పెద్ద విజయం అందించారని పేర్కొన్నారు. పేదల కోసం కాంగ్రెస్ పోరాడిందని అన్నారు. ప్రేమతో కన్నడ ప్రజల మనసులు గెలుచుకున్నామని అన్నారు. ఈ ఫలితాలే అన్ని రాష్ట్రాల్లో రిపీట్ అవుతాయని రాహుల్ ధీమా వ్యక్తం చేశారు.

# హైకమాండ్‌దే సిఎం అభ్యర్థి నిర్ణయం: ఖర్గే

**బెంగుళూరు, మే 13:** కర్ణాటకలోకాంగ్రెస్ వెల్లువలాంటి విజయం నమోదుచేసిననేపథ్యంలో ఇపుడు రాష్ట్రముఖ్యమంత్రి పదవిపైనే చర్చ సాగుతోంది. సిఎంగా ఎవరికి బాధ్యతలు అప్పగించాలనే విషయాన్ని కాంగ్రెస్‌నేతలు సోనియా గాంధీ రాహులన గాంధీలునిర్ణయిస్తారని ఆపార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుత పనితీరు చూపించిందని, రాష్ట్రంలో బిజెపి దుష్టపాలనకు ప్రజలు ముగింపుపలికారన్నారు. కొత్తగా గెలిచిన సభ్యులందరూ సాయంత్రంలోగా బెంగళూరుకు రావాలని ఆదేశించామని, ప్రభుత్వ ఏర్పాటుకు తగిన విధానాలను పార్టీ అనుసరిస్తుందన్నారు. ఈ సాయంత్రంలోగా గెలిచిన తమ పార్టీ ఎమ్మెల్యేలు అందరూ రావాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. హైకమాండ్ పరిశీలకులను పంపిస్తుందని, తర్వాత ప్రభుత్వ ఏర్పాటుకోసం తగిన ప్రక్రియ కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ విజయం జనతా జనార్ధన విజయమని ప్రత్యర్థి బిజెపికంటే స్పష్టమైన ఆధిక్యం ప్రజల ఘనతవల్లనే వచ్చిందన్నారు. దుర్మార్గపుపాలనకు వ్యతిరేకంగాప్రజల ఆగ్రహం చూపించారని, అందుకే మాకు ఓటువేసారన్నారు. కర్ణాటక ఓటర్లు జాగృతమయ్యారనేందుకు ఇదే నిదర్శనం అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా, డజన్లకొద్దీమంత్రులు, ముఖ్యమంత్రి ఇతరరాష్ట్రాలముఖ్యమంత్రులు ఇక్కడే మకాంవేసి అంగబలం, ధనబలం, కండబలం ఉపయోగించిన ఆప్రజలు కలిసికట్టుగా కాంగ్రెస్‌కే పట్టంకట్టారన్నారు.

# గెలిపించి తీరుతానని సోనియాకు మాటిచ్చా: డికెఎస్

**న్యూఢిల్లీ, మే 13:** కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ వెల్లువలా విజయం సాధించడంపై కర్ణాటక పిసిసి అధ్యక్షుడు డికెశివకుమార్ ఉద్వేగభరితంగా స్పందించారు. సోనియా గాంధీకి తాను కర్ణాటకను గెలిపించి ఇస్తానని మాట ఇచ్చానని, మాటనిలబెట్టుకున్నానన్నారు. సోనియా రాహుల్, ప్రియాంకగాంధీ, మల్లిఖార్జున్‌ఖర్గేలకు తాను స్పష్టమైన హామీ ఇచ్చానని, కర్ణాటకను గెలిపించి తీరుతానని చెప్పానని అన్నారు. తాను జైలులో ఉన్న సమయంలో సోనియాగాంధీ స్వయంగా వచ్చిన తనను పరామర్శించిన సందర్భం జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేనని 61 ఏళ్ల శివకుమార్ చెప్పారు. ముఖ్యమంత్రి పదవికి ప్రధాన అభ్యర్థిగా రేసులో ఉన్న శివకుమార్ తమ భవిష్యత్తు కార్యాచరణ హైకమాండ్‌నిర్ణయిస్తుందని చెప్పారు. మూడేళ్లుగా తన కంటికి నిద్ర కరువయిందని, తనపై ఎంతో నమ్మకం ఉంచిన సోనియాకు తాను కృతజ్ఞతలు చెపుతున్నట్లు తెలిపారు. ఆరోజునుంచి ఇప్పటికీ తాను నిద్రపోలేదన్నారు. మాజీ సిఎం సిద్దరామయ్యతోసహా అందరూ పార్టీ విజయానికి విశేషకృషిచేసారని అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం డికెఎస్‌తోపాటు సిఎం పదవికి 75 ఏళ్ల సిద్ధరామయ్యకూడా రేసులో ఉన్న సంగతి తెలిసిందే. కర్ణాటక ప్రజలు మార్పు కోరుకున్నారని, ప్రధాని మోడీకి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన తీర్పు అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. కౌంటింగ్‌ప్రారంభించిన రెండు గంటల్లోపే కాంగ్రెస్‌పార్టీ సగానికిపైగా సీట్లలో ఆధిక్యం చూపించింది.

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:13/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 348620
2nd Prize Rs.7000/- 53579
3rd Prize Rs.3500/-
00240 06153 07959 16024 17049
25096 57679 82109 85039 90504
4th Prize Rs.200/-
0372 1288 4927 5433 5623 5991 6281
7383 8262 9408
5th Prize Rs.100/-
1032 1651 1825 1946 2485 3974 8527
8923 9544 9892
6th Prize Rs.50/-
0017 2106 3436 5036 6427 7779 9676
0099 2117 3495 5043 6694 7983 9706
0142 2178 4006 5171 6726 8102 9728
0178 2196 4083 5185 6779 8420 9738
0550 2290 4180 5237 7071 8483 9819
0574 2346 4323 5249 7187 8524 9873
0600 2613 4360 5290 7223 8708 9882
0959 2622 4484 5295 7354 8838 9907
1257 2657 4519 5570 7391 8841 9941
1316 2945 4581 5676 7507 8934 9999
1474 3007 4691 5870 7565 9055
1543 3088 4826 6112 7609 9175
1892 3179 4829 6158 7639 9223
1979 3263 4849 6216 7754 9239
2007 3323 5017 6282 7755 9412

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 537661
2nd Prize Rs.7000/- 75156
3rd Prize Rs.3500/-
17160 20743 41875 43586 49360
51651 54127 68712 69090 84525
4th Prize Rs.200/-
0390 0740 0971 0996 3814 5442 5901
6172 7360 9333
5th Prize Rs.100/-
0042 0627 2131 2132 2410 3090 5691
6469 9610 9680
6th Prize Rs.50/-
0053 1928 2947 4514 5695 6614 8726
0094 2041 3016 4585 5763 6977 8807
0189 2140 3025 4968 5781 7065 9150
0451 2172 3042 4994 5808 7432 9299
0460 2278 3200 5016 5815 7469 9324
0582 2280 3279 5130 5820 7479 9591
0883 2281 3285 5215 5962 7594 9632
0924 2291 3462 5296 6254 7677 9735
1041 2540 3515 5303 6394 7687 9918
1169 2562 3548 5372 6463 7781 9960
1332 2615 3641 5391 6472 8512
1407 2670 4026 5429 6486 8574
1638 2794 4246 5478 6492 8644
1656 2862 4334 5493 6527 8664
1879 2866 4417 5538 6591 8669

## ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:13/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 797872
2nd Prize Rs.7000/- 49245
3rd Prize Rs.3500/-
35353 36156 38301 58714 70151
73538 76495 83453 84722 89590
4th Prize Rs.200/-
0318 0876 3094 3312 4747 7197 7220
7434 7586 9618
5th Prize Rs.100/-
0611 1328 1701 1954 2822 6164 6657
6675 7656 8534
6th Prize Rs.50/-
0185 1705 3035 4180 6361 7767 8764
0200 1719 3073 4181 6527 7852 8784
0204 1740 3174 4349 6564 7985 8984
0212 1755 3272 4412 6647 8039 9213
0363 1766 3309 4694 6689 8050 9289
0411 1864 3450 4738 6702 8117 9433
0470 1914 3564 4782 6729 8146 9471
0566 2049 3629 5045 6737 8150 9564
0698 2092 3685 5252 6846 8354 9677
0734 2262 3789 5438 6854 8355 9991
0788 2342 3867 5559 7169 8389
0842 2473 3970 5877 7660 8491
1195 2700 4051 5915 7677 8572
1208 2701 4110 5947 7747 8734
1679 2905 4156 5975 7756 8752

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 958313
2nd Prize Rs.7000/- 28351
3rd Prize Rs.3500/-
00430 06990 07042 08341 10923
39507 72265 76878 86387 95492
4th Prize Rs.200/-
1473 2491 3991 5324 5347 6622 6960
7238 7523 9557
5th Prize Rs.100/-
0389 2713 3409 6503 6599 6665 7036
8690 9522 9568
6th Prize Rs.50/-
0065 1395 2812 4330 6400 7850 8917
0083 1449 2904 4453 6539 8024 9069
0234 1548 2935 4573 6550 8066 9141
0319 1629 3115 4743 6660 8080 9191
0585 1648 3438 4802 6755 8165 9334
0712 1885 3457 4814 6782 8246 9498
0775 1907 3462 5264 6927 8307 9640
0892 2050 3464 5687 6945 8385 9651
0981 2150 3574 5720 7152 8400 9729
1079 2319 3617 5736 7153 8417 9887
1098 2463 3642 5906 7168 8523
1149 2522 3792 6012 7178 8771
1282 2566 3941 6058 7365 8775
1336 2594 4007 6140 7525 8836
1343 2597 4238 6242 7672 8893

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:13/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 646524
2nd Prize Rs.7000/- 67175
3rd Prize Rs.3500/-
01911 02808 07151 16592 18991
48467 55940 68719 91836 95742
4th Prize Rs.200/-
0726 1588 2463 4128 5491 6680 6799
7865 7982 8488
5th Prize Rs.100/-
0966 1552 2010 2086 2766 3051 6146
7323 7367 9316
6th Prize Rs.50/-
0076 0945 2870 4750 6606 8023 9097
0158 1011 2894 4889 6619 8056 9385
0216 1151 3220 4904 6812 8119 9533
0289 1164 3233 4970 6814 8149 9544
0339 1230 3265 5008 6846 8257 9578
0498 1350 3426 5114 6899 8314 9688
0513 1360 3452 5176 6918 8508 9724
0563 1421 3683 5206 7081 8656 9736
0656 1618 3766 5588 7176 8668 9854
0758 1649 3847 5823 7377 8703 9952
0776 1908 3951 5931 7409 8714
0812 2089 4103 6221 7545 8733
0815 2148 4192 6288 7612 8784
0842 2331 4438 6314 7699 8840
0909 2765 4625 6520 7962 9084

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 718195
2nd Prize Rs.7000/- 68291
3rd Prize Rs.3500/-
01506 11708 17144 39827 46753
48750 78402 79627 86969 88127
4th Prize Rs.200/-
1422 3293 3793 4357 4612 5343 5579
6380 6595 7992
5th Prize Rs.100/-
1235 3309 3840 5211 5283 5727 7105
8131 8244 8492
6th Prize Rs.50/-
0028 1469 2943 4252 5854 7572 8932
0114 1860 2963 4271 6336 7577 9032
0202 1941 3058 4305 6484 7656 9153
0290 2006 3067 4315 6561 7809 9185
0291 2396 3076 4471 6677 8033 9544
0507 2406 3216 4474 6778 8181 9574
0529 2455 3450 4490 6843 8258 9869
0725 2490 3833 4494 6899 8272 9879
0803 2507 3878 4535 6994 8475 9895
0875 2566 3914 4958 7032 8687 9934
1049 2648 3934 5305 7041 8692
1067 2711 3937 5326 7098 8705
1127 2812 3952 5336 7322 8752
1220 2866 4075 5541 7323 8771
1418 2898 4136 5846 7450 8803

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:13/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 824945
2nd Prize Rs.7000/- 85238
3rd Prize Rs.3500/-
00831 10749 13825 31820 41514
56877 57239 67113 80431 86285
4th Prize Rs.200/-
1706 2933 4164 4346 4933 5458 6181
6261 8465 9363
5th Prize Rs.100/-
0299 1775 2826 3537 6143 7450 7661
8057 8945 9414
6th Prize Rs.50/-
0114 1279 2588 4045 6159 7930 9330
0129 1361 2630 4270 6163 8029 9409
0134 1499 3040 4368 6197 8086 9440
0190 1539 3149 4586 6222 8279 9479
0390 1848 3153 4798 6669 8290 9523
0434 2008 3195 4826 6875 8405 9569
0442 2053 3278 4969 6914 8486 9572
0474 2101 3289 4999 6996 8532 9608
0961 2105 3291 5038 7062 8722 9801
0967 2131 3344 5055 7088 8813 9884
1030 2156 3525 5156 7242 8988
1102 2282 3539 5359 7244 9026
1107 2338 3563 5545 7309 9075
1171 2371 3784 5844 7342 9144
1242 2449 3934 6131 7900 9235

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 334890
2nd Prize Rs.7000/- 00951
3rd Prize Rs.3500/-
01697 02226 08752 14038 18612
30706 31306 48818 63301 80540
4th Prize Rs.200/-
0523 2019 2786 5251 6276 6862 7578
8845 9105 9759
5th Prize Rs.100/-
1814 2421 3240 3903 4715 4797 7164
7430 7928 8269
6th Prize Rs.50/-
0050 1285 3416 4679 6196 7873 8951
0139 1333 3503 4844 6262 8001 9007
0205 1505 3523 4880 6352 8004 9403
0276 1540 3574 5061 6393 8074 9440
0293 1803 3766 5066 6731 8172 9675
0378 2008 3819 5068 6745 8183 9680
0431 2177 3861 5243 6820 8186 9714
0566 2240 3942 5481 7208 8217 9754
0573 2296 4113 5589 7213 8288 9908
0612 2336 4179 5597 7222 8340 9990
0894 2369 4249 5629 7270 8383
0930 2412 4286 5873 7285 8425
0977 2550 4363 6048 7528 8528
1077 2998 4500 6107 7724 8744
1272 3070 4543 6186 7848 8755

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:13/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 235223
2nd Prize Rs.7000/- 27549
3rd Prize Rs.3500/-
14135 27351 46984 57944 59290
63446 64704 75621 77313 85981
4th Prize Rs.200/-
0353 1194 1454 4016 6163 7028 7103
8642 9288 9895
5th Prize Rs.100/-
1067 2588 3084 3658 5318 5381 5660
6383 7510 7651
6th Prize Rs.50/-
0036 1620 3324 4733 5724 7284 8899
0037 1859 3914 4760 5845 7612 8976
0169 1901 3989 4794 6010 7752 9022
0352 1914 3991 4811 6165 7785 9299
0455 1927 4045 4829 6276 7806 9516
0488 1982 4052 4888 6296 7857 9544
0672 2031 4332 4903 6299 7862 9613
0759 2062 4334 4929 6451 7967 9725
0778 2143 4379 4943 6477 8056 9736
1156 2156 4394 4969 6520 8139 9767
1185 2649 4447 5311 6800 8260
1379 2827 4547 5500 6805 8362
1383 2904 4575 5579 6902 8584
1447 3029 4690 5580 6955 8736
1606 3234 4693 5671 7116 8867

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 154588
2nd Prize Rs.7000/- 52709
3rd Prize Rs.3500/-
16956 24081 53513 64293 71576
75582 79366 86140 89559 91736
4th Prize Rs.200/-
0817 1773 3579 3748 4492 6924 7776
8319 8927 9894
5th Prize Rs.100/-
5783 7005 7134 7576 8082 8275 8335
8491 9281 9674
6th Prize Rs.50/-
0157 1688 3658 5467 6918 7946 9383
0207 1690 3875 5490 7043 7950 9427
0437 1995 3894 5530 7065 8170 9456
0655 2063 3924 5567 7100 8203 9488
0775 2112 4002 5763 7144 8339 9530
0858 2437 4043 5768 7466 8618 9572
0899 2449 4181 5813 7496 8681 9590
1032 2702 4286 6002 7509 8749 9660
1188 2748 4332 6021 7558 8818 9678
1301 3139 4451 6374 7564 8850 9748
1329 3260 4467 6510 7662 8866
1489 3288 4567 6605 7694 8985
1622 3337 4630 6626 7741 9022
1661 3366 4917 6684 7756 9196
1672 3545 4922 6777 7892 9228

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:13/05/23

DAY - SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 685226
2nd Prize Rs.7000/- 63848
3rd Prize Rs.3500/-
17603 28504 39317 41210 52136
63343 74535 85736 96344 96821
4th Prize Rs.200/-
1114 1746 1761 1965 2302 2316 3691
4348 5291 5843
5th Prize Rs.100/-
0882 2771 2880 3042 4121 4691 6818
7064 7706 8040
6th Prize Rs.50/-
0047 1716 2870 3722 5301 7098 8687
0129 1772 2919 3849 5399 7155 8731
0140 1830 3005 3934 5434 7171 8790
0165 1842 3169 3958 5439 7222 8837
0389 1876 3200 4064 5630 7414 9115
0648 1971 3217 4219 5732 7965 9167
0679 2000 3248 4259 5902 7987 9223
0827 2090 3255 4287 5933 8138 9306
0892 2249 3356 4329 5998 8259 9535
0904 2267 3374 4483 6265 8274 9661
0936 2374 3392 4624 6564 8312
1011 2389 3456 4990 6768 8370
1128 2731 3510 4993 6808 8407
1283 2802 3566 5136 6951 8416
1413 2863 3684 5242 6958 8576

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 527931
2nd Prize Rs.7000/- 73933
3rd Prize Rs.3500/-
16726 27302 38727 49355 51269
62192 62960 73434 84461 95439
4th Prize Rs.200/-
0575 1572 2853 3437 4175 5406 7710
8257 8777 9177
5th Prize Rs.100/-
0409 2499 5508 6507 7835 8047 8269
9111 9438 9465
6th Prize Rs.50/-
0048 2189 3649 4475 6534 7922 9250
0088 2217 3663 4558 6557 7955 9259
0270 2280 3669 4705 6770 8131 9384
0284 2289 3670 4815 6801 8448 9462
0456 2375 3715 4917 6805 8498 9547
0519 2458 3774 4918 6905 8506 9628
0599 2558 3864 4922 6935 8513 9717
0879 2884 3940 4947 7009 8528 9847
1102 2954 4021 4969 7022 8555 9875
1111 2961 4188 5723 7250 8665 9987
1169 2998 4220 5757 7263 8709
1300 3287 4310 5779 7507 8780
1302 3321 4332 5846 7593 9115
1455 3323 4421 6108 7826 9147
2090 3441 4470 6163 7888 9188



## 29న షార్ నుంచి జిఎస్ఎల్‌వి ఎఫ్12 ద్వారా ప్రయోగం

**శ్రీహరికోట (తడ), మే 13 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ నెల 29న నావిగేషన్ ఉపగ్రహ ప్రయోగం చేపట్టనున్నారు. భూ, జల మార్గాలలో మార్గ దర్శిగా ఉపయోగపడనున్న ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు అంతరిక్షంలోకి చేర్చనున్నారు. నావిక్ శాటిలైట్ సిరీస్‌లో భాగంగా ఈ ఉపగ్రహాన్ని ఇస్రో రూపొందించింది. 2016లో ప్రయోగించిన ఐఆర్ఎన్ఎస్ఎస్-1జి శాటిలైట్‌కు రీప్లేస్‌గా ప్రస్తుతం ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని తయారు చేశారు. శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ నెల 29న ఉదయం ఈప్రయోగం ఉంటుందని పేర్కొంది. ఇప్పటికే నావిక్ సిరీస్‌లో కొన్ని ఉపగ్రహాలు అంతరిక్షంలోకి ప్రవేశించి నావిగేషన్ సేవలను అందిస్తున్నాయి. ఈ తాజా ప్రయోగం కూడా సక్సెస్ సాధించి గూగుల్ వంటి సమాచార సేవలను ఖచ్చితమైన రీతిలో అందిస్తాయని దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారు.



## జైభీమ్ పార్టీ అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ అరెస్ట్

**విజయవాడ,మే13, ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్-5 జోన్‌కు వ్యతిరేకంగా పాదయాత్రను తలపెట్టిన జైభీమ్ పార్టీ అధ్యక్షుడు,ఏపీ హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్‌ను శనివారం పోలీసులు అరెస్ట్ చేసారు. 'న్యాయం కోసం నేను సైతం' కీలక నినాదంతో శనివారం విజయవాడ నుంచి అమరావతి ప్రాంతంలోని అంబేద్కర్ స్మృతివనం వరకు పాదయాత్ర చేయాలని జడ శ్రావణ్‌కుమార్ నిర్ణయించుకున్నారు.ఆ మేరకు ఆయన మీడియాకు వెల్లడించారు.ప్రకటించినట్లుగానే శనివారం ఉదయం విజయవాడ నుంచి జడ శ్రావణ్‌కుమార్ పాదయాత్రకు సిద్ధమవుతుండగానే ఆయన బసచేసిన హోటల్ ముందు పోలీసులు భారీగా మోహరించారు.బయటకు రాగానే ఆయన్ను పోలీసులు అరెస్ట్‌చేసి భవానిపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తనను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని జడ శ్రావణ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు.తనను పోలీస్ స్టేషన్‌లో ఉంచినా, జైల్లో పెట్టినా,ఎక్కడికి తీసు కుని వెళ్ళినా దీక్ష కొనసాగుతుందన్నారు.

## జొన్నాడలో హిజ్రా దారుణ హత్య

**ఆలమూరు, మే 13, ప్రభా తవార్త:** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో 216(ఏ) జాతీయ రహదారిపై కాలువ డ్యామ్ వద్ద హిజ్రాను గుర్తు తెలియని వ్యక్తులు దారుణ హత్య చేసి పంట కాలువలో విసిరి వేశారు. స్థానికులు తెలియజేసిన వివరాల ప్రకారం... పశ్చిమగోదావరి జిల్లా మాధవరం మండలం ఉప్పరగూడెం గ్రామానికి చెందిన మరిపట్ల ఆనంద్ (33) అనే వ్యక్తి (హిజ్రాను) గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి తీవ్రంగా గాయపరిచి హత్య చేసి పంట కాలువలో విసిరి వేశారు. ఈ మేరకు శనివారం ఉదయం కొత్తపేట డిఎస్పి కె.వెంకట రమణ, రావులపాలెం సర్కిల్ సిఐ రజిని కుమార్, రావులపాలెం ఎస్సై వెంకటరమణ కలిసి హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకుని పూర్తి ఆధారాలు కొరకు వేలిముద్ర నిపుణులను, డాగ్ స్క్వాడ్ బృందాన్ని పిలిపించి స్థానిక ఎస్సై ఎస్. శివప్రసాద్ తమ సిబ్బంది సహకారంతో మరిన్ని ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీనిపై స్థానిక ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.



## విజయవాడలో నిర్విఘ్నంగా సాగుతున్న మహాయజ్ఞం

### ప్రజా సంక్షేమం కోసమేనని స్పష్టం చేసిన ఉపముఖ్యమంత్రి కొట్టు

**విజయవాడ.మే13, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడనగరంలోని ఇందిరా గాంధీ క్రీడామైదానంలో జరుగుతున్న చండీ. రుద్ర, రాజశ్యామల. సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం నిర్విఘ్నంగా జరుగుతుంది.యాగశాలల్లో సంప్రదాయక క్రతువులన్నీ శుభోజ్యంగా జరుగుతున్నాయి.రుత్వికుల వేద ఘోషతో యాగశాల ప్రాంతం వేద ఘోషతో ప్రతిధ్వనిస్తుంది.మంగళదాయక శోభ మైదానంలో వర్ధిల్లుతుంది.భక్తజనం ఈ యాగాన్ని సందర్శించేందుకు భారీగా భక్తజనం భారీగా వివిధ ప్రాంతాలనుంచి తరలివస్తున్నారు.శనివారం రెండవ రోజుకు చేరుకున్న ఈ యజ్ఞశాల సమీపంలో ఏర్పాటు చేసిన మీడియా పాయింట్ దగ్గర దేవాదాయశాఖను నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ మహాయజ్ఞం రెండవ రోజుకు చేరుకుందన్నారు.ప్రజా సంక్షేమం, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం ఈ మహాయాగాన్ని నిర్వహిస్తున్నామన్నారు. శాస్త్రోక్తంగా, శాస్త్రీయంగా ఇటువంటి యజ్ఞం ఎక్కడా జరుగలేదన్నారు.ఇది మహాద్భుత కార్యక్రమం అన్నారు.ఎవరు ఊహించని విధంగా పురాతన, ఇతిహాసాలలో మునులు ఆలనాటి మహారాజులు నిర్వహించే మహాయజ్ఞ కార్యక్రమాన్ని దేవాదాయశాఖ ద్వారా నిర్వహిస్తున్నా మన్నారు.ఇందుకు సీఎం జగన్ అండగా నిలిచి ప్రోత్సహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమాన్ని నిరాటకంగా నిర్వహించడానికి రెవెన్యూ,పోలీసు, నగరపాలక సంస్థ,విద్యుత్తు, అగ్నిమాపక శాఖ అన్ని శాఖలకు చెందిన వారు సహకారం అందిస్తున్నార న్నారు.ఇది వారు అదృష్టంగా భావిస్తున్నారన్నారు. మహా యాగాన్ని,ఇక్కడి పవిత్ర కృతులను చూసిన ప్రతి భక్తుడు తమ జన్మ తరించిందని ఇటువంటి మహాభాగ్యాన్ని చేసే



శనివారం మీడియాతో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి కొట్టుసత్యనారాయణ

అదృష్టాన్ని కల్పించిన సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలుపు తున్నారన్నారు. ప్రతిరోజు చదురాగమ యాగశాలల యందు,108 కుండముల తో అగ్నిస్థాపన హోమాలు జరుగుతున్నాయన్నారు.తమిళనాడు నుండి వచ్చిన రుత్వికులతో వారిఆచారం మేరకు కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామన్నారు. 550మందికిపైగా రుత్వికులు,వారికి సహాయంగా 300మంది యజ్ఞయాగ కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు.32మంది సన్నాయి,డోలు వాయిద్య కళాకారులు శాస్త్రోక్తంగా యాగశాలకు అనుసంధానం చేస్తూ సహకారం అందిస్తు న్నామన్నారు.యాగశాలకు భక్తులు వేలాదిగా తరలివస్తున్నారన్నారు. దేవాదాయ,ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆర్.సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాత్రికేయులకు అండగా ప్రభుత్వం

### రాష్ట్ర సమాచారశాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ

### జర్నలిస్టులకు అన్ని ఆరోగ్యసేవలు అందిస్తాం: మంత్రి విడదల రజిని

### పాత్రికేయుల కోసం నాలుగు నగరాల్లో హెల్త్ క్యాంపులు

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** వృత్తి నిర్వహణలో అత్యంత వత్తిడికి గురవుతూ తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న పాత్రికేయులకు ఏపీ ప్రభుత్వం అండగా నిలబడుతుందని రాష్ట్ర సమాచార,పౌరసంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణగోపాలకృష్ణ( వేణు) తెలిపారు.మహిళా పాత్రికేయుల ఆరోగ్యవిషయంలోను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు.విజయవాడతో సహా నాలుగు ప్రధాన నగరాలైన విశాఖ, రాజమండ్రి, తిరుపతిలతో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు.విజయవాడ నగరంలోని లయోలా కళాశాల ప్రాంగణంలో శనివారం నుంచి రెండు రోజుల పాటు అందుబాటులో ఉండే విధంగా సమాచార పౌరసంబంధాల శాఖ వైద్య ఆరోగ్య సహకారంతో ఉచిత వైద్యఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది.ఉచిత మాస్టర్ హెల్త్ చెకప్ కార్యక్రమంలో భాగంగా గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్,మణిపాల్ హస్పిటల్ మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసారు.17 వైద్యపరీక్షలను అందుబాటులో ఉంచిన ఈ శిబిరాన్ని వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజినితో కలిసి రాష్ట్ర సమాచార,పౌరసంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణగోపాలకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణగోపాలకృష్ణమాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమంపై సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధపెట్టాలని ఆదేశించారన్నారు.వారి సమస్యల పరిష్కారం కోసం అక్రిడిటేషన్‌లు,నాలుగు ఆరోగ్యశిబిరాలను నిర్వహించాలని నిర్ణయించామన్నారు .భవిష్యత్తులో గ్రామీణ విలేకరులకు అందుబాటులో వైద్యసేవలు తెచ్చామన్నారు.వారందరికి హెల్త్ కార్డులు ఇస్తున్నామన్నారు. ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని మాట్లాడుతూ మహిళా దినోత్సవం రోజున చాలా మంది జర్నలిస్టుల హెల్త్ క్యాంప్‌ను పెట్టాలని కోరారన్నారు.ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని క్యాంపు ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు.హెల్త్ క్యాంపులో ఒక్కొక్కరకి రూ.10వేల ఖర్చుతో మొత్తం టెస్టులు చేస్తారన్నారు. జర్నలిస్టులకు ఏ వైద్య సహాయం అవసరమైనా తమ కార్యాలయానికి వచ్చి సంప్రదించవచ్చునన్నారు.సీఎం జగన్ పాత్రికేయ సంక్షేమ కార్యక్రమాలు,వైద్య ఆరోగ్మ సేవలరు అందించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.సంస్కరణలు, సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చేది జర్నలిస్టులన్నారు.ఎన్నికష్టాలు ఉన్నా జర్నలిస్టులు విలువ కోసం పని చేస్తున్నారన్నారు. జర్నలిస్టులు నిజాన్ని మంచి చూపిస్తారని నమ్ముతున్నానన్నారు.వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు, కన్సల్టెన్సీ అనంతరం తదుపరి వైద్యం కూడా చేయిస్తామన్నారు.గ్రామ స్థాయిలోనే వారి ముంగిటలోనే వైద్యం అందేలా ఫ్యామిలి డాక్టర్ స్కీం ఏర్పాటు చేసామన్నారు.17 మెడికల్ కాలేజీల్లో 5 మెడికల్ కాలేజీలకు క్లియరెన్స్ వచ్చిందని మంత్రి తెలిపారు.రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలు,ఇబ్బందులపై ప్రభుత్వానికి అవగాహన ఉందన్నారు.వారి ఆరోగ్య సంక్షేమంపై ప్రభుత్వానికి శ్రద్ధ ఉందన్నారు.జర్నలిస్టులు అనేక ఒత్తిడుల మధ్య పనిచేస్తారన్నారు.వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.జర్నలిస్టు హెల్త్ స్కీంలో రూ.1250తో హెల్త్‌కార్డు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.జర్నలిస్టులు అందరు ఈ ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేయించుకోవాలన్నారు.11 ప్రధాన ఆస ్పత్రులు నుంచి వచ్చిన వారు ఇక్కడ 17 టెస్టులు నిర్వహిస్తున్నారు.మెమోగ్రఫీ చికిత్స కూడా అందు బాటులో ఉందన్నారు.తప్పని సరిగా అన్ని వైద్యచికిత్సలు చేయించుకోవాలన్నారు. శిబిరంలో మొదటి రోజు వైద్యపరీక్షలు,రెండవ రోజు చికిత్సలు, గుర్తించిన వైద్యసమస్యలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరుగుతుందన్నారు.వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఎం తిరుమల



పాత్రికేయుల వైద్యశిబిరం ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతున్న మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ

కృష్ణబాబు మాట్లాడుతూ శిబిరంలో క్యాన్సర్ గుర్తింపు సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు.మహిళా జర్నలిస్టులతో సహా పాత్రికేయ మిత్రులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు.క్యాన్సర్‌పైఅవగాహన కలిగించాలన్నారు. ఆరోగ్యశ్రీ సీఇవో ఎం.ఎన్ హరీందరప్రసాద్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సుమన్ తదితరులు ఈ శిబిర ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైల్వే ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి

### ధర్నాలో బంధువుల ఆరోపణ

### త్రిసభ్య కమిటీ నివేదిక మేరకు కఠిన చర్యలు

**గుంతకల్లు రైల్వే, మే 13 ప్రభాతవార్త:** మా ఇంటి దేవతను రైల్వే ఆసుపత్రి వైద్యులు చంపేశారు బాబూ.. అంటూ బాధిత కుటుంబ సభ్యులు రోధిస్తూ ఆరోపించారు. రైల్వే ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో పరిమళ మృతిచెందిందని ఆరోపించారు. వీళ్ల వైద్యులా.. యమకింకరులా అంటూ గుండెలు బాదుకుంటూ మృతురాలి చిన్నారుల గోడ, ఉరుసు ఊరికేపోదని మృతురాలి బంధువులు పేర్కొనడం బాధాకరం. రైల్వే ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలోపం.. నిర్లక్ష్యంల కారణంగా నిత్యం పరిమళం వెదజల్లాల్సిన సుగంధం మట్టిలో విలీనం అయిపోయింది.. స్థానిక రైల్వే ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణ లోపం.. నిర్లక్ష్యం.. నిర్వాకాల వెరసి పరిమళ (26) అనే మహిళ మృతి చెందిన సంఘటనపై శుక్రవారం స్థానిక డివిజనల్ రైల్వే సుపత్రి ప్రాంగణంలో బాధిత కుటుంబాల రోదనలు నిరసనలు ధర్నాలతో ఆసుపత్రి ప్రాంగణం విషాద వలయంగా మారింది. వివరాల్లోకి వెళితే.. నైరుతి రైల్వే బెంగుళూరు డివిజన్, యశ్వంతపూర్ సి అండ్ డబ్ల్యూ డిపోలో హెల్పర్‌గా పని చేస్తున్న శివకుమార్‌ది అనంతపురం జిల్లా, గుంతకల్లు నియజకవర్గంలోని పామిడి మండలం దేవరపల్లి గ్రామం, శివకుమార్‌కు భార్య పరిమళ, మూడేళ్ల కుమారుడు నిరుపం, నాలుగేళ్లకుమార్తె గీతికలు ఉన్నారు. సొంత ఊరికి దగ్గరలో ఉంటుందన్న ఉద్దేశ్యంతో శివకుమార్ తన భార్య పరిమళకు స్థానిక రైల్వే డివిజనల్ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించాలని నిర్ణయించి మంగళవారం ఉదయం పరిమళ తల్లి అరుణమ్మ, అత్త సావిత్రలతో కలిసి రైల్వే ఆసుపత్రికి వచ్చారు. అయితే స్థానిక రైల్వే ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, జనరల్ సర్జన్, కార్డియాలజిస్ట్ వంటి సీనియర్ వైద్య నిపుణులు లేకపోవడంతో ఒప్పందం వైద్యురాలితోపాటు మరోవైద్యుడితో కలిసి పరిమళకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశారు. అనంతరం పరిమళ ఆరోగ్యం క్షీణించడంతోపాటు క్రమేణా విషమించి మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాల వారు శుక్రవారం స్థానిక డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రైల్వే ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతోనే



మహిళ మృతికి నిరసనగా ధర్నా నిర్వహిస్తున్న బంధువులు ఇన్‌సెట్‌లో మృతురాలు (ఫైల్)

పరిమళ మృతిచెందిందని ఆరోపించారు. ఈ అంశాన్ని వైద్యులు, వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లిన సకాలంలో మెరుగైన వైద్యం, చికిత్స అందకపోవడంతోనే పరిమళ మరణించిందన్నారు. విచారణ కమిటీ కేవలం ఒక పక్షం వాదనలు మాత్రమే వినకుండా, ఇరుపక్షాల వాదనలను వినాలని వారు డిమాండ్ చేశారు. విచారణకు తాము పూర్తిగా సహకరిస్తామని పేర్కొంటూ, అవసరమైతే పరిమళ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించాలని గట్టిగా కోరారు. ఇదిలా ఉండగా తమ తల్లి, ఈలోకం విడిచి వెళ్లిపోయిందన్న విషయం తెలియని ఆ పసికందులు తమ తల్లి రాక కోసం ఆతృతగా ఎదురు చూస్తున్న ఆ ఎదురు చూపులు, చూపరుల హృదయాలను ద్రవింప చేశాయి. బరువెక్కిన వేదన భరిత హృదయాలతో కళ్లలో నీళ్లు తెప్పించాయి. ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ గజలక్ష్మి ప్రభావతి, మాట్లాడుతూ.. మహిళా మృతిపై జోనల్ ఉన్నతాధికారులు త్రి సభ్య కమిటీ వేశ్వారని, వాటి నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పలు దఫాలుగా జరిగిన చర్చల్లో ఐపిఎఫ్ రమేష్‌గౌడ్, ఎఎన్ఓ ఈశ్వరమ్మ, చీఫ్ ఆఫీసర్ సూపరింటెండెంట్ జహంగీర్ బాషా, చీఫ్ మాట్రన్ సుదర్శణమ్మ, రైల్వే, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఇంటెలిజెన్స్ బృందాలు, బాధత కుటుంబాలకు చెందిన సంబంధిత బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి అంజనాద్రిలో హనుమత్ జయంతి

### 16న ధర్మగిరిలో సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం

**తిరుమల,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపైన మరోదివ్యక్షేత్రం ఆకాశగంగ సమీపంలోని "అంజనాద్రి"లోనే అంజనీదేవి హనుమంతునికి జన్మనిచ్చిందని పురాణాలు,శాస్త్రాలు ఆధారంగా టిటిడి పండితుల కమిటీ ధృవీకరించిన నేపధ్యంలో తిరుమల అంజనాద్రిలో హనుమజ్జయంతి ఉత్సవాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఘనంగా నిర్వహిస్తోంది.ఈ ఏడాది ఆదివారం నుంచి గురువారం వరకు ఐదురోజులపాటు అంజనాద్రిలోనే హనుమజ్జయంతి వేడుకలను వైభవంగా జరిపిస్తున్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు టిటిడి చేపట్టింది. ఆదివారం హనుమజ్జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తోంది. హనుమజ్జయంతి వేడుకల్లో భాగంగా అంజనాద్రి ఆకాశగంగ, జపాలి, నాదనీరాజన వేదిక,ధర్మగిరి విజ్ఞాన పీఠం, బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఐదురోజులు ఉత్సవాలు నిర్వహించనుంది. ఈనెల 16వతేదీ మంగళవారం దాదాపు 16గంటల పాటు 67మంది ప్రముఖ పండితులతో తిరుమల ధర్మగిరి వేదపాఠశాలలో సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం చేపడుతున్నారు. 16వతేదీ



మంగళవారం ఉదయం 5.50గంటల నుంచి రాత్రి 10.30గంటల వరకు నిరాటంకంగా అఖండపారాయణంలో 2,900శ్లోకాలను పండితులు పారాయణం చేయనున్నారు. హనుమంతుడు సీతాన్వేషణ కోసం లంకకు వెళ్ళి సీతమ్మజాడ తెలుసుకుని శ్రీరామచంద్రునికి తెలియజేసే పూర్తి ఘట్టంలోని ఈ శ్లోకాలు విశ్రాంతి లేకుండా రామకార్యం కోసం వెళ్ళిన విధంగా పండితులు నిరంతరాయంగా సంపూర్ణ సుందరకాండను పారాయణం చేస్తారు.



## ప్రజలందరినీ గంగమ్మతల్లి చల్లగా ఆశీర్వదిస్తుంది

### సిద్దేశ్వరానందభారతిస్వామి, రమ్యానందభారతిస్వామి

**తిరుపతి,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి పుణ్యక్షేత్రంలో,మహానగరంలో వెలసిన తాతయ్యగుంట గంగమ్మతల్లి ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరూ చల్లంగా ఉండాలని కోరినట్లు కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానందభారతిస్వామి, రమ్యానందభారతిస్వామి తెలిపారు. తిరుపతినగరానికి గంగమ్మతల్లి గ్రామదేవతగా ప్రజలను కాపాడుతోందని అన్నారు. అమ్మవారికి ఆలయం పునర్నిర్మాణం చేపట్టి, విగ్రహప్రతిష్టాపన చేయడం, మహాకుంభాభిషేకం, గంగమ్మజాతర ఉత్సవాలు వేడుకగా జరిపించడంలో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి కృషి అభినందనీయమన్నారు. శ్రీకృష్ణదేవరాయులు అనేక యుద్ద సమయాల్లో ఎల్లమ్మఅమ్మవారిని పూజించి విజయాలు అందుకున్నారన్నారు. ఆధ్యాత్మిక యుద్దాల్లో భూమన కరుణాకర్‌రెడ్డి తప్పకుండా విజ యం సాధించాలని ఆశీర్వదించారు. శనివారం ఉద యం తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయం వద్దకు విచ్చేసిన సిద్దేశ్వరానందభారతిస్వామి, రమ్యానందభారతి స్వామిలకు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి,నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, ఉపమేయర్లు, ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఒ ఎం.మునికృష్ణయ్య పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలోనికి తీసుకెళ్లి గంగమ్మ దర్శనం చేయించారు. అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గోవిందుని దర్శన కోటా క్యాలండర్ విడుదల

### ప్రతినెలా ఇదే తేదీల్లో ఆన్‌లైన్‌లో భక్తులకు జారీ

**తిరుమల,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల నుంచి తిరుమలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం 90రోజులకు ముందుగానే విడుదల చేస్తున్న ఆర్జితసేవల టిక్కెట్లు, ప్రతినెలా ప్రత్యేక ప్రవేశ దర్శనం 300 రూపాయలు టిక్కెట్లు, వృద్ధులు,దివ్యాంగులు, ప్రత్యేక దర్శనాల టోకెన్లు,అంగప్రదక్షిణ టోకెన్లు,శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు విడుదల తేదీలను తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఇకనుంచి భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రతినెలా నిర్ణీతేదీల్లో ఆన్‌లైన్‌లో విడుదల చేసేవిధంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చర్యలు తీసుకున్నారు. తదనుగుణంగా టిటిడి ఐటి విభాగం సిబ్బందికి సూచనలు చేశారు. ఇందులో భాగంగా ప్రతినెలా 18వతేదీ నుంచి 20వ తేదీ వరకు ఆనందనిలయుడికి జరిపించే ఆర్జితసేవలు సుప్రభాతం, తోమాలసేవ,అర్చన, అష్టదళపాద పద్మారాధన వంటి సేవలకు సంబంధించి ఎలక్ట్రానిక్ డిప్ రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో నమోదవు తుంది. ప్రతినెలా 21వతేదీ ఆలయంలో ప్రత్య క్షంగా పాల్గొనే సేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం,సహస్రదీపాలంకారసేవలను 500 రూపాయలు ఆన్‌లైన్‌లో పాల్గొనే సేవకు కనెక్ట్‌చేయబడిన ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు జారీ అవుతాయి. ప్రతినెలా 23వతేదీ శ్రీవాణి ట్రస్ట్ దాతలకు సంబంధించిన బ్రేక్ దర్శనం టిక్కెట్లు, గోవిందుని అంగప్రదక్షిణం, వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులుతో బాధపడే ప్రత్యేక భక్తులకు టోకెన్లు, ప్రతినెలా 24వతేదీ 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు, ఇక 25వతేదీ వసతికి సంబంధించి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. ఈ వివరాలు, తేదీలను గుర్తుంచుకుని భక్తులు తమకు అనుకూలమైన దర్శన టిక్కెట్లు, గదులను బుక్‌చేసుకోవాలని టిటిడి ఇఒ ధర్మారెడ్డి కోరారు.

## తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలి

### శ్రీవారిసేవలో సుప్రీంకోర్టు మాజీ సిజెఐ జస్టిస్ రమణ

**తిరుమల,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలని, అంతా శుభాలు కలగాలని ప్రార్థించినట్లు సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ ఎన్‌వి రమణ తెలిపారు. శనివారం ఉదయం సుందర తిరుమల శుద్ధ తిరుమల కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం జస్టిస్ రమణ తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయం వద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వాగతం పలికారు. ఆలయ ధ్వజ స్తంభానికి మొక్కిన అనంతరం ఆనందనిలయుడ్ని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనా



యకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తనిఖీల పేరుతో కళాశాలలపై వేధింపులు..

### ఎపి ఒకేషనల్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శాంతికుమార్

**విజయవాడ, మే13, ప్రభాతవార్త:** తనిఖీల పేరుతో రాష్ట్రంలో ఉన్న ఒకేషనల్ కళాశాలల యాజమాన్యాలను ప్రభుత్వ వేధింపులకు గురిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఒకేషనల్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి శాంతి కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని ఒక హోటల్లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ కనీస సౌకర్యాలు కల్పించని కార్పోరేట్ కళాశాలలకు ఇంటర్ బోర్డు కొమ్ము కాస్తోందన్నారు. ఎక్కువ మొత్తాల్లో ఫీజులు చెల్లించలేని గ్రామీణ ప్రాంతాల్లోని బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఒకేషనల్ కళాశాలలపై తరచుగా ఇన్‌స్పెక్షన్ పేరుతో దాడులు చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తనిఖీలు రద్దు చేసి కళాశాలల ఉనికిని కాపాడాలని కోరారు. అదే విధంగా కళాశాలలకు బోధనా రుసుమును పాత విధానంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొంతు బాలరాజు, కార్యదర్శి అయితా బత్తుల బుజ్జి దొర, కోశాధికారి నక్కా నాగేంద్రప్రసాద్, డాక్టర్ రామకృష్ణ, శ్రీనివాసరావు, లింకన్, దేవదానం, మోజెస్, జెవి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు శాంతికుమార్

## వాయులింగేశ్వరుని సేవకు పోటెత్తిన భక్త జనం

### స్వల్ప తోపులాట: తెలంగాణ బాలునికి గాయాలు

**శ్రీకాళహస్తి,మే 13 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు., రెండేళ్ల తరువాత వేసవి కాలంలో ఆలయానికి భక్తులు తండోపతతండాలుగా వస్తున్నారు.ఈ నేపథ్యంలో శనివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు.అయితే భక్తుల రద్దీ అధికం కావటంతో తెలంగాణ రాష్ట్రం వికరాబాదు తాండూరు నుంచి ఓ కుటుంబం స్వామి దర్శనానికి వచ్చారు. అయితే రద్దీతో తోపులాట చోటు చేసుకోవటంతో ఆ కుటుంబానికి చెందిన సాయిప్రదీప్ అనే బాలుడు పడిపోయాడు. ఆతని తలకు గాయాలయ్యాయి.అతన్ని వెంటనే ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాధమిక చికిత్స ఇప్పించారు.

**భక్తుల బస గురించి పట్టించుకోరేం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఓ వికెసాగర్‌బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శుక్రవారంరాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు.



**సామాన్య భక్తుల తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది.దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి.వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది.లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తుల నుంచి దోచుకకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం,ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. రాత్రి వచ్చిన భక్తులు తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లులో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు.కనీసం టీ కూడా దొరకని స్థితి.ఆలయానికి వచ్చే భక్తులకు కృష్ణారెడ్డి మండపంలో సమాచారం అందించి అక్కడే సెంట్రల్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రైవేటు దోపిడి నుంచి భక్తుల్ని కాపాడిన వారౌతారు.

**సత్రాలు నిర్మించింది ఎవరి కోసం**

శ్రీకాళహస్తీశ్వ రాలయం రూ.12కోట్లు వెచ్చించి లోబావిలో 125గదులు నిర్మించారు.అయితే అక్క డకు వెళ్ళటానికి వచ్చిన భక్తులకు దారి తెలియదు.దేవస్థానంకు సంబంధించి కృష్ణారెడ్డి మండపంలో గతంలో సమాచార కేంద్రం ఉండేది ఏ కారణాల చేతనో దానిని మూసివేసారు.అక్కడ సమాచార కేంద్రం లేదా సెంట్రల్ రిసెప్షన్ ఏర్పాటు చేయటానికి దేవస్థానం అధికారులు ఎందుకుచొరవ చూపటం లేదన్నది చర్చనీయాంశంగా మారింది. ఇక్కడ రిసెప్షన్ ఏర్పాటు చేసి ఏ దేవస్థానం సత్రం ఎక్కడ ఉంది. అందులో బస వసతి ఏమిటి? అనేది వివరించవచ్చు.

ఐసిస్ ఉగ్రవాదం నుంచి ప్రపంచ దేశాలు బయటపడుతున్న తరుణంలో భారత్‌లో హెచ్‌యుటి పేరిట మరో ఉగ్రవాదసంస్థ పుట్టుకువచ్చింది. పొరుగుదేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలో హెచ్‌యుటి బలంగానే వుండగా ఇప్పుడు భారత్‌లోనూ బలపడేందుకు ఈ సంస్థ వ్యూహాలు రచించసాగింది. ఇందులో భాగంగా మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌తోపాటు హైదరాబాద్‌ను ముందుగా ఈ సంస్థ టార్గెట్ చేసినట్లుగా తేలింది. ఈసంస్థపై కొంతకాలంగా నిఘా వుంచిన కేంద్ర నిఘావర్గాలు మధ్యప్రదేశ్, తెలంగాణా పోలీసులను హెచ్చరించడంతో గత మంగళవారం నాడు ఈ సంస్థకు చెందిన 16 మంది ఉగ్రవాదులను అరెస్టు చేశారు. మరుసటి రోజు మరొకడు దొరికిపోయాడు. మొత్తం 17 మంది పట్టుబడగా ఇందులో హైదరాబాద్‌లోఆరుగురు వున్నారు. వీరిలో ముగ్గురు ఉగ్రవాదులుహిందూ మతం నుంచి ముస్లిం మతంలోకి మారినట్లు తాజాగా వెలుగు చూసింది. పట్టుబడ్డ వారిని మధ్యప్రదేశ్‌కు తరలించి విచారణచేయసాగారు. వీరిలో భోపాల్‌కు చెందిన మహమ్మద్ సలీం ఇతను నగరంలోని ఓ వైద్య కళాశాలలో ఓ కీలక విభాగానికి హెచ్‌ఓడిగా వున్నాడు. ఇతగాడి అసలు పేరు సౌరబ్ రాజ్ వైద్య. ఇతనితోపాటు ఒడిషాకు చెందిన అబ్దుల్ రెహమాన్ ఇతను నగరంలోని ఓ బడా కంపెనీలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్నాడు, పాతబస్తీకి చెందిన ఆటో డ్రైవర్ మహమ్మద్ అబ్బాస్‌లు జన్మతా హిందువులు అయినప్పటికీ మతం మార్చుకునిముస్లిం మతంలోకి మారినట్లుగా పోలీసుల విచారణలో తేలింది. వీరు ఎందుకు మతం మారారు? కేవలం ఉగ్రవాద సంస్థలో చేరేందుకే వీరు మతం మారారా? మరేదైనా కారణాలున్నాయా? అనే విషయమై మధ్యప్రదేశ్ పోలీసులతోపాటుతెలంగాణ కౌంటర్ ఇంటెలి జెన్స్ పోలీసులు ఆరాతీస్తున్నారు. ఇదే విషయమై కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులుసైతం హైదరాబాద్ వచ్చి దీనిపై రెండురాష్ట్రాల పోలీసులతోమాట్లాడి వివరాలను సేకరించారు. కాగాహైదరాబాద్‌లో పట్టుబడ్డఆరుగురు ఉగ్రవాదులతోపాటు ఇంకా ఎవరైనావున్నారా? అనేకోణంలోవిచారణసాగుతోంది.

# ఆగని ఉగ్రమూకల ఆగడాలు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

సర్వమత సమభావానికి చిహ్నంగా వున్న హైదరాబాద్ మహా నగరంలో ఉగ్రమూకల కదలికలు, ఆగడాలు ఆగడం లేదు. దేశంలో ఎక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు జరిగినా దాని మూలాలు ఇక్కడే రట్టవుతుండడం హైదరాబాద్‌కువున్న పేరు ప్రతిష్టలను మంటగలుపుతున్నాయి. 1992 డిసెంబర్‌లో యుపిలోని బాబరీ మసీదు విధ్వంసం తరువాత జంట నగరాలలో వెలుగు చూసిన ఉగ్రవాదం అనంతర కాలంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలనుంచి తాజాగా యూరప్‌లోని కొన్ని దేశాలు, మధ్య ఆసియా దేశాలతోపాటు దాయాది దేశం పాకిస్థాన్, భారత్‌కు మిత్రదేశంగా వున్న బంగ్లాదేశ్‌లోనూ బలంగావున్న హిజ్బ్ ఉత్ తహ రీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థ దేశంలో వేళ్లూనుకునేందుకు చేసిన కుట్ర భగ్నమవడం సంచలనం రేపింది. ఈ క్రమంలో 17 మంది ఉగ్రవాదులు పట్టుబడగా ఇందులో 11మంది మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఆరుగురు హైదరాబాద్‌లో దొరికిపోయారు. హైదరాబాద్‌లో పట్టుబడ్డ ఆరుగురు ఉగ్రవాదుల్లో ముగ్గురుజన్మతా హిందువులు అయినా మత మార్పిడితో ముస్లింలుగా మారి ఉగ్రవాదులుగా రూపాంతరం చెందడం పోలీసులను షాక్‌కు గురిచేసింది. హెచ్‌యుటి అనే ఉగ్రవాద సంస్థ భారత్‌లో రావడం కొత్తగానే వున్నా ఇది కొన్నేళ్ల క్రితం ప్రపంచ దేశాలను వణికించిన ఐసిస్ తరహాలో తానుకూడా రెచ్చిపోవాలనుకునే సంస్థగా చెప్పుకుంటోంది. నిన్నటివరకు జంట నగరాలలో పాకిస్థాన్ ప్రేరేపిత ఐఎస్ఐ ఉగ్రవాద సంస్థలే హింసకు పాల్పడగా ఆ తరువాత ఐసిస్‌కూడా ఇందులో చేరి కుట్రలకు తెరలేపింది. దీంతో ఉగ్రవాదం అనేకరూపాలు సంతరించుకుని31ఏళ్ల కాలంలో అనేక విధ్వంసాలకు నిలయంగా మారింది. ఈ క్రమంలోనే ఒక ఆత్మాహుతి ఘటనతోపాటు నాలుగు బాంబు పేలుళ్ల ఘటనలు జరగగా ఆత్మాహుతికి పాల్పడ్డ ఉగ్రవాదితో కలిపి 63మంది చనిపోయారు. ఇదే సమయంలో పలువురు రాజకీయ నాయకులతోపాటు కొందరు పోలీసు అధికారులు కూడా హత్యకు గురయ్యారు. ఇదంతా ఒక ఎత్తు కాగా మక్కా మసీదులో జరిగిన బాంబు దాడిలో ఏడుగురు, అనంతరం జరిగిన పోలీసు కాల్పుల్లో 11మంది మరణించడం మరో సంచలన ఘటనగా చెప్పాలి. ఈ పేలుడుకు మొదట పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు కారణంగా భావించినా ఆ తరువాత మరో సంస్థగా తేలడంతో ఈ సంస్థకు చెందిన వారిని అరెస్టు చేశారు. మొదట్లో హైదరాబాద్ వరకే పరిమితమైన ఉగ్రవాద కార్యకలాపాలు ఆ తరువాత తెలంగాణలోని పలు ప్రాంతాలకు విస్తరించడంతో ఆయా ప్రాంతాలలో కూడా ప్రజలకు కంటిమీద కునుకు లేకుండాపోతోంది. ఈ నేపథ్యంలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) తరహాలో రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలను శాశ్వతంగా అణచి వేసేందుకు ప్రత్యేక



విభాగం వుండాలని నిపుణులు కోరుతున్నారు. హైదరాబాద్ మహా నగరం నాలుగు వందల శాతాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన నగరంగా అంతర్జాతీయ గుర్తింపు వున్నా ఇక్కడ తరచూ వెలుగు చూస్తున్న ఉగ్రమూకల కదలికలు అన్నివర్గాల వారిని అశాంతికి గురిచేస్తున్నాయి. 1992లో బాబ్రీ మసీదు విధ్వంసానికి ముందు నగరంలో ఎలాంటి ఉగ్రవాద కదలికలు లేవని చెప్పాలి. అంతకు ముందు నగరంలో మత కలహాలు జరిగిన ఘటనలు వున్నా ఇవన్నీ రాజకీయ నేపథ్యంలోనే జరగడం గమనార్హం. అయితే 1992 తరువాత నగరంలో ఉగ్రవాద కదలికలు మొదలయ్యాయి. 1992లో మొదట అబిడ్స్, హుమాయూన్ నగర్ పోలీస్ స్టేషన్‌పై బాంబు దాడులు జరగగా ఆ తరువాత బిజెపి నాయకులు వరుసగా హత్యకు గురయ్యారు. దీని తరువాత ఈహత్యలకు కారకులైన ఉగ్రవాదులు తిరుమల్‌గిరిలో పోలీసు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. దీనితరువాత ఉగ్రవాద కార్యకలాపాలు మరింత పెరిగాయి. ప్రతియేటా డిసెంబర్ ఆరవ తేదీన జరిగే బ్లాక్ డే పాతబస్తీలో పదేళ్లకుపైగా హింసకు దారితీసి ఏటా చాలామంది అమాయకులు బలవడం వరకువెళ్లింది. ఈ క్రమంలోనే పాకిస్థాన్ ప్రేరేపిత జెకెఎల్ఎఫ్ సంస్థ నగరంలో రంగప్రవేశం చేసింది. ఈ సంస్థ ఉగ్రవాదులను పట్టుకునేందుకు టోలిచౌకిలోని బృందావన్ నగర్‌కు వెళ్లిన అప్పటి ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ కృష్ణ ప్రసాద్‌తో పాటు గన్‌మెన్ వెంకటేశ్వరరావు ఉగ్రవాదులకాల్పుల్లో చనిపోయారు. దీని తరువాత జరిగిన పోలీసు ఎన్‌కౌంటర్‌లో లాయక్‌అహ్మద్ అనే ఉగ్రవాది హతమయ్యాడు. అనంతరం మరో ఉగ్రవాది ముజీబ్ అహ్మద్‌ను అరెస్టు చేసి అతనికి జీవితఖైదు పడేలా చేయడంలో పోలీసులు విజయం సాధించారు. అయితే జీవితఖైదు శిక్ష పూర్తిచేసుకుని విడుదలైన ముజీబ్ మరోమారు ఉగ్రవాదిగా మారి పట్టుబడడం సంచలనం రేపింది. దీని తరువాత నగరంలో పాకిస్థాన్ ప్రేరేపిత లష్కర్ ఏ తోయిబా, హుజీతో పాటు మరికొన్ని ఉగ్రవాదసంస్థలు హైదరాబాద్‌ను అనేక మార్లు టార్గెట్‌చేయగా ఈ సంస్థల కుట్రలను పోలీసులు నిర్వీర్యం చేశారు. ఇదే సమయంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదసంస్థలు నగరంలో రెండుచోట్ల బాంబు పేలుళ్లకు పాల్పడి ఇద్దరిని బలిగొన్నారు. దీని తరువాత 2006లో బేగంపేట్‌లోని అప్పటి టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై బంగ్లాదేశ్‌కు చెందిన దాలిన్ అనే ఉగ్రవాదితో పాక్ ఉగ్రవాద సంస్థలు ఆత్మాహుతి దాడిచేయించగా సత్యనారాయణ అనే హోంగార్డుతోపాటు ఉగ్రవాదిదాలిన్ కూడా చనిపోయాడు. ఈ ఘటన తరువాత సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ గణేష్ దేవాలయాన్ని పేల్చడానికి కుట్రపన్నడం, ఇదే సమయంలో నగరంలోని పలుచోట్ల పైపుబాంబులు పేల్చేందుకు కుట్ర చేయడం. వీటిని పోలీసులు భగ్నం చేయడంతోపాటు పలువురు ఉగ్రవాదులను అరెస్టుచేశారు. ఈ క్రమంలోనే నగరంలోనిమలక్‌పేట్‌కు చెందిన బిలాల్‌అనే ఉగ్రవాది తన సోదరులతో కలిసి నగరంలో బాంబులుపేల్చడానికి కుట్రపన్నగా దీనిని కూడాపోలీసులు భగ్నంచేయగా అనంతరం బిలాల్ పాకిస్థాన్‌కు పారిపోయాడు. అనంతర కాలంలో బిలా ల్ పాక్‌లో పోలీసుకాల్పుల్లో హతమయ్యాడు. ఇక ఇదంతా ఒక ఎత్తుకాగా 2007 మే నెలలో మక్కామసీదులో జరిగిన బాంబుపేలుడులో ఏడుగురు, అనంతరం చెలరేగిన అల్లర్లను నివారించేందుకు జరిగిన పోలీసుకాల్పుల్లో మరో 11మంది మరణించడం దేశవ్యాప్తంగా కలకలంరేపింది. దీని తరువాత అదే ఏడాది ఆగస్టునెలలో లుంబినీపార్క్, గోకుల్ ఛాట్‌లో జరిగిన జంటపేలుళ్లలో 42మంది బలికాగా వంద మందికి పైగా క్షతగ్రాతులయ్యారు. మక్కామసీదు బాంబు పేలుడు, పోలీసు కాల్పులకు ప్రతీకారంగానే ఈ జంట పేలుళ్లకు పాల్పడినట్లు పాక్ ప్రేరేపిత ఇండియన్ ముజాహిదీన్ సంస్థ ఉగ్రవాదులు లేఖ వదలడం సంచలనంరేపింది. ఇదే సమయంలో మలక్‌పేట్‌లో పేలకుండా వున్న మరోబాంబును పోలీసులునిర్వీర్యం చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ కుట్రకు కారకుడైన కర్ణాటకు చెందిన రియాజ్ భత్కల్ పాకిస్థాన్‌కు పారిపోగా మిగతావారిలో పదిమంది పట్టుబడ్డారు. ఈ కేసుపై ఆరేళ్లక్రితం ఎన్ఐఎ ప్రత్యేకకోర్టు తీర్పును వెలువరించి నిందితులకు ఉరి శిక్షను విధించింది. దీని తరువాత 2013 ఫిబ్రవరి 21వతేదీన దిల్‌సుక్‌నగర్‌లో సంభవించిన జంటబాంబు పేలుళ్ల మరోసారి దేశవ్యాప్తంగా కలకలం రేపాయి. ఈ జంట పేలుళ్లలో 18మంది మరణించగా 150 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటనకు కూడా ఇండియన్ ముజాహిదీన్ సంస్థ కారణంగా తేలింది. దిల్‌సుక్‌నగర్ జంట పేలుళ్లకు ముందు 2002 నవంబర్ నెలలో దిల్‌సుక్‌నగర్‌లోని సాయిబాబాదేవా లయం వద్దజరిగిన బాంబుపేలుడులో ఇద్దరు మరణించగా మరోపదిమంది గాయపడ్డారు. ఉగ్రవాదులు భక్తులు ఎక్కువగా వుండే సమయంలో పేలేవిధంగా టైమర్‌ను అమర్చగా ఆశ్చర్యకరంగా భక్తులందరు వెళ్లిపోయిన తరువాత ఈ బాంబు పేలి పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. ఒకవేళ ఇది భక్తులుఎక్కువగావున్న సమయంలో పేలివుంటే మృతులసంఖ్య భారీగా వుండేదనడంలో ఎలాంటి సందేహంలేదు. సిమి ఉగ్రవాదుల కుట్రను పోలీసులు భగ్నం చేయగా దీనికి ప్రతీకారంగా సిమి కార్యకర్తలు అప్పటి బషీర్‌బాగ్‌లోని పోలీసు కమిషనర్ కార్యాలయంపై ఆకస్మికంగా దాడిచేశారు. సిమి కార్యకర్తలుపక్కాగా వ్యవహరించి ఆదివారం నాడు అప్పటిపోలీసు కమిషనర్ ఆర్‌పిసింగ్ మీడియా సమావేశం నిర్వహించే సమయంలోదాడికిపాల్పడి కమిషనరేట్‌లో బీభత్సం సృష్టించారు. అయితే పోలీసులు ఎదురుదాడిచేసి వారిని అరెస్టుచేయడంతో పెద్ద ముప్పుతప్పింది. ●

# గడిచిన గండం!

**ఎ.వి.వి ప్రసాద్**

మహారాష్ట్ర

సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పు తర్వాత ఒక సందేహం కలుగుతుంది. ఏక్‌నాథ్ షిండే ముఖ్యమంత్రిగా బలపడ్డాడా? లేక బలహీనపడ్డాడా? అని. షిండేసహా 16మంది ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందనీ, ఆ వెంటనే ప్రభుత్వం పతనమవుతుంది గనుకవెంటనే కొత్త సంకీర్ణంతో, కొత్తప్రభుత్వం ఏర్పడుతుందనీ చాలా మంది భావించారు. ముఖ్యంగా ఎన్సీపి అగ్రనేత అయిన అజిత్‌పవార్ తాను మరికొందరు ఎమ్మెల్యేలతో కలిసి బిజెపితో సంకీర్ణంగా ఏర్పడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కూడా వ్యూహం రూపొందించారు. అయితే గత గురువారం (11, మే) సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పులో గవర్నర్ నిర్ణయాన్ని తప్పుపట్టింది గాని, దిగిపొమ్మని షిండేకు చెప్పలేదు. ఉద్ధవ్‌ధాకరేను తిరిగి ముఖ్యమంత్రిగా నియమించే అవకాశం లేదని స్పష్టంగా చెప్పింది. ఈ రెండు కోణాల నుంచి చూస్తే షిండే ప్రస్తుతానికి గండంగడిచి గట్టెక్కినట్లే. సభ్యుల అనర్హత విషయంలో తాము జోక్యంచేసుకొనబోమనీ, ఆ వ్యవహారాన్ని పరిష్కరించవలసింది స్పీకరేనని స్పష్టంచేయడం వల్ల ఈ విషయం కూడా ఇప్పట్లో తేలవచ్చు. తేలకనూపోవచ్చు. అంటే ఆ కోణం నుంచి కూడా షిండే ప్రస్తుతానికి బయటపడినట్లే భావించాలి. పదవి ఊడిపోయి ఒడ్డున పడతాడనుకొన్న షిండే నిక్షేపంగా అదే ముఖ్యమంత్రి పదవిలో మరి కొంతకాలం కొనసాగనున్నాడని కూడా ఈ తీర్పు తర్వాత స్పష్టమైంది. రాజకీయ నాయకులకు ఓ గంట గడువిస్తే చాలు. ఎన్ని వ్యూహాలైనా అల్లగలుగుతారు. ఎంతైనా బలపడగలుగుతారు. ఇప్పుడు షిండేకు చాలా వ్యవధే దొరికింది. అందువల్ల శివసేన కథ ముందు ముందు మరి కొన్ని మలుపులు కూడా తిరుగుతుంది. ముఖ్యమంత్రిగా ఉన్న ఉద్ధవ్ థాకరే 2022 జూన్ 29న రాజీనామా చేయడంతో ఆ పదవి ఖాళీ అయింది. దానితో షిండే నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని అత్యధిక ఎమ్మెల్యేల మద్దతుతో బిజెపి ముందుకు వచ్చింది. ఆ పార్టీలో అగ్రనేత అయిన దేవేంద్ర ఫడ్నవిస్ గతంలో ముఖ్యమంత్రిగా చేసిన అనుభవం ఉన్నది గనుక ఆయనే తిరిగి సిఎం అవుతారని షిండేకు డిప్యూటీ సిఎం ఇస్తారనీ అంచనాలువెలువడ్డాయి. అయితే వాటిని తారుమారు చేస్తూ బిజెపి అధిష్ఠానం నిర్ణయం తీసుకొంది. శివసేనలో చీలికతెచ్చి, ఉద్ధవ్ నాయకత్వంలోని మహావికాస్ అఘాడీ ప్రభుత్వాన్ని కూలగొట్టి బిజెపి అధికారంలోకి రావడానికి కారణమయ్యారనే 'అభిమానం'తో ముఖ్యమంత్రి పదవిని షిండేకే ఇచ్చి ఫడ్నవిస్‌ను వెనుక నిలబెట్టారు. అదొక వ్యూహం. మొత్తానికి ప్రభుత్వం మారింది, కొత్త నాయకత్వం వచ్చింది



ఏక్‌నాథ్ షిండే

గాని, దానిలో షిండేవర్గం 'అనర్హత' చట్రంలో ఇరుక్కుంది. ఉద్ధవ్ శివసేన సహజంగానే సుప్రీంకోర్టును ఆశ్రయించడం, దానిపై వాదోపవాదాలు జరిగిన తర్వాత ఎట్టకేలకు కోర్టు తీర్పు వెల్లడించడం జరిగాయి కానీ, ఎక్కడిగొంగళి అక్కడేఉంది. తీర్పు ముందు ఏ పరిస్థితి ఉన్నదో, తీర్పు తర్వాత కూడా అదే పరిస్థితి ఉంది. గవర్నర్ కోశ్యారి నిర్ణయాలను సుప్రీంకోర్టు తప్పుపట్టడం మామూలే. 2022 జూన్ 21న చేసిన తీర్మానంలో ఎమ్మెల్యేలెవరూ ఎంవిఎ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకొన్నట్లుగా బహిరంగ ప్రకటన ఏదీ చేయలేదు. శివసేన పార్టీలో అంతర్గతంగా ఒక సంక్షోభం తలెత్తిందనే విషయం అప్పటికే అందరికి తెలిసిందే. అయినా, సాంకేతికంగా అటువంటి ప్రకటనలేవీ నాయకత్వం నుంచి వెలువడలేదు. అటువంటప్పుడు విశ్వాస పరీక్షకు ఎలా ఆదేశాలిస్తారని సుప్రీంకోర్టు గవర్నర్‌ను ప్రశ్నించింది. కానీ ఆ క్షణానికి గవర్నర్ తన విచక్షణాధికారాలను ఉపయోగించి నిర్ణయం తీసుకొని ఉండవచ్చు దాని వెనుక రాజకీయ శక్తుల ప్రభావం పడినాపడవచ్చు. గవర్నర్ల నిర్ణయాల మీద వారి పార్టీ అధిష్ఠానం ఆలోచనల ప్రభావం ఉండదని చెప్పలేం కదా! నిజానికి ఉండకూడదు. కానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఎన్నో జరిగిపోతున్నాయి. అలాగే అదికూడా జరిగి ఉంటుంది. షిండే వర్గానికి చెందిన భరత్ గోగ్వాలేను విప్‌గా స్పీకర్‌నియమించడం కూడా చట్టవిరుద్ధమే. అయినా నియమించేశారు. దానినికూడా సుప్రీంకోర్టు తప్పుపట్టింది. థాకరే విశ్వాస పరీక్షను ఎదుర్కొనకుండానే రాజీనామా చేయడం వల్ల యథాతథస్థితిని పునరుద్ధరించలేమని సుప్రీంకోర్టు చెప్పింది. సాంకేతికంగా అది వాస్తవమే. దానివల్ల షిండేకు బలం చేకూరినట్లయింది. అసెంబ్లీలో ముందుగా అసలైన శివసేన ఏదో తేలుస్తాననీ, అన్నివర్గాల వాదనలు విన్న తర్వాతే అనర్హత విషయంపై నిర్ణయం తీసుకొంటాననీ ప్రస్తుతస్పీకర్ రాహుల్ నర్వేకర్‌అంటున్నారు. మంచిదే. కానీ ఇప్పట్లో తేలుతుందా? సుప్రీంకోర్టులోనే తేలని విషయం స్పీకర్ కోర్టులో ఎప్పటికి తేలుతుంది? అనే అనుమానం సహజంగానే కలుగుతుంది. అటు ఉద్ధవ్ వర్గం, ఇటు షిండేవర్గాల వాదనలు మళ్లీ మొదటినుంచి వినాలంటే అందుకు ఎంతైనా వ్యవధి అవసరమవుతుంది. అంటే అప్పటిదాకా షిండే పదవికి ఢోకా లేనట్లే అనుకోవాలి. ఇక చాలా అవకాశం దొరికింది గనుక మంత్రి మండలిని విస్తరించడం వంటివి చేసి షిండే మరింత బలపడే సూచనలున్నాయి. గత ఆగస్టులో 18 మంది కేబినెట్ మంత్రులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. పదవులు ఎరవేస్తే ఉద్ధవ్ శిబిరం నుంచి మరికొందరు రావచ్చుకూడా. మరో 20, 25 మంత్రి పదవులు ఇచ్చే అవకాశంఉంది. గనుక వలసలు మరింతగా పెరుగుతాయి. ఇలా పదవి ఊడుతుందనుకున్న షిండే మరింత బలపడే సూచనలే ఎక్కువగా ఉన్నాయి. బిజెపి అధిష్టానం తన వ్యూహం మార్చుకుంటే తప్ప షిండే పదవికి ముప్పులేనట్లే భావించాలి. సుప్రీం తీర్పు చాలా వాస్తవాలు చెప్పినా పరిస్థితిలో మార్పు వచ్చే ఆదేశాలేవీ ఇవ్వకపోవడం గమనించవలసిన అంశం. ఉద్ధవ్ ప్రస్తుతానికి ఏవో ప్రకటనలు చేయడం మినహా నిశ్శబ్దంగా ఉండవలసిందే. ●

# ఇమ్రాన్ పార్టీలో 'డర్టీహ్యారీ' ప్రకంపనలు!

**గన్ని మోహన్**

పాకిస్థాన్

దాయాది దేశంలో నెలకొన్న రాజకీయ అస్థిరత మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టుతో మరింతపెరిగిపోయింది. దేశంమొత్తం ఇపుడు అరెస్టులు, అల్లర్లు, ఘర్షణలు, ఉద్రిక్తతలతో అట్టుడికిపోతోంది. ఇమ్రాన్‌ఖాన్ అరెస్టు అక్రమమని రెండు వారాలపాటు బెయిల్ మంజూరు చేసినా ఇపుడుదేశంలో చల్లారని మంటలు రాజకీయ అనిశ్చితిని మరింత పెంచేసాయి. తనను హత్య చేసేందుకు పాకిస్థాన్ మిలిటరీ మేజర్ కుట్రలు పన్నారని, రెండు పర్యాయాలు తనపై హత్యాయత్నం జరిగిందంటూ సాక్షాత్తూ ఇంటర్‌సర్వీస్ ఇంటెలిజెన్స్ సంస్థ చీఫ్‌పైనే పాక్‌మాజీ ప్రధాని విమర్శలు ఎక్కు పెట్టారు. పాకిస్థాన్ గూఢాచర్య సంస్థ ఐఎస్ఐ చీఫ్‌గా వ్యవహరిస్తున్న ఫైసల్ నసీర్‌పైనే ఇమ్రాన్ ఈ వ్యాఖ్యలు చేసారన్నది నిర్వివాదాంశం. ఇటీవలి కాలంలో ఇమ్రాన్ తరచూ 'డర్టీహ్యారీ' పదం ఎక్కువ వినియోగించారు. ఈ పదానికి విస్తృతఅర్థం కూడా తెలుసుకోవాల్సి ఉంటుంది. వాస్తవానికి డర్టీహ్యారీ అనేది ఒక హాలీవుడ్ సినిమా క్లింట్ ఈస్ట్‌వుడ్ ఈసినిమాలో ప్రధానపాత్ర పోషించాడు. ఇన్‌స్పెక్టర్ హెరాల్డ్ ఫ్రాన్సిస్ పాలన్ అనేపేరుతో అత్యంత కఠినవైఖరితో నడిచే అధికారిగా క్లింట్ ఈస్ట్‌వుడ్ కనిపిస్తాడు. నేరస్తులను పట్టుకోవడం కోసం వృత్తిపరమై, చట్టపరమైన పరిమితులు కూడా దాటేసేపాత్రలో క్లింట్ ఈస్ట్‌వుడ్ కనిపిస్తాడు. ఈడర్టీహ్యారీ పదం అమెరికాలో విస్తృత ప్రాచుర్యం పొందింది. ఒక ఐకాన్‌గా మారిపోయింది. కర్కశంగా, అత్యంత కఠినంగా వ్యవహరించే పోలీస్ అధికారులను డర్టీహ్యారీ అని పిలవడం ఇపుడు పరిపాటిగా మారిపోయింది. ప్రస్తుతం ఐఎస్ఐ మేజర్ జనరల్ ఫైసల్ నసీర్‌ను ఇమ్రాన్ డర్టీ హ్యారీపేరుతో సంబోధిస్తున్నారు. తనను హత్యచేసేందుకు డర్టీహ్యారీని ప్రయోగించారని ఒక ర్యాలీలో సైతం ఆరోపించారు. అంతేకాకుండా జైలులోనే తన హత్యకు కుట్రలు చేసారని వీటన్నింటిలోనూ డర్టీ హ్యారీ పాత్ర ఉందని చెపుతూ వస్తున్న ఇమ్రాన్ ప్రత్యేకించి తన ఫోకస్ మొత్తం ఫైసల్‌నసీర్‌పైనే పెట్టారు. తనపార్టీకి చెందిన జర్నలిస్టు అర్షద్ షరీఫ్‌ను కూడా మేజర్‌జనరల్ నసీర్ హత్యచేయించారని, విదేశాల్లో తలదాచుకున్న తన మద్దతుదారుడిని విషవలయాన్ని ప్రయోగించి మట్టుబెట్టారని ఇమ్రాన్ ఆరోపించారు. అరెస్టు అయ్యేముందు కూడా తన కారులో కూర్చుని ఒక విడియోను రికార్డు చేసి మరీ తన సోషల్‌మీడియా ఖాతాలోపోస్టుచేసారు. తనను ఈ డర్టీహ్యారీ అతని మిత్రబృందం హత్య చేసేందుకు కుట్రలుచేసారని, నాజీవితం డర్టీహ్యారీ చేతుల్లో అంతంకావడమే అల్లా కోరికఅయితే అందుకు సిద్ధంగానే ఉన్నానని, మీరుకూడా సిద్ధంగా ఉన్నారా అంటూ ప్రజలనుద్దేశించి



ఫైసల్‌నసీర్

ప్రశ్నిస్తున్న విడియోను ప్రచారంలోకి వదిలారు. రానున్న రోజుల్లో పాకిస్థాన్ శ్రీలంక కంటే దారుణ పరిస్థితులు ఎదుర్కొనేప్రమాదం పొంచి ఉందంటూ ఇమ్రాన్ హెచ్చరికలు చేసారు. ప్రస్తుతం గూఢాచర్యసంస్థకు ఫైసల్ నసీర్ డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు. అంతేకాకుండా కౌంటర్ ఇంటెలిజెన్స్, కౌంటర్ ఆపరేషన్స్ కూడా ఆయనే పర్యవేక్షిస్తారు. వివిధ అత్యున్నత అవార్డులను సైతం పొందిన వ్యక్తి. పాక్‌లో అత్యున్నత పురస్కారాలు తంగా ఇ బసాలత్, హిలాల్ ఇ షుజాత్ వంటివాటిని అందుకున్న మేజర్ జనరల్‌గా నసీర్‌కు పేరుంది. మిలిటరీ సర్కిళ్లలో సూపర్‌స్పైగా ఆయనకు పేరుంది. ఐఎస్ఐ రాజకీయ విభాగం, దేశభద్రత విభాగాలుపర్యవేక్షిస్తారు. ప్రముఖ రచయిత చరిత్రకారుడు షమ్మా ఖాలిద్ కుమారుడే ఈ ఫైసల్‌నసీర్. ఇపుడు ఫైసల్‌పైనే ఇమ్రాన్ తనవిమర్శలు ఎక్కుపెట్టారు. గత ఏడాది నవంబరునుంచి రెండు పర్యాయాలు తన హత్యకు కుట్రలుచేసారని, త్రుటిలో తప్పించుకున్నానన్నారు. అలాగే అరెస్టుచేసిన తర్వాత జైలులో తనకు ఎలాంటి వసతులు కల్పించలేదని, కనీసం మంచినీరు కూడా ఇవ్వలేదని, గుండెపోటును ప్రేరేపించే ఉత్పత్తులు ఇంజెక్షన్లు ఇచ్చారని ఇమ్రాన్ వాపోయారు. అల్ ఖదీర్‌ట్రస్ట్ అవినీతికేసులో ఇస్లామాబాద్ హైకోర్టు ఆవ రణలోనే ఇమ్రాన్‌ను అరెస్టుచేసి నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. కేవలం ఈ ఒక్క కేసు మాత్రమే కాకుండా మాజీ ప్రధానిపై మొత్తం 121కేసులు విచారణ పెండింగ్‌లో ఉన్నాయి. వీటన్నింటిని విచారిస్తే ఇమ్రాన్ ఇక భవిష్యత్తు జీవితం మొత్తం కారాగారవాసమే అవుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ఈలోపు తనపై హత్యకు కుట్రలు జరిగాయని వాటికి ప్రధాన బాధ్యత ప్రణాళిక అంతా కూడా 'డర్టీహ్యారీ' పనేనని ఇమ్రాన్ ఆరోపించారు. పాక్‌సైన్యంపై ఇటీవలి కాలంలో ఇలాంటి ఆరోపణలు ఎక్కువయ్యాయని, శృతిమించడం మంచి పరిణామంకాదని మొట్టమొదటిసారి సైన్యం, ఐఎస్ఐ తరపున ప్రకటన విడుదలైంది. గతంలో నవాజ్ షరీఫ్, ఆయన కుమార్తె మరియంనవాజ్, పిపిపినేతలు, చాలా మంది సైన్యంపై బహిరంగఆరోపణలు చేసారు. ఇపుడు ఇమ్రాన్‌సైతం అందుకు తక్కువేమీ తినకుండా నేరుగా ఐఎస్ఐ చీఫ్‌పైనే తనఆరోపణలు ఎక్కుపెట్టారు. విమర్శల్లో ఎంతనిజం ఉందన్నది పక్కనపెడితే గతఏడాది నవంబరు 22వ తేదీ కరాచిర్యాలీలో ఆయనపై దాడులు జరిగాయి. ఈదాడిలో స్వల్పగాయాలతో బయటపడిన ఇమ్రాన్ ఆ తర్వాతకూడా తనపై మరోసారి కుట్రలు జరిగాయని చెపుతూ వస్తున్నారు. ఇదంతా ఒకప్పుడు తానుప్రధానిగా ఉన్న కాలంలోకూడా పనిచేసిన సైనికగూఢాచర్యం అధికారిపైనే కావడం గమనార్హం. గతంలోకూడా ఇమ్రాన్ తన సన్నిహితుల హత్యోదాంతాల్లో ఈ సైనకాధికారి పేరునే ఉదహరించారు. సరిహద్దుల్లో చొరబాట్లను ప్రేరేపించడం, ఉగ్ర కుట్రలకు ప్రణాళికలు వేయడం వంటివి ఈ ఫైసల్ నసీర్‌కు వెన్నతో పెట్టినవిద్య. అవి ఆయన దినచర్యలో భాగంగానే మారిపోయాయి ఇపుడు ఈ ఆరోపణలు సంగతి అటుంచితే ఇమ్రాన్ పుణ్యమాఅని పాకిస్థాన్‌లో కూడా ఒక డర్టీహ్యారీ ఉన్నట్లు ఆయన విసురుతున్న విమర్శలవల్ల బాహ్యప్రపంచానికి తెలిసింది. ●

# అవనిలో వెలసిన ప్రత్యక్ష దైవం 'అమ్మ'



సుంకవల్లి సత్తిరాజు

నేటి సమాజంలో కనిపెంచిన వారినికాటికి పంపే కాఠిన్యం ప్రబలమైపోయింది. ఎక్కడ చూసినా తల్లిదండ్రులను అత్యంత ఘోరంగా అనాథాశ్రమాల్లో వదిలేస్తున్నారు. కొంతమంది ఆ పుణ్యానికి కూడా నోచుకోవడం లేదు. భిక్షమెత్తుకుని బతుకుతూ ఎండకు ఎండి, వానకు తడిచి అనాథల్లా ఎక్కడో ప్రాణం వదిలేస్తున్నారు. కర్మకాండలకు కూడా నోచుకోలేక, శవాలను కుక్కలు, నక్కలు పీక్కుతినే అత్యంత దారుణమైన అమానుషత్వం నేటి ఆధునిక వ్యవస్థలో నెలకొంది. మనకు చదువులు నేర్పిన సంస్కారం ఎక్కడకుపోతున్నది. మనిషి గమ్యం ఎటువైపు పయనిస్తున్నది. మనుషులకు జంతువులకుతేడా ఏమిటి? అనే ప్రశ్న తీవ్రంగా వేధిస్తున్నది? ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడేవారికి భవిష్యత్తులో తమకూ ఇదే దుర్గతి ప్రాపిస్తుందన్న జ్ఞానం కరవైనది. మన భవిష్యత్తుకోసం జీవితమంతా వెచ్చించిన వారికి జరుగుతున్న ఈ దురన్యాయం సమాజానికి శాపం. పేగు బంధం కడువిచిత్రమైనది. ఈ బంధం కారణంగానే ఎంతో మంది తమ జీవితాలను తమ బిడ్డల కోసం ధారవోసి, చివరి దశలో చూసే దిక్కులేక ఆవేదనతో క్రుంగికృశించిపోయి, మానసికంగా నలిగిపోయి మరణించిన వారెందరో నేటి సమాజంలో జరుగుతున్న అమానుషత్వానికి బలైపోతున్న వారి చరిత్రకు సాక్ష్యంగా చరిత్రలో మిగిలిపోతున్నారు. అమ్మ స్థానం అడుగంటిపోతున్నది. విలువకట్టలేని అమ్మస్థానానికి విలువనివ్వని కృతఘ్నుల లోకంలో విలువలు అధఃపాతాళంలోకి జారిపోతున్నాయి. అమ్మ అవనిలో వెలసిన దైవం. కనిపెంచిన దైవం అమ్మ కనిపించని దైవం కంటే మిన్న. నాస్తి మాతృ సమం దైవం' అన్నమాట అక్షరసత్యం. అవనికి అందం అమ్మ. 'బొమ్మలాంటి మనల్ని మనిషిగా మార్చిన అమ్మను తృణీకరించి తూలనాడడం తగునా? అమ్మలేనిదే మానవ జన్మశూన్యం. నవమాసాలు మోయడమే కాదు, నడకనేర్పి, నడత నేర్పి, అలనా పాలనా చూసి, లాలించి, గోరు ముద్దులు తినిపించి మన బతుకుకొక అర్థంచెప్పి, బతుకు తెరువుకు మార్గం చూపించి మరబొమ్మలాంటి మనల్ని మనిషిగా తీర్చిదిద్దే మహిమాన్విత శక్తి కేవలం అమ్మకే సొంతం. బాల్యంలో తప్పటడుగులను సరిచేసిన అమ్మ తనబిడ్డ యవ్వనదశలో వేసే తప్పటడుగులను సరిదిద్దలేదు కదా! అడ్డాలనాడే బిడ్డలు గాని గడ్డాలొచ్చాక బిడ్డలు కారు కదా! పెంచి, పెద్దవారిని చేసి, విద్యాధికులను చేసి, తన బిడ్డ గొప్పవాడైతే చూడాలని తపించే తల్లిని నడిరోడ్డుపాలు చేసి, నగుబాటు చేయడం తగునా? పెరిగి పెద్దయ్యాక, సమాజంలో మనకంటూ ఒకస్థానం కల్పించిన అమ్మ తమ స్తోమతకు సరితూగదని త్యజించడం అత్యంత అమానవీయం. తృణమోపణమో చెల్లించిఅమ్మను వదిలించుకోవాలని చూసే ప్రబుద్ధులు మానవత్వానికే మాయని మచ్చ. వార్ధక్యంలో వృద్ధాశ్రమాలకు అంకితమిచ్చి తామూ మనుషులమేనంటూ ఏడాదికోసారి మాతృదినోత్సవం అంటూ హడావిడి చేస్తే చేసిన పాపంపోతుందా? వైతరణి వదిలి పెడుతుందా? తల్లిని హింసించి బతికినవారంతా హీన్మాతులు. మాతృహృదయ ఘోష మానవాళికి శాపం. మాతృమూర్తిని వేధించకూడదు. మానవత్వంతో మెలగాలి. మాతృదినోత్సవం ఒక పాశ్చాత్య సంస్కృతి. ఇది అనాదిగా వస్తున్న మన మానవీయ విలువలను ధ్వంసం చేసే ఆధునిక ప్రక్రియ. బతికుండగానే 'అమ్మ'ను అప్యాయతతో బతికించుకోవాలి. బతికుండగానే మానసికంగా చంపేసి, చనిపోయాక గొప్పలకోసం శిలావిగ్రహాలు పెట్టి అమ్మను కృత్రిమంగా ఆరాధిస్తూ అమ్మ ఆత్మను చంపేయడం అనాగరికం. తల్లిదండ్రుల మీద మమకారం లేని వారినిపుట్టలోని చెదలతో పోల్చిన వేమన శతకపద్యం నేటియువతకు శిరోధార్యం. పొలంలోని కలుపుమొక్కలు పంటకు నష్టం. పెద్దలకు విలువ నీయని యువతరం ధరిత్రికే భారం. సమాజంలో మానవత్వం నశించింది. కుటుంబ వ్యవస్థలో దానవత్వం ప్రబలింది. అడుగడుగునా అమానవీయ కోణం ఆవిష్కరించబడింది. ఇలాంటి పరిణామాల ఫలితమే మనుషుల మనసులు శిలాసదృశంలా ఘనీభవించడానికి మూలకారణం. కుటుంబవ్యవస్థలో మమకారాలు నశించాయి. రక్తసంబంధాలు గాడి తప్పాయి. పెద్దల పట్ల గౌరవం సన్నగిల్లింది. మనలో మానవత్వపు ఛాయలు మటుమాయమైన ఫలితమే వృద్ధాశ్రమాల ఆవిర్భావానికి మూలకారణం. మానవీయ విలువలు నేర్పని చదు



వులు నిరర్థకం. విదేశీ వ్యామోహంలో పరిపక్వత లేని ప్రేమల మాయామోహంలో పడి తల్లిదండ్రులను, పెద్దలను అగౌరవపరిచే ప్రబుద్ధులు తయారైనారు. తమకోసం అహర్నిశలూ శ్రమించిన పెద్దలను పూచిక పుల్లల్లా తీసిపారేసే నైజం ప్రబలింది. విదేశీ సంస్కృతిని అలవరుచుకుని, మాతృదినోత్సవం, పితృదినోత్సవం అనే పేర్లతో సంవత్సరానికొకసారి మొక్కుబడిగా వారిని పరామర్శించడం అనాగరిక పోకడలకు నిదర్శనం. అవసానదశలో అవయవాలు పనిచేయక, దిక్కూమొక్కూ లేని దౌర్భాగ్య పరిస్థితుల్లో దారితెన్నూ దొరకని నైరాశ్యంలో అనాథలై ఆత్మహత్యల పాలవుతున్న అభాగ్యులకు వృద్ధాశ్రమాలే దిక్కవడం కడు శోచనీయం. వృద్ధాశ్రమాలు తిండి పెట్టగలవేమో కానీ తమ సొంత ఇంట్లో ఉన్న సంతృప్తి వృద్ధాశ్రమాల్లో లభిస్తుందా? తమకోసం సర్వం త్యాగం చేసి, చివరకు మెడబట్టి గెంటించుకునే దుస్థితి హృదయ శల్యమే కదా! ఇకనైనా మనం మేల్కొని రేపు మన గతి కూడా ఇంతేనన్న స్పృహతో మెలగవలసిన అవసరం ఎంతైనా ఉంది. నేటి యువతరమే రేపటి వృద్ధతరమన్న కనీస పరిణితి నెలకొనాలి. విద్యార్థిదశలోనే పెద్దలను ఎలా గౌరవించాలో తల్లిదండ్రులను అవసాన దశలో ఎలా సంరక్షించాలో పాఠ్యాంశాలలో చేర్చాలి, నేర్పాలి. మాతృదినోత్సవాల పేరిట జరిగే సభలు, సమావేశాలు, మాతృవేదనకు పరిష్కారమార్గాలు కావు. బిడ్డల భవిష్యత్తు కోసం తపించి, శ్రమించిన తొలి గురువు జన్మప్రదాత అమ్మ. అలాంటి మాతృమూర్తికి ముదిమి వయసులో జరుగుతున్న పరాభవాలు, ఈసడింపులు, నీతిబాహ్యమైనవి. మనిషిని మనిషిగా గౌరవించని అవివేకం ప్రేళ్లూనుకోవడం దురదృష్టకరం. మనిషి మరణించినా మనిషి ఆశయాలు సజీవంగా బతకాలి. బతుకుతూ మరణించడం కంటే మరణించి జీవించడం మేలు. భావితరాలకు వెలుగునిచ్చే అనుభవ పాఠాలు పెద్దల వద్దనున్న నిగూఢమైన అస్తిపాస్తులు. భావితరాలకు ప్రతినిధులైన నేటి విద్యార్థులను సరైన దారిలో తీర్చిదిద్దే విద్యాధనం ఉపాధ్యాయుల చెంతఉంది. మనం చెప్పే విషయాలేవీ విద్యార్థుల చెవికెక్కకపోవచ్చు. అయినప్పటికీ పట్టువదలని విక్రమార్కుల్లా మనవంతు ప్రయత్నంచేయాలి. మన ప్రయత్నంకాలక్రమంలో సుమధుర ఫలాలనివ్వడం తథ్యం. ఆనాడే మాతృదినోత్సవాల పేరిట జరుగుతున్న మనసులేని మనుషులు జరిపే కృత్రిమమైన ప్రచార ఆర్భాటాలకు స్వస్తివాక్యం చెప్పగలం. గతించిన అమ్మను కలలో స్మరించడం కాదు ఇలలో పూజించాలి. చిన్నప్పటి నుంచి పిల్లలను గారాబంగా పెంచుతూ, ప్రయోజకులను చేయాలనే తపనతో విరిసీ విరయని ప్రాయంలో విద్యాలయాలకు బంధీ చేస్తున్నాం. చదువుల పేరుతో వారిని నిజమైన మానసిక ఎదుగుదలకు దూరంచేస్తున్నాం. ఉన్నత చదువులను చదివించి డబ్బు సంపాదనవైపు వారిదృష్టిని మళ్లిస్తున్నాం. ఉన్నత చదువులు చదివినా ఉన్నతంగా ఎదగని వారు పెద్దలను ఎలా గౌరవిస్తారు? తమ పిల్లలు గొప్పగొప్ప ఉద్యోగాలు చేయా లని తపన తప్ప వేరేలక్ష్యం తల్లిదండ్రులకు ఉండడం లేదు. ఇంట్లో అందరితో కలిసి అప్యాయతలతో గడపవలసిన బాల్యాన్ని చదు వుల పేరుతో బలిచేస్తున్నాం. అమ్మచేతిలో గోరుముద్దలు తిని పెరగాల్సిన పసిప్రాయాన్ని హాస్టళ్లకు అంకితం చేస్తున్నాం. చిన్న తనంలో నేర్పని మంచిచెడుల విచక్షణా జ్ఞానం పెద్ద వయ సులో అలవడునా? చదువుల్లో, సమాజంలో లేని విలువలు యువతలో అలవడునా? పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర సమానమే అయిన ప్పటికీ అమ్మ ప్రేమలోనే బిడ్డలమానసిక ఎదుగుదల సాధ్యపడు తుంది. మాతృప్రేమ వెలకట్టలేనిది. ఈ ప్రపంచంలో కృతఘ్నతకు మించినపాపం లేదు. ఎన్నో త్యాగాలు చేసి, కొవ్వొత్తిలా జీవితాన్ని కరిగించి, అన్నీ సమకూర్చి, తమ కొక స్థాయిని సమకూర్చి పెట్టిన వారిని మరచిపోయి కృతజ్ఞత మరచి, కృతఘ్నులుగా మారడం అత్యంత శోచనీయం. ఇలాంటి ఘోరాలు ఇక ముందు జరగకూ డదంటే మన విద్యావ్యవస్థను విలువలతో నింపాలి. తమ బిడ్డల కోసం ఎన్నో త్యాగాలు చేసి సృష్టికి అందం సమకూర్చిన 'అమ్మ'ను దేవతగా పూజించాలనే నర్మగర్భిత సందేశంతో అంతర్జాతీయ మాతృదినోత్సవం జరగడం ఒక ప్రత్యేక తను సంతరించుకుంది. గ్రీస్ దేశంలో రియా అనే దేవతను మదర్ ఆఫ్ గాడ్స్‌గా పిలుస్తారు. ఆమెను పూజించే క్రమంలో గ్రీస్ దేశంలో మొట్టమొదటిసారిగా మాతృదినోత్సవం జరిగింది. తర్వాత కాలంలో జూలియా వర్డ్‌హోవే, మేరీ జెర్విస్‌లు తల్లి ప్రాధాన్యత చాటి చెప్పేందుకు విభిన్న పద్ధతుల్లో మాతృదినోత్సవాలను జరపడం జరిగింది. గ్రీస్ దేశంలో ప్రారంభమై అమెరికా లాంటి దేశాలకుపాకి కాలక్రమంలో ప్రపంచ మంతటికి విస్తరించిన మాతృదినోత్సవ వేడుకలు అంతర్జాతీయ శోభను సంతరించుకు న్నాయి. ప్రతియేటా మే రెండో ఆదివారం జరిగే అంతర్జాతీయ మాతృదినోత్సవం కేవలం ప్రచారానికి పరిమితం కారాదు. ●

చెయ్యేరు పంచాయతీ

# రివార్డు



కాత్రేనికోన మే13(ప్రభాతవార్త) :

పంచాయతీ అభివృద్ధి ప్రణాలిక విషయంలో అత్యుత్తమ ప్రదర్శన కు గాను చెయ్యేరు పంచాయతీ కి రూ.50000 అక్షరాల యాభై వేలు గెలుచుకుందని సర్పంచ్ చెల్లిసురేష్ తెలిపారు. ఇందుకు సహకరించిన పాలక వర్గం ,అధికారులు కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

మండపేట పట్టణం

# ప్రగతి పథం వైపు పయనిస్తుంది

## ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు



మండపేట, (బ్యూరో ఇంఛార్జి ) మే 13 (ప్రభాతవార్త) : మండపేట మున్సిపాలిటీ పరిధిలో కోట్లాది రూపాయలతో రోడ్లు డ్రైనేజీలు, భవనాలు నూతనంగా రూపుదిద్దుకొని పట్టణం ప్రగతి పథం వైపు పయనిస్తుందని శాసన మండలి సభ్యుడు తోట త్రిమూర్తులు అన్నారు. శనివారం మండపేట12వ వార్డు కౌన్సిలర్ మలసాని సీతా మహాలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ తోట ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వైసీపీ ప్రభుత్వంలో నూతనంగా అభివృద్ధి పరిచిన మండపేట ఇందిరాగాంధీ బైపాస్ రోడ్డును ఆయన ప్రారంభించారు.

తరువాయి 6లో..



# రైతులకు అండగా ఎప్పుడూ ముందున్నాం

## ఏపీ రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వీరభద్రారెడ్డి

కాకినాడబ్యూరో మే 13 ప్రభాతవార్త : రాష్ట్రంలో అకాల వర్షాలు వల్ల ఇబ్బంది పడుతున్న రైతులకు అండగా ఉంటామని, వారి వద్ద ప్రభుత్వం కొనుగోలు సేకరించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రాష్ట్ర రైస్ మిల్లుల సంఘం అధ్యక్షుడు ద్వారంపూడి వీరభద్ర రెడ్డి స్పష్టం చేశారు. శనివారం స్థానిక రైస్ మిల్లర్ల అసోసియేషన్ హాల్లో విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలతో నష్టపోయిన ధాన్యాన్ని ప్రభుత్వం నేరుగా సేకరించి తమకు అందిస్తోందని వీరభద్రారెడ్డి చెప్పారు. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వమే రైతుల

తరువాయి 6లో..



# పిఎంపి ఆసుపత్రులు తనిఖీ

బయటపడ్డ అర్హత లేని వైద్యం

"ప్రభాత వార్త" కథనాలకు స్పందించిన వైద్యాధికారి మంగాదేవి

అయినవిల్లి,మే 13 ( ప్రభాత వార్త ) : అర్హత లేకున్నా అడ్డగోలు వైద్యం.. ధనార్జనే లక్ష్యంగా నిబంధనలకు నీళ్లు గ్రామాల్లో కానీ, మండలంలో కానీ సాధారణ జ్వరం, ఇతర నొప్పులు రాగానే స్పెషలిస్ట్ వైద్యుడి వద్దకు వెళ్లేందుకు ఎవరూ ఇష్టపడరు. ఆ వీధిలోనో, ఆ గ్రామంలోనో ఉండే ఆర్ఎంపీ , పిఎంపిలను పిలిపించుకొని చూపించుకోవటం ఆనవాయితీగా వస్తోంది. గతంలో సాధారణ చికిత్స అందించి నయం చేసేవారు. కానీ.. ప్రస్తుతం కొందరు ఆర్ఎంపీలు ,పిఎంపిలు ధనర్జనే ధ్యేయంగా రోగుల వద్ద నుంచి డబ్బులు గుంజే ప్రయత్నం చేస్తున్నారు. పారాసిటమాల్ మాత్రవేస్తే నయమయ్యే జ్వరాన్ని ఇంజక్షన్లు వేసి రోగులను మరింత అనారోగ్యానికి గురి చేస్తున్నారని కొందరు డాక్టర్లు పేర్కొంటున్నారు.

- మిగతా 6 లో..

నన్నయ వీసీగా బాధ్యతలు

# స్వీకరించిన ఆచార్య కె.పద్మరాజు



రాజానగరం మే 13 (ప్రభాత వార్త) : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఐదవ ఉపకులపతి గా ఆచార్య కె.పద్మరాజు బాధ్యతలు స్వీకరించారు. శనివారం యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఆచార్య కె.పద్మరాజు కు ఘనంగా స్వాగతం పలికారు. విశ్వవిద్యాలయంలోని నన్నయ విగ్రహాలకు, డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పద్మరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేదపండితులు పూర్ణకుంభంతో, ఎన్.సి.సి వారు గాడ్ ఆఫ్ హానర్ తో, విశ్వవిద్యాలయ సిబ్బంది పరివారంతో కుటుంబ సమేతంగా వైస్ ఛాన్సలర్ ఛాంబర్ లో ప్రవేశించారు. ఇన్చార్జ్ వీసీ జి.వి.ఆర్. ప్రసాదరాజు, రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ సమక్షంలో ఆచార్య కె.పద్మరాజు అధికార పత్రాలపై సంతకాలు చేసి వీసీ గా బాధ్యతలను స్వీకరించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణాల అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు మరియు అనుబంధ కళాశాలల యాజమాన్యాలు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య కె.పద్మరాజు కు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలను తెలియజేసారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో విశ్వవిద్యాలయ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో వీసీ ఆచార్య కె.పద్మరాజు మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి వీసీ గా నియమించిన ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల ఛాన్సలర్, రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు ఎస్.అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు వై.ఎస్.జగన్మోహనరెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, చీఫ్ సెక్రటరీ శ్యామలరావు ఐ.ఏ.ఎస్., ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేసారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి విద్యకు పెద్దపీత వేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యపై చేస్తున్న ఖర్చును ఖర్చుగా కాకుండా రాష్ట్ర భవిష్యత్ కు పెట్టుబడిగా భావిస్తున్నారని, దానికి తగినట్టుగా నాణ్యమైన

- తరువాయి 6లో..

కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయానికి

# పోటెత్తిన భక్తులు

## • ఆదాయం 15 లక్షల 95 వేల 191 రూపాయలు





ఆత్రేయపురం, మే 13, ప్రభాతవార్త : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి స్వామి దర్శనానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఈ ఒక్క రోజే స్వామికి రూ. 15 లక్షల 95 వేల 191 రూపాయలు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు వివిధ మార్గాల ద్వారా కాలినడకన సైతం వాడపల్లి గ్రామానికి చేరుకున్నారు. గౌతమి గోదావరి నదిలో స్నానాలు ఆచరించి క్యూ లైన్ లో

- తరువాయి 6లో..

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 64 కోర్టుల పరిధిలో

# 50 బెంచ్‌లు నిర్వహణ

## ఇంకా కేసులను పరిష్కరిస్తున్న బెంచ్‌లు



రాజమహేంద్రవరం బ్యూరో మే 13, ప్రభాత వార్త : సివిల్ తగాదాలు, రాజీ పడదగిన కేసుల పరిష్కారానికి చొరవ ఇన్సూరెన్స్ కంపెనీలు, న్యాయవాదులు, ఇతర శాఖల అధికారులు, ఇందులో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరి సేవలు అభినందనీయమని న్యాయమూర్తి, ఏ సి బి కోర్టు మరియు ఎఫ్ ఏ సి మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టు యూ యూ ప్రసాద్ అన్నారు. రాత్రి 7 .30 గంటలకు 7,531 కేసుల పరిష్కారం చేశారని , ఇంకా కొనసాగుతున్న జాతీయ లోక్ అదాలత్ కోర్టులు మరిన్ని కేసులపై తీర్పు ప్రకటించడం జరుగుతుందన్నారు.శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి అదనపు జిల్లా జడ్జి (ఎఫ్ ఏ సి)

- తరువాయి 6లో..

లోకేష్ పాదయాత్ర సంఘీభావంగా

# పాదయాత్ర



జగ్గంపేట మే 13 ప్రభాత వార్త : ఈనెల 15న లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా జగ్గంపేట నియోజకవర్గం నుండి పాదయాత్ర నిర్వహిస్తున్నామని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. . శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ

తరువాయి 6లో..

# రైతులకు అండగా ఎప్పుడూ ముందున్నాం

నుండి ఆర్ బి కే సెంట్రర్ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేయడం మంచి పరిణామం అని రెడ్డి అన్నారు. ఈ క్రాప్ ద్వారా ధాన్యం పండించే రైతుల వివరాలు సేకరించి ప్రభుత్వమే నేరుగా వారి వద్ద కొనుగోలు చేస్తుందని రైతులకు మిల్లలకు ఎటువంటి సంబంధం ఉండదని తెలిపారు. దీనివల్ల రైతులు ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా నిజమైన ధరకు ధాన్యం అమ్ముకోవచ్చని తెలిపారు.దీనివల్ల ఎటువంటి పరిస్థితుల్లో రైతులకు మిల్లల్లకు సంబంధం ఉండదన్నారు.ప్రభుత్వం సేకరించిన తడిసిన, రంగు మారిన ధాన్యం వన్ 1:4 శాతం ప్రకారం కొనుగోలు చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుండి 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి అనుమతి పొందిందని ఎప్పటి వరకు 9 మెట్రిక్ లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసామని స్పష్టం చేశారు.ఇందులో అయిదు లక్షల మెట్రిక్ టన్నుల బొండాలు ధాన్యం కొనుగోలు కూడా కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుందున్నారు మిల్లర్ల సహకారం లేకుండా రైతులు ఇంత ధాన్యం పండించడం అసంభవం అని తెలిపారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు, కొంతమంది రైతులుతమపై చేస్తున్న ఆరోపణలు మానుకుని తమ కష్టాన్ని గుర్తించాలని వీరభద్రారెడ్డి కోరారు. ఈ సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షుడు నల్లమిల్లి బుల్లి మోహన్ రెడ్డి కోనసీమ రైస్ మిల్లర్ అధ్యక్షుడు పట్టాభిరామయ్య చౌదరి పాల్గొన్నారు.

## నన్నయ వీసీగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య కె.పద్మరాజు

విద్యనందించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో ఎక్కువ అనుబంధ కళాశాలలతో పెద్ద విశ్వవిద్యాలయంగా పేరుపొందిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానన్నారు. ఎటువంటి తారతమ్యాలు లేకుండా సమష్టి కృషితో పని చేస్తేనే ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఎన్నో వనరులు, వసతులు ఉన్నాయని వాటిని ఉపయోగించుకుంటూ విశ్వవిద్యాలయాన్ని ముందుకు తీసుకువెళ్దామన్నారు. విశ్వవిద్యాలయ సిబ్బంది అంతా క్రమశిక్షణతో విశ్వవిద్యాల అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలన్నారు.. విశ్వవిద్యాలయం నుండి బయటకు వెళ్ళే విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సంపాదించుకొని తీసుకువెళ్లాలని అన్నారు. విశ్వవిద్యాలయ సిబ్బందికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తానని, సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేసారు. అనంతరం విశ్వవిద్యాలయ కేంద్ర పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ రూమ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు మరియు అనుబంధ కళాశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.

## కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

నిలబడి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులను దృష్టించుకుని చలువ పందిళ్లు, వేసవి తీవ్రతపై మ్యాట్లు, త్రాగునీరు, ఉచిత అన్న ప్రసాదాల పంపిణీ నిర్వహించారు. ఆత్రేయపురం ఎస్ఐ సిహెచ్ సుధాకర్ ఆధ్వర్యంలో శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. రావులపాలెం ఆర్టీసీ డిపో నుంచి , ఇతర ఆర్టీసీ డిపోల నుంచి వెంకన్న స్వామి ఆలయానికి ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో ఆలయ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్ర సంఘీభావంగా పాదయాత్ర

మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర ఈనెల 15వ తేదీ నాటికి వంద రోజులు పూర్తి చేసుకుంటుందని పాదయాత్రకు మద్దతుగా ఈనెల 15వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు జగ్గంపేట రావులమ్మ తల్లి గుడి వద్ద నుండి గండేపల్లి మండలం తాళ్లూరు జియ్యన్న స్వామి గుడి వరకు నియోజవర్గంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలతో పాదయాత్ర నిర్వహిస్తున్నామని ఆ భగవంతుని ఆశీస్సులతో మా యువనేత లోకేష్ పాదయాత్ర 400 రోజులు 4000 కిలోమీటర్లు దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇన్చార్జిలు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీగా కుడుపూడి ప్రమాణ స్వీకారోత్సవానికి సన్నాహాలు.

**అమలాపురం,మే13 ప్రభాతవార్త అమలాపురం మే 13 :** ఎమ్మెల్సీగా కుడుపూడి సూర్యన్నారాయణరావు ప్రమాణ స్వీకారోత్సవానికి అభిమానులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే ఊరేగింపునకు, స్వాగతానికి విజయవంతం గావడానికి ముందస్తు సమావేశం ఏర్పాటు చేశారు.అమలాపురం పట్టణానికి చెందిన ప్రముఖ వైఎస్ఆర్సిపి నాయకుడు ఇటీవల ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన కుడిపూడి సూర్యనారాయణ రావు ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం 15వ తేదీ సోమవారం జరుగుతుంది.16వ తేదీ మంగళవారం రావులపాలెం ముఖద్వారం నుండి ఊరేగింపుగా కార్యకర్తలు, అభిమానులు ఆత్మీయులు స్వాగతం పలుకుతూ తీసుకురావడానికి ఏర్పాట్లు గురించి ఈ సమావేశంలో చర్చించారు. శనివారం మధ్యాహ్నం అమలాపురం హై స్కూల్ వద్దగల సూర్య నగర్ లోని కమ్యూనిటీ హాల్ లో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు సంసాని బులి నాని అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కుడిపూడి తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్రమణి,మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరాజు,చెల్లు బోయిన శ్రీనివాస్,మట్టపర్తి నాగేంద్ర,కుడుపూడి బాబు వాసంశెట్టి తాతాజీ,చిక్కాల రవిశంకర్,షేక్ అబ్దుల్ ఖాదర్, ఉండ్రు బాబ్జి,సుధా గణపతి తదితరులు పాల్గొన్నారు.



# మండపేట పట్టణం ప్రగతి పథం వైపు పయనిస్తుంది

ఈ సందర్భంగా పట్టణ ప్రముఖుడు వ్యాపారవేత్త బిక్కిన నర్సింగ్ హోమ్ అధినేత బిక్కిన సత్యనారాయణ(చిన్న), వైఎస్సార్సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ, వైస్ చైర్మన్ పిల్లి గనేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కొంతమేర నూతన రోడ్డు వెంబడి నాయకులతో కలిసి నడిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్నారన్నారు. అందులో భాగమే ఇందిరాగాంధీ బైపాస్ రోడ్డు అభివృద్ధి అన్నారు. మండపేట మున్సిపాలిటీలో 30 వార్డుల్లో కూడా అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ ఇబ్బడి ముబ్బడిగా జరుగుతున్నాయన్నారు.

ఇవేమీ ప్రతిపక్ష నాయకుడికి కనిపించడం లేదన్నారు. ఇందిరా గాంధీ బైపాస్ రోడ్డును ఉద్దేశించి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుపై ఆయన చురకలు వేసారు. అభివృద్ధి అంటే ఇది కాదేమోనన్నారు. ఇలాంటి అభివృద్ధి పనులు ఎమ్మెల్యే వేగుళ్ల కనిపించడం లేదేమోనని సెటైర్ వేశారు. పైగా తనకు అప్పగిస్తే ఈ రోడ్డును 9 మీటర్లు రోడ్డు గాను 10 మీటర్లు రోడ్డు గాను వేసి చూపిస్తానని ప్రగల్భాలు పలుకుతున్న ఎమ్మెల్యే వేగుళ్లకు సిగ్గుండాలన్నారు. ఇదే పని గతంలో ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. నాలుగు మీటర్లు వెడల్పున బైపాస్ రోడ్డు వేసి చేతులు దులుపేసుకుంటే తాము దాన్ని మరింత పెంచి 7 మీటర్లు రోడ్డుగా తీర్చిదిద్దామని వివరించారు. పక్కన అవకాశం లేకుండా పిల్ల కాలువ ఉంటే ఎమ్మెల్యే వేగుళ్ల పది మీటర్లు రోడ్డును కాలువలో వేస్తారా అని ఎద్దేవా చేసారు. సొల్లు కబుర్లు చెప్పడం కాదన్నారు. కొన్ని చోట్ల నిధులు కొరత వల్ల పనులు మందకొడిగా జరగడం వాస్తవమే అన్నారు. త్వరలో వాటిని కూడా పూర్తి చేసి ప్రజల అవసరాలు తీర్చుతామని పేర్కొన్నారు. గడప గడపకు కార్యక్రమంలో ప్రజల సమస్యలు అక్కడక్కడా బయట పడుతున్నాయని అవి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రజలను వెళ్ళి కలుస్తుంటే ప్రభుత్వానికి మద్దతుగా అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. గతంలో తాము తప్పు చేశామని ఈ సారి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓట్లు వేసి ఆ తప్పును సరిదిద్దు కుంటామని ప్రజలు చెబుతుంటే ఆనందంగా ఉందన్నారు. సీఎం జగన్ పాలన మళ్లీ మళ్లీ రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని చెప్పారు.

**గడప గడపలో సమస్యల పరిష్కారం..**

కౌన్సిలర్ సీతా మహాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్సీ తోట పాల్గొని ప్రజలనుండి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బైపాస్ రోడ్డు పక్కన వున్న రెండు క్రాస్ రోడ్లకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పిల్లి గనేశ్వరరావు, కౌన్సిలర్లు పోతంశెట్టి ప్రసాద్, పిల్లి శ్రీనివాస్, అమలదాసు లక్ష్మి, శెట్టి కళ్యాణి, మెండు బాపిరాజు, గ్రంథి శ్రీనివాస్, ముమ్మిడివరపు బాపిరాజు, షేక్ అలీఖాన్ బాబా, వైసీపీ నాయకులు అముజూరి శ్రీను, సిరంగు శ్రీనివాస్, నేమాని శ్రీనివాస్ చౌదరి, వల్లూరి రామకృష్ణ, యాండ్ర ప్రభాకరరావు, గెద్దాడ అన్నవరం, మున్సిపల్ ఏఈ కే వీవీ సత్యనారాయణ, డిఈ కాసా సత్యనారాయణ, సచివాలయం అడ్మిన్ రామ కిషోర్, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగరాజు, కార్యదర్శులు, వలంటీర్ దార్ల అయ్యప్ప స్వామి, డ్వాక్రా మహిళలు, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిఎంపి ఆసుపత్రులు తనిఖీ

వచ్చీరాని వైద్యం వల్ల రోగులకు అంతర్గతంగా బ్లీడింగ్ జరిగి ప్లేట్‌లెట్స్ పడిపోయి మృత్యువాత పడుతున్నట్లు కొందరు వైద్యులు వివరిస్తున్నారు. సాధారణంగా రోగిని పరీక్షించిన ఆర్ఎంపీలు మెరుగైన వైద్యం కోసం స్పెషలిస్ట్ డాక్టర్ల వద్దకు తీసుకెళితే.. వెంటనే జ్వరం అదుపులోకి వస్తుందని వారు చెబుతున్నారు. కమీషన్ కక్కుర్తి దీనికి తోడు కొందరు ఆర్ఎంపీలు కమీషన్ కోసం కక్కుర్తిపడి వారు ఒప్పందం కుదుర్చుకున్న ఆస్పత్రులకు రోగులను తరలిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు ప్రైవేటు యాజమాన్యాలు పేషెంట్‌ను తమ ఆస్పత్రికి తీసుకువచ్చిన ఆర్ఎంపీకి 30 నుంచి 50 శాతం కమీషన్ ముట్టజెబుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఇంత జరుగుతున్నా.. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు మూటగట్టుకుంటున్నారు. చూసీచూడనట్లు ఉన్నందుకు అధిక మొత్తంలో ప్రైవేటు యాజమాన్యాలు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు భారీగానే నగదు ముట్టజెబుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంత తెలిసి కూడా... ఇంత దోపిడీ జరుగుతున్నా.. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. కనీసం అప్పుడప్పుడు తనిఖీలు చేపట్టాల్సిన అధికారులు చూసీచూడనట్లు ఉండడంతో ప్రైవేటు యాజమాన్యాలు ఆడిందే ఆట.. పాడిందే పాట అన్న చందంగా తయారైంది.ఈ నేపథ్యంలో పిఎంపి ఆసుపత్రులపై అర్హత లేకున్నా అడ్డగోలు వైద్యం అనే వరుస కథనాలను " ప్రభాత వార్త " పలు కథనాలను పాఠకుల ముందు ఉంచిన సంగతి విధితమే. ఈనేపథ్యంలో పిఎంపీలు నిర్వహిస్తున్న అక్రమ వైద్యంపై వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అయినవిల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి బి మంగాదేవి మండల కేంద్రమైన ముక్తేశ్వరం , అయినవిల్లి గ్రామాలలో పలు పిఎంపి ఆసుపత్రులపై శనివారం తనిఖీలు నిర్వహించారు. రెండు రోజుల క్రితం గ్రామాల్లో అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ఆయా గ్రామాల్లో పిఎంపీల వివరాలను సిద్ధం చేసి తనిఖీలు చేపట్టారు.ఈనేపథ్యంలో వారు కొన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. కాగా ముక్తేశ్వరంలో ఒక పిఎంపీ డాక్టర్ దగ్గర అర్హత లేని రక్త పరీక్షల వివరాలు బయటపడ్డాయి. అలాగే చెలైన్లకు సంబంధించి కొన్ని ఆధారాలను వైద్య సిబ్బంది గుర్తించారు. వీరు తనిఖీ చేసి సేకరించిన వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు సమర్పిస్తామని వైద్యాధికారిని మంగాదేవి ఒక ప్రకటనలో తెలిపారు . ఈమె వెంట డాక్టర్ క్రిస్టోఫర్ హెల్త్ సూపర్వైజర్ పి ప్రసాద్ రావు,సిహెచ్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 64 కోర్టుల పరిధిలో 50 బెంచ్‌లు నిర్వహణ

యూ యూ ప్రసాద్ మాట్లాడుతూ, కక్షి దారులకు సత్వర న్యాయం చేయాలనే లక్ష్యంతో జాతీయ లోక్ అదాలత్ జరిగే రోజున పరిష్కారం కోసం వొచ్చిన చివరి కేసు పరిష్కారం చూపే వరకు ఎంత సేపైనా వేచి చూసి సమన్యాయం కోసం న్యాయ మూర్తులు, న్యాయ వాదులు, ప్రతీ ఒక్కరూ పని చేస్తామన్నారు. రాజీ ద్వారా కేసులు సత్వర పరిష్కారం సాధ్యం అవుతుందని, ఆ దిశలో ఇరు పక్షాలు రాజీ ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు న్యాయ మూర్తులు పేర్కొన్నారు. ఇందువల్ల సమయం, డబ్బు ఆదా అవ్వడం తోపాటు మంచి అనుబంధాలు ఆత్మీయతలు పెరుగుతాయని వారు పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం ద్వారా సత్వర న్యాయం జరిగేలా న్యాయ మూర్తులు, కోర్టులు పనిచేస్తాయని పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల్లో, కక్షి దారుల్లో లోక్ అదాలత్ లపై మరింతగా అవగాహన పెంచి సత్వర న్యాయం కోసం సామాజిక బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. శనివారం నిర్వహించే లోక్ అదాలత్ బెంచ్ కు వొచ్చిన కేసులకు పరిష్కారం చూపి అవార్డ్ వెల్లడించడం జరుగుతుందని పేర్కొన్నారు.

కానీ అందరికి, జాతీయ లోక్ అదాలత్ జరిగే రోజున ఎంత ఆలస్యం అయినా జవాబుదారీతనంతో కేసుల పరిష్కారం చేస్తామని వారు పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీలు , ఇతర సంస్థలు వారితో క్షుణ్ణంగా నెల రోజులుగా వారి పరిధిలో క్లైమ్స్ పరిశీలన చేసి చక్కటి పరిష్కారం చూపడం జరుగుందన్నారు. కేసులు పరిష్కారం కోసం అవసరమైన డాక్టర్ ధృవ పత్రాలు జారీకై వైద్య అధికారులు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. నిబద్ధత కలిగిన విధానంలో కేసులు పరిష్కారం కోసం తూర్పు గోదావరి జిల్లాలో 4 నూతన జిల్లాల (కాకినాడ, బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లా) పరిధిలో 43 బెంచ్ లలో లోక్ అదాలత్ నిర్వహించామని పేర్కొన్నారు. ఫాక్సో, మర్డర్ వంటి కేసులు తప్ప, రాజీ ద్వారా పరిష్కారం అయ్యే అవకాశం ఉన్న కేసులకు పరిష్కారం చూపుతామని, రాజీ పడదగిన వాటికి అవార్డ్ జారీ చేస్తే ఆ తీర్పు లకు తిరుగు ఉండదన్నారు. ఉదాహరణ చెక్కు బౌన్స్ కేసులో జైలు శిక్ష, జరిమానా, పరిహారం పై జాతీయ లోక్ అధాలత్ అవార్డ్ జారీ చేయ్యావచ్చునని అన్నారు. పైన పేర్కొన్న వాటిని ఈ కోర్టు ద్వారా విచారణ ,అప్పీల్ లో ఉన్న కేసు లకు సంబంధించిన రాజీ పడితే, యదార్థం లోకి వెళ్ళ గలిగితే అన్ని తగాదాలకు పరిష్కారం సాధ్యం అవుతుందన్నారు. జిల్లాలో కేసులు పరిష్కారం కోసం ఇన్సూరెన్స్ కంపెనీ లు, పోలీస్, ప్రభుత్వ రంగ సంస్థల, బ్యాంకుల సహకారంతో జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ ను చక్కగా నిర్వహించడం సాధ్యం అయిందని వారు పేర్కొన్నారు. జిల్లాలోని 64 కోర్టు లలో ఏర్పాటు చేసిన బెంచ్ ల ద్వారా 7,531 పైగా కేసులు (రాత్రి 7.30 వరకు) తూర్పు గోదావరి జిల్లా లో జాతీయ లోక్ అధాలత్ ద్వారా పరిష్కారం చేశారు.

రాజమహేంద్రవరం లో జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో ఎస్టీ ఎస్సీ మరియు పదవ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి ఎం.నాగేశ్వరరావు, 8 వ అదనపు జిల్లా జడ్జి పి ఆర్ రాజీవ్, ఫ్యామిలీ కోర్టు 9 వ అదనపు జిల్లాలో జడ్జి ఎమ్.మాధురి, సీనియర్ జిల్లా జడ్జి మరియు డి ఎల్ ఎస్ ఏ కార్యదర్శి కె.ప్రత్యూష కుమారి , ఇతర న్యాయ మూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాది జియువిబి రాజు, పలువురు న్యాయవాదులు , రవాణా శాఖ అధికారులు, డాక్టర్లు, ఇన్సూరెన్స్, టెలికాం కంపెనీ ప్రతినిధులు, కక్షి దారులు తదితరులు పాల్గొన్నారు.

# భానుడు వదిలిన బాణం వడదెబ్బ

## రక్షణ లేకుండా బయటకు వెళ్లవద్దు : డాక్టర్ మంగాదేవి

**అయినవిల్లి, మే 13 ( ప్రభాత వార్త ) :** ఎండలు రోజురోజుకీ పెరుగుతున్న క్రమంలో బయటకు వెళ్లేటప్పుడు ఎలాంటి రక్షణ లేకుండా వెళ్లవద్దని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఆహారం విషయంలోనూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.సాధారణ స్థాయి కంటే ఎక్కువ ఎండలు ఉన్నప్పుడు రక్షణ లేకుండా తిరిగితే వడదెబ్బ బారిన పడే ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువ ఎండలో తిరిగి వడదెబ్బ తగిలితే శరీరంలో నియంత్రణ వ్యవస్థ దెబ్బతింటుందని, దాని వల్ల శరీర ఉష్ణోగ్రత విపరీతంగా పెరిగి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. అది కొన్నిసార్లు ప్రాణాపాయంగా మారే ప్రమాదం ఉందని వైద్యులు చెప్పున్నారు.చిన్నపిల్లలు ముఖ్యంగా ఐదేళ్ల లోపు వయసున్న పిల్లలు, 60 ఏళ్ల పైబడిన వారు, గర్భిణులు ఎండకాలంలో వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఎక్కువని అయినవిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి మంగాదేవి " ప్రభాత వార్త"తో చెప్పారు."ఎక్కువగా శరీరక శ్రమ చేసే కూలీలు, క్రీడాకారులు అలాగే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు, వ్యాయమాలు ఎక్కువగా చేసేవారు తగినంత నీరు తాగుతూ ఉండాలని తెలిపారు. లేదంటే కిడ్నీలు, లివర్ దెబ్బతినే ప్రమాదం ఉంది. నీటిని అధికంగా తీసుకోవడంతో పాటు తేలికపాటి ఆహారం తీసుకోవాలని సూచించారు. ఎండల్లో ఎక్కువగా తిరగక్కుండా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదు" అని డాక్టర్ మంగాదేవి చెప్పారు.తల్లిపాలు తాగే పసిపిల్లలకు ఇబ్బంది ఉండదు. కానీ వారి శరీరం వేడిగా మారితే మాత్రం ఎండిన ఖర్జూరాలు రాత్రి పూట నీటిలో నానబెట్టి, ఉదయం ఆ నీటిని తాగిస్తే మంచిదని తెలిపారు. వేసవిలో గర్భిణులు వీలైనంత నీరు తాగాలని తెలిపారు. లేకపోతే మూత్ర సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు.వేసవిలో పిల్లల శరీరం వేడిగా ఉంటే అది జ్వరం అనుకోకూడదని తెలిపారు.



అలాంటప్పుడు తలమీద, పొట్టమీద తడిగుడ్డ వేస్తే క్రమంగా వేడి తగ్గుతుందన్నారు. వేసవి సెలవులు కాబట్టి పిల్లలు ఆటలాడేందుకు ఎండల్లో బయటకు వెళ్తారు. వాళ్లని ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు బయటకు వెళ్లకుండా నిలువరించాలన్నారు.వడదెబ్బ తగిలినా, ఎక్కువగా ఎండలో తిరిగినా శరీరంలో మార్పులు వస్తాయని ఆమె చెప్పారు. ఆ పరిస్థితుల్లో శరీరంలో చాలా మార్పులు సంభవిస్తాయని, వాటిని గుర్తించి చికిత్స అందిచకపోతే ప్రాణాపాయం ఉంటుందని వైద్యాధికారి చెప్పారు. వడదెబ్బకు గురైనప్పుడు....నాడీ వేగంగా కొట్టుకుంటూ శరీరం నుంచి చెమట రావడం నిలిచిపోతుందని పేర్కొన్నారు.చర్మం పొడిబారిపోతుంది. ఇది శరీరంలో నీరు లేదని చెప్పుందని తెలిపారు.మెదడు సరిగా పని చేయదని, వెంటనే చికిత్స అందించకపోతే ఒక్కోసారి కోమాలోకి వెళ్లిపోయే ప్రమాదం కూడా ఉంటుందన్నారు.వడదెబ్బ తగిలిన కొందరిలో కొన్ని నిమిషాల్లోనే ఈవన్ని జరిగే ప్రమాదం ఉందని తెలిపారు.మిగతా అన్ని జబ్బులను నయం చేసుకోడానికి కొంత వ్యవధి ఉంటుంది. కానీ వడదెబ్బ విషయంలో ప్రాణాపాయం జరగడమన్నది ఒక్కోసారి కొన్ని క్షణాలు, కొన్ని నిమిషాల్లో జరిగిపోవచ్చన్నారు.సాధారణంగా ఎండల్లో తిరిగితేనే హీట్ వేవ్ అంటే వడదెబ్బ తగులుతుందని అనుకుంటాం. కానీ ఎండల్లో తిరగకుండా, ఇంట్లో ఉన్నా కూడా హీట్ వేవ్ తగులుతుందని డాక్టర్ మంగాదేవి చెప్పారు. "దీర్ఘకాలిక వ్యాధులైన డయాబెటిస్, బీపీ వంటివి ఉన్న వారికి నీడలో కూడా వడదెబ్బ తగులుతుంది. వాళ్లు నీడలో, ఇంట్లో ఉన్నా కూడా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులున్న వారి శరీరంలో ఎలక్ట్రోలైట్ అసమతుల్యత ఏర్పడుతుంది. అందుకే వీరు నీరు మాత్రమే కాకుండా ఉప్పు, ఎలక్ట్రోలైట్స్ ఉండే ద్రవాలు సమపాలల్లో తీసుకోకపోతే వాళ్లకు చాలా సమస్యలు వస్తాయి. అందుకని కొబ్బరి నీళ్లు, మజ్జిగ తరుచూ తాగుతుండాలి. ఎలక్ట్రోలైట్ అసమతుల్యత ఉన్నవారు ఎండలో తిరగకపోయినా...వాళ్లకు తెలియకుండానే సొమ్మసిల్లి పడిపోతారని, ఆ సమయంలో 105 లేదా 106 డిగ్రీల సెల్సియస్ జ్వరం వస్తుందని తెలిపారు. దీనినే హైపర్ పైరెక్సీయ అని అంటారన్నారు. అలాంటి సమయాల్లో చల్లటి గుడ్డతో వళ్లంతా తుడిచి, నీరు అందించాలి. నీళ్లు తాగలేని పరిస్థితుల్లో ఉంటే వెంటనే ఆసుపత్రికి తీసుకుని వెళ్లి ఫ్లూయిడ్స్ ఎక్కించాలి" అని డాక్టర్ మంగాదేవి వివరించారు.ఎండ, వడదెబ్బ నుంచి కాపాడుకునేందుకు డాక్టర్ మంగాదేవి మరికొన్ని సూచనలు చేశారు....ఎండకాలంలో వదులుగా ఉండే దుస్తులే ధరించాలని , ఎండలో బయటకు వెళ్లేటప్పుడు కళ్లకు కూలింగ్ గ్లాసెస్, తలకు క్యాప్, ముఖానికి స్కార్ఫ్ పెట్టుకోవాలని , తరచూ నీళ్లు తాగుతుండాలని ,మసాలాలు ఉండే పదార్థాలు, నూనె ఎక్కువగా ఉండే పదార్థాలు తినకూడ ఉంటే మంచిందని తెలిపారు.అంతేకాకుండా పళ్ల రసాలు తాగుతూ ఉండాలని , ప్రధానంగా శరీరం లవణాలను కోల్పోకుండా కాస్త ఉప్పు వేసిన ద్రవపదార్థాలు తీసుకోవాలని సూచించారు.

వేసవిలో కూల్ డ్రింక్స్ కాకుండా కొబ్బరి బొండం, మజ్జిగ వంటివి తీసుకోవడం మంచిదని తెలిపారు.

శరీరంలో నీరు తక్కువగా ఉండకుండా ఎప్పటికప్పుడు నీటిని తాగుతూ ఉండాలని , ఎప్పుడైతే శరీరంలో తగినంత నీరు లేదో రక్తం సాంద్రత పెరుగుతుందని చెప్పారు. ఇది క్రమంగా రక్త ప్రసరణకు ఇబ్బంది కలిగించే క్లాట్స్ (అడ్డంకి) తయారయ్యేందుకు దోహదపడుతుందని హెచ్చరించారు. రక్తంలో క్లాట్స్ తయారైతే...అది మెల్లగా కిడ్నీలు, రక్త నాళాలపై ప్రభావం చూపుతూ కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులకు దారి తీస్తుందని పేర్కొన్నారు. అలాగే మూత్ర సంబంధిత వ్యాధులు వస్తాయని , అందుకే శరీరంలో నీటి పరిమాణాన్ని తగ్గకుండా చూసుకోవాలని డాక్టర్ మంగాదేవి మరోసారి హెచ్చరించారు.పిల్లలకు వేసవి సెలవులు ఇవ్వడంతో చాలా మంది సొంత ఊర్లకి, టూర్లకి బయలు దేరుతారు. దురదృష్టవశాత్తు హీట్ వేవ్ కండిషన్స్ ఉండే ఏప్రిల్, మే, జూన్ నెలల్లోనే సాధారణంగా ఈ టూర్లను ఎక్కువగా ప్లాన్ చేస్తారు. ఈ సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఆమే తెలిపారు."వేసవిలో ప్రయాణాలు చేసే వారు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తమతో పాటు కావలసినంత నీరు ఉండేటట్లు చూసుకోవాలి. ఒక వేళ నీటిని తీసుకుని వెళ్లడం మర్చిపోయినా, తీసుకెళ్లిన నీరు అయిపోయినా వెంటనే ఓఆర్ఎస్, ఎలక్ట్రాల్ పౌడర్ వంటివి కొనుక్కోవాలని సూచించారు. ప్రయాణాల్లో కచ్చితంగా కొబ్బరి బొండాలు తీసుకుంటే మంచిదన్నారు. ఎందుకంటే వీటిలో లవణాలు లభ్యమవుతాయన్నారు. మసాలా ఉండే ఆహారపదార్థాల జోలికి ప్రయాణాల్లో వెళ్లకపోవడమే మంచింది" అని డాక్టర్ మంగాదేవి " ప్రభాత వార్త " తో చెప్పారు.

### ట్రస్ట్ ఆస్పత్రిలో ఘనంగా

## అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

**కాకినాడ బ్యూరో మే 13 ప్రభాతవార్త** : కాకినాడ ట్రస్ట్ ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు . శుక్రవారం ట్రస్ట్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వై. కళ్యాణ చక్రవర్తి అధ్యక్షతన, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సిరపరపు రామకృష్ణ, నర్సింగ్ సూపరింటెండెంట్ మహాలక్ష్మి సమక్షంలో ముందుగా కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ఏడాది మన నర్సులే, మన భవిష్యత్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సంకల్పించిందన్నారు. కోవిడ్ క్లిష్ట సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి వైద్యులతో సమానంగా వైద్య సేవల్లో పాల్గొని ఎంతో మంది ప్రాణాలు కాపాడటంలో ముందంజలో ఉన్నారన్నారు. అలాగే ప్రాణాంతక వ్యాధులకు అత్యవసర సేవలను అందించడంలో నర్సులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని , డాక్టర్లు చేసే అన్ని వైద్య సేవలు పై నర్సులపాత్ర అతి ముఖ్యమైనదని ఆయన కొనియాడారు. నర్సులు అందిస్తున్న వైద్య సేవల వల్లే ట్రస్ట్ ఆసుపత్రి బ్రాండ్ ప్రజల్లో కి వెళ్లిందని పేర్కొన్నారు. ట్రస్ట్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శెనాయ్, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ నిషాంత్, డాక్టర్ స్వాతి, డాక్టర్ గణేష్, డాక్టర్ సందీప్, డాక్టర్ దేవి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి సానా నాగేశ్వర రావు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## లోక్ అదాలత్ లో పలు కేసులు పరిష్కారం

**- వర్చువల్ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి**

**ఆలమూరు, మే 13 (ప్రభాతవార్త)** : కొన్ని కేసుల్లో రాజీ పడదలచిన కక్షిదారులు నేరుగా కేసుల వివరాలను సమర్పించుకుని వర్చువల్ విధానంలో లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చునని, పలు కారణాలతో కోర్టుకు రాలేని వారు కూడా ఈ విధానం ద్వారా రాజీ పడవచ్చునని జూనియర్ సివిల్ జడ్జ్ దీపా దైవకృప తెలిపారు. జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో శనివారం లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీపడేందుకు సిద్ధంగాఉన్న 1527 వివిధ కేసులను పరిష్కరించినట్లు తెలిపారు, దీని ద్వారా అపరాధ రుసుముగా 31,69,980 రూపాయలు ఆదాయం చేకూరినట్లు తెలిపారు.



## 104 సిబ్బంది హామీలను నెరవేర్చాలి

**సఖినేటిపల్లి,మే13,ప్రభాత వార్త** : రాష్ట్ర సీఐటీయూ పిలుపుమేరకు ఉద్యోగుల యొక్క సమస్యలను పరిష్కరించాలని,ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సఖినేటిపల్లి పి హెచ్ సి వద్ద 104 సిబ్బంది నిరసన తెలిపారు. జర 104 డి ఈ ఓ మౌనిక,పైలట్ విజయ్ ఈ నిరసనలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి 2019 లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని,104 వాహన సేవాలను గతంలో మాదిరి రాష్ట్ర ప్రభుత్వంమే నిర్వహించాలని, ప్రతి నెల సక్రమంగా వేతనాలు చెలించాలని, బకాయి వేతనాలు తక్షణమే విడుదల చేయాలని,104 సిబ్బందిని కాంట్రాక్టు లో నేరుగా కలపాలని వారు డిమాండ్ చేశారు.




## పాదయాత్రకు మద్దతు

కాట్రేనికోన మే13(ప్రభాతవార్త)తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మన రాష్ట్ర భవష్యత్తు కోసం చేపట్టిన యువగళం పాదయాత్ర మే15 సోమవారం నాటికి దిగ్విజయంగా 100 రోజులు పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంగా 175 నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పాద యాత్ర చేపట్ట నున్నట్లు మండల ఎస్సీ సెల్ అద్యక్షుడుజొన్నాడరాజారావు పిలుపునిచ్చారు. ముమ్మిడివరం లో సోమ వారం ఉదయం 8గంటలకు, కాశీ వారి తూము దగ్గర నుండి చెయ్యేరు గున్నేపల్లి వరకు పాద యాత్ర జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున ఎస్సీ సెల్ నాయకులు, కార్య కర్తలు, టిడిపి నాయకులు, తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొనీ ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



### సిబిఎస్ఈ ఫలితాల్లో

## సత్తా చాటిన షిరిడి సాయి విద్యార్థులు

**ఆలమూరు, మే 13 ( ప్రభాతవార్త)** : కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన సిబిఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో ఆలమూరు మండలం చెముడులంక శ్రీ షిరిడి సాయి పాఠశాల విద్యార్థులు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు విద్యాసంస్థ చైర్మన్ టి. ఉమారాణి తెలిపారు. మోతుకూరి ఉదయ్ కిరణ్ 500 మార్కులకు 469 మార్కులు సాధించగా పేరాబత్తుల నవీన్ కుమార్ 464 ,మద్దిరెడ్డి సాయి, తాడాల చక్రవర్తి లు 463 మార్కులు చొప్పున సాధించారు. మొత్తం 40 మంది విద్యార్థులు ఈ సిబిఎస్ఈ పరీక్షలకు హాజరు కాగా అందులో ఏకంగా 22 మందికి తొంభై శాతం పైగా మార్కులు సాధించినట్లు ఉమారాణి తెలిపారు. 36 మంది విద్యార్థులు ఎనభై శాతం పైగా మార్కులతో డిస్టెంక్షన్ లో ఉత్తీర్ణులు అయ్యారన్నారు.



## ఘనంగా అయ్యప్పస్వామి వార్షికోత్సవ వేడకులు

**అమలాపురం రూరల్, మే13, (ప్రభాతవార్త)**: అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లి బైపాస్ రోడ్డులో వేంచేసియున్న శ్రీ కోసీమ మహశాస్త్రా అయ్యప్పస్వామి ఆలయ 16వ వార్షికోత్సవ వేడకులు శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి నటరాజ్ గురుస్వామి ఆధ్వర్యంలో లక్ష్మిగణపతి, సుబ్రహ్మణ్య, అయ్యప్ప, దుర్గా నవగ్రహ హెూమాలు, పంచామృత అభిషేకాలు, విశేష పూజలు చేశారు. ముమ్మడివరంకు చెందిన కృష్ణరాజు భనజ బృందంచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులను సత్కరించారు. అనంతరం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి నటరాజ్ గురుస్వామి మాట్లాడారు.



హరిహర పుత్రుడిగా అయ్యప్ప స్వామి పందళ రాజ కుమారునిగా అవతరించి విశ్వవ్యాప్తంగా కొలిచే అద్భుత దైవమన్నారు. సహన, సౌశీల్యాలే కాకుండా ధైర్య సాహసాల పరాక్రమవంతునిగా సందర్భాన్ని బట్టి సమాజం కొరకు పాటుపడిన స్వామివారి చరిత్ర విజయ రహస్యాన్ని మానవాళికి అందించారన్నారు. పూర్వజన్మసుకృతం వల్లే అయ్యప్ప దీక్ష అనుగ్రహింపబడుతుందని వివరించారు. ఆనంతరం జరిగిన అన్నసమాధానలో వేలాది మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆలయ నిర్మాత మోరం దొరబాబు,ఆలయ కమిటీ సభ్యులు వాసన పుల్లయ్య నాయుడు, రామాయణం వెంకటేశ్వరరావు,నల్లా చిట్టిబాబు, బండారు గంగాధరం తదితరులు పాల్గొన్నారు.

### భారత్ జోడోయాత్ర సత్ఫలితాలనిస్తోంది.. అంబాజీపేటలో

## సంబరాలు జరుపుకొన్న కాంగ్రెస్ నాయకులు

**అంబాజీపేట, మే 13, ప్రభాతవార్త** : కాంగ్రెస్ పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత జోడోయాత్ర సత్ఫలితాలనిస్తోందని, దక్షిణాదిన కర్ణాటకలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయ డంఖా మ్రోగించిన కాంగ్రెస్ పార్టీ గెలుపు యాత్రను ప్రారంభించిందని మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం వెలువడిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక నాలుగు రోడ్ల సెంటర్లో బాణాసంచాను పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పి.గన్నవరం నియోజవర్గ ఇన్చార్జి ములపర్తి మోహన్ రావు, పిసిసి సభ్యులు మాచవరపు శివన్నారాయణలు మాట్లాడుతూ కర్ణాటకలో హంగ్ ప్రభుత్వం ఏర్పాటుకానుందన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ అఖండ మెజారిటీ సాధించడంతో బిజెపి ఖంగుతిందన్నారు. ఇవే ఫలితాలు రానున్న రాష్ట్ర, కేంద్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని



ఆశాభావం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ కార్పొరేట్ పాలనకు కన్నడిగులు మంచి గుణపాఠం చెప్పారని, దేశం నలుమూలల బిజెపికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నెల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆదుర్తి నారాయణమూర్తి, ఎండి ఇస్మాయిల్, పులిదిండి బాలయోగి, నేలపూడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు వంద రోజులు పూర్తి



**అంబాజీపేట,మే 13, ప్రభాతవార్త** : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకుందని రాష్ట్ర నిర్వాహక కార్యదర్శిలు నామన రాంబాబు, డొక్కా నాథ్ బాబులు తెలిపారు. స్థానిక వెంకటరాజు ఆయిల్ మిల్ ఆవరణలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దంతులూరి శ్రీను రాజు అధ్యక్షతన మండల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు 175 నియోజకవర్గాలలో పాదయాత్ర చేపట్టాలని పిలుపునిచ్చిందన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 15న అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు నుండి అంబాజీపేట వరకు ఆరు కిలోమీటర్లు పొడవునా పాదయాత్ర చేపట్టనున్నమన్నారు. అమలాపురం పార్లమెంటు ఇన్చార్జి గంటి హరీష్ మాధుర్ పాల్గొని ఆ కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు, అభిమానులు, అనుబంధ సంస్థల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని రాంబాబు, నాథ్ బాబులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పబ్బినీడి రాంబాబు, పుల్లేటికుర్రు సర్పంచి జల్లి బాలరాజు,దాసరి వీర వెంకట సత్యనారాయణ, గణపతి వీర రాఘవులు, బొంతు పెదబాబు, రవణం రాము, నాగాబత్తుల వెంకట సుబ్బారావు,పెదపూడి శ్రీనివాసరావు, తిరుమునాదం హనుమంతరావు, దొమ్మేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడులో కాంగ్రెస్ పార్టీ సంబరాలు

**ప్రత్తిపాడు మే 13 ప్రభాతవార్త** : కర్ణాటకలో జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా శనివారం ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి 136 సీట్లు సొంతం చేసుకున్న నేపథ్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా జరిగాయి. కేంద్ర మాజీమంత్రి ఎంఎం పల్లంరాజు ఆదేశాలు మేరకు ప్రతిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉమ్మడి వెంకట్రావు ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణసంచా కార్యక్రమాన్ని నిర్వహించి కార్యకర్తలకు ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ గెలుపు ప్రారంభం మాత్రమే భారతీయ జనతా పార్టీకి మరింత బుద్ధి చెప్పడానికి మిగతా రాష్ట్రాలు కూడా ఉన్నాయి అని త్వరలో జరగబోయే ఎన్నికల్లో కూడా అన్ని రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయ డంక మోగించడం ఖాయమని ఉమ్మడి వెంకట్రావు ధీమా వ్యక్తం చేశారు. ప్రజా తీర్పును ఏ ఒక్కరు అడ్డుకోలేరని కాంగ్రెస్ పార్టీ చేసిన పరిపాలన విధివిధానాల్లో ప్రజలు మర్చిపోలేదని బిజెపి నేతలలో ఆగడాలు అరికట్టడానికి కాంగ్రెస్ పార్టీ సరైన గుణపాఠం చెప్తుందని వారు అన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం





పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ధర్నాలకోట శ్రీను, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మొయ్యేటి సూర్యప్రకాశరావు, బీసీ సెల్ అధ్యక్షులు కొల్లు వీర గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు కొప్పన కోటేశ్వరరావు, దాసరి సత్తిబాబు,కందిముల్ల శామ్యూలు తదితరులు పాల్గొన్నారు.

### కోడి కత్తి శ్రీనివాసరావుకు బెయిల్ మంజూరు

## చేయకపోవడం దారుణం

### మాజీ ఎంపీ హర్ష కుమార్

**ముమ్మిడివరం మే 13 ప్రభాతవార్త** : కోడి కత్తి కేసులో జనిపెల్ల శ్రీనివాసరావుకు బెయిల్ ఇవ్వకపోవడం అన్యాయమని మాజీ ఎంపీ జీవి హర్ష కుమార్ పేర్కొన్నారు. శ్రీనివాసరావు స్వగ్రామమైన తానేలంకకు హర్ష కుమార్ శనివారం వెళ్లి శ్రీనివాసరావు తల్లి సావిత్రి తండ్రి తాతారావు సోదరుడు సుబ్బరాజులను ఆయన పరామర్శించారు .కోడి కత్తి కేసులో శ్రీనివాసరావు ఐదు సంవత్సరాలుగా రాజమండ్రి సెంటర్ జైల్లో మగ్గిపోతున్నాడు అన్నారు. ఎన్ఐఏ కూడా ఆ కేసులో కుట్ర కోణం లేదని తెలిసినా బెయిల్ ఇవ్వకపోవడం దారుణం అన్నారు. చేతికి అంది వచ్చిన కొడుకును జైలులో నాలుగు గోడల మధ్య బంధించి ముసలి తల్లిదండ్రులకు తీరని వ్యధ ఎన్నాళ్లు అని జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శ్రీనివాసరావుకు జగన్ పై ఉన్న అభిమానంతో ఆయన అధికారంలోకి



రావాలని సానుభూతి వస్తుందని ఈ ఘటనకు పాల్పడి నట్టు తెలుస్తుంది. అన్నారు మర్డర్ కేసులో 40,50 రోజుల్లో బెయిల్ వస్తుందని శ్రీనివాసరావును ఐదేళ్లైన జైల్లో ఉంచడం అన్యాయం అన్నారు .ఎస్సీలపై జరుగుతున్న దాడులు హత్యలకు నిరసన తెలపడానికి త్వరలోనే తాను ఒక కార్యక్రమం చేపడుతున్నట్లు హర్ష కుమార్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ హర్షం

**ముమ్మిడివరం మే 13 ప్రభాతవార్త ఫ** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవడం పట్ల ముమ్మిడివరం కాంగ్రెస్ పార్టీ సమావేశం హర్షం వ్యక్తం చేసింది. ముమ్మిడివరంలో మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమయ్యే సీట్లు సాధించడం తమ పార్టీకి శుభ పరిణామం అని భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో కూడా మెజార్టీ స్థానాల్లో విజయం సాధించి దేశంలో అధికారం చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పాదయాత్ర తమ పార్టీ కి గెలుపు చేకూర్చిందన్నారు ప్రజలు ప్రస్తుత బిజెపి పాలనపై పూర్తిగా విసుగు చెంది ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెనుమత్స జగ్గప్పరాజు పి ఉదయభాస్కర వర్మ వడ్డీ నాగేశ్వరరావు ముసిని శివప్రసాద్ అచ్యుతరామయ్య వీ నరసింహారాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.



### అనారోగ్యంతో ఉన్నవారికి

## ఆర్థిక సహాయం

**యు.కొత్తపల్లి, మే 13 (ప్రభాతవార్త)**: మండలంలోని మూలపేట గ్రామంలో అనారోగ్యంగా ఉన్న పలువురికి మండల కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కోనాడ అన్నవరానికి రూ. 10వేలు, ముత్తు శివ, మేరుగు నల్లయ్య లకు రూ.5 వేలు చొప్పున అందజేశారు. కార్యక్రమంలో మత్స్యకార నాయకుడు కంబాల లక్ష్మణ్, అడ్డా త్రిమూర్తులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ సంబరాలు



**అమలాపురం,మే13,ప్రభాతవార్త** : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో అమలాపురం పట్టణంలో సంబరాలు అంబరాన్నంటాయి. కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 137 సీట్లు సాధించి విజయ దుందుభి మోగించడంతో అమలాపురం పట్టణం గడియార స్తంభం సెంటర్లో పట్టణ అధ్యక్షులు ఒంటెద్దు బాబి,ఇంచార్జ్ అయితాబత్తుల సుభాషిని ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుడుపూడి శ్రీను,యార్లగడ్డ రవీంద్ర,రాజేంద్ర బాబు,ధోనిపాటి విజయలక్ష్మి,దామిశెట్టి జయ, నిమ్మకాయల ప్రసాద్, సుగ్గ ప్రసాద్,తోపెల్ల సుబ్రహ్మణ్యం,పేరి శర్మ,జోగి అర్జున్ రావు,కటోజు శ్రీను,అడపా మాచరావు,,వస్కా బాబు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారులతో ఛిద్రమైన సిమెంటు రోడ్డు

### పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్న అధికారులు

**యానాం మే 13,ప్రభాత వార్త**: యానాం నియోజకవర్గం యానాంలో పలు ప్రభుత్వ కట్టడాలను అక్రమార్కులు ఛిద్రం చేస్తున్నప్పటికి స్థానిక అధికారులు పట్టన్నట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. స్థానిక పాత స్ట్రాబోర్డు అట్టల ఫ్యాక్టరీ నుంచి భీమన్నగర్కు వెళ్లే రహదారిలో గతంలో వంద మీటర్ల మేర మున్సిపాలిటీ నిధులు లక్షలాది రూపాయిలతో భారీ ప్రహారీ గోడను నిర్మాణం చేశారు. అయితే ఇటీవలి ఆ పాత అట్టల ఫ్యాక్టరీ స్థలాన్ని ఒక వ్యక్తి కొనుగోలు చేసుకుని అక్కడ గృహనిర్మాణాలకు లేఅవుట్లను వేశారు. ఈ నేపథ్యంలో అడ్డుగా ఉందని మున్సిపాలిటీ ప్రహారీగోడను నేలమట్టం చేశారు. దీనిపై స్థానికులు అధికారులుకు పిర్యాదు చేసినప్పటికి ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని పలువురు ఆరోపించారు. ఇదిలావుండగా శనివారం లక్షలాది రూపాయిలతో నిర్మాణం చేసిన సిమెంట్ రహదారిని సైతం భారీ ప్రోక్లయిన్తో ఛిద్రం చేశారు. స్థానికులు ఈ ఘటనపై గవర్నర్ తమిళసై కు ఫిర్యాదు. చేసినట్లు తెలిపారు. గోడ కూల్చివేత, రహదారి ఛిద్రంపై సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై కొత్తగా వచ్చిన మున్సిపల్ కమీషనర్ గోయల్ స్పందించాలని కోరారు.



వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

SITUATION VACANT

★ WE FUSION GROUP OF COMPANIES Are Recruiting Sales And Marketing Officer For Location Rajahmundry. Walk in Interviews On 17th of May.Venue-Padmashala Hotel,shyamala Centre, Opposite The Jetty Grand.Timings-11:00 to 3:00.Contact No-9390500927 Email Id-fbmvizagsales@gmail.com.

(Ro.No. 5793)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## మాతృదేవోభవ..

అమ్మ అనే పిలుపులో ఉన్న మాధుర్యం
తరతరాల మానవ చరిత్రకు మొదటి సోపానం
జన్మనిచ్చి తల్లి ఆశీస్సులు
కన్నబిడ్డలకు శ్రీరామ రక్షలు..
మొదటి పిలుపు మానవ సంబంధాలకు
అసమాన శక్తిని పెంచే అమృత ఫలం..
ఆప్యాతానురాలకు మూల మంత్రం
అమ్మ అనే పదమే..
అవనిపై అనురాగమూర్తి
సృష్టి ఉన్నంత వరకు మనకు స్ఫూర్తి
మన ఎదుగుదలకు నిరంతరాయంగా
తన శ్రమనే పెట్టుబడి పెట్టి తాను మాత్రం
పస్తులుంటూ మనకు తిండి పెట్టే
వాత్సల్యమూర్తి అమ్మ..
అమ్మ అనే పదం లేనిదే
ఈ సృష్టికి అర్థమే లేదు.
ఆమె అమృత క్షీరధారలు గ్రోలని
అశువులే లేవు..
తన ప్రేమను ఆస్వాదించని శిశువులు లేరు



అందుకే అమ్మంటే అమృతం
ఆమెను గౌరవించాలి అనునిత్యం..
ఆమె మాతృత్వాన్ని పూజించాలి.
ఆమె అనురాగాన్ని ఆస్వాదించాలి..
ధరణిపై మానవ చరిత్ర పుటల్లో
చెరగని తరగని సువర్ణ సంతకం అమ్మ..
ఆమె హృదయ కోవెలలో
విరిసిన పుష్పాలు మనమే
కంటతడి రానీయక కంటిపాపలా
కాపాడే బాధ్యత మనది
అదే తరతరాలకు ఆరసత్వ సువర్ణ నిధి..

- రేపాక రఘునందన్

# 'అమ్మే ఈ జగతికి మూలం'



**ఎవరు రాయగలరు అమ్మ అనే మాటకన్నా కమ్మని కావ్యం/ ఎవరు పాడలరు అమ్మ అనురాగం కన్నా తీయని రాగం/ అమ్మేగా తొలిపలుకు నేర్చుకున్న భాషకి/అమ్మేగా ఆది స్వరం కాలమనే పాటకి' అన్నారు ఓసివి మహాకవిగారు నిజమే కదండీ అమ్మ అనే పదం గురించ ఇఎంత వర్ణించినా ఇంకా ఏదో మిగిలే ఉంటుంది.**

ఇంకా గొప్పగా చెప్పాలంటే అమ్మ భాషకు అందని భావం. ఎన్ని జన్మలైనా తీర్చుకోలేని రుణం. కనిపించే దైవం అమ్మ. అందుకే అందమైన ప్రేమ అమ్మ. అలుపెరగని ఓర్పు అమ్మ, అంతులేని అనురాగం అమ్మ, అరుదైన కావ్యం అమ్మ, అద్భుతమైన స్నేహం అమ్మ, అరుదైనా కావ్యం అమ్మ, అద్భుతమైన స్నేహం అమ్మ, అలుపెరగని ఓర్పు అమ్మ, అంతులేని అనురాగం అమ్మ, అరుదైన కావ్యం అమ్మ, అద్భుతమైన స్నేహం అమ్మ, అరుదైన ప్రాణం అమ్మ. ఇంకా చెప్పాలి అంటే పదాలు తెలియని ప్రేమకు అమృత వాక్యం. ఓ అందమైన అనుభమైన అనుభూతి, ఓ అనుబంధం, ఓ అప్యాయత, ఓ ఆత్మీయత.. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ ప్రపంచంలోనే అందమైన అద్భుతమైన పదాలన్ని అమ్మకే సొంతం. మాతృదినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలు వివిధ తేదీల్లో జరుపుకుంటారు. ఎక్కువగా మార్చిలో కానీ మే నెలలో కానీ జరుపుకుంటారు. మనదేశంలో మాత్రం మే నెల రెండవ ఆదివారం రోజున జరుపుకుంటాము. అమ్మకు నలభై దేశాలకు పైగా అనుసరిస్తున్నాయి. ఈ వేడుకలని కుటుంబ సభ్యులందరు కలిసి జరుపుకుంటూ అమ్మకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ పూజించుకునే గొప్ప సందర్భం. ఇలా జరుపుకునే పండుగలు ఎన్నో ఉన్నాయి. వాటిలో మాతృదినోత్సవానికి అగ్ర తాంబూలం ఇచ్చారనే చెప్పాలి. ప్రపంచంలో ఏ దేశంలోనైనా, ఏ ప్రాంతంలోనైనా, సంస్కృతులు, ఆచార వ్యవహారాలు మారతాయోకానీ అమ్మ ప్రేమ మాత్రం అజరామజరం. అమ్మ అన్నది ఒక కమ్మని మాట/ ఆది ఎన్నెన్నో తెలియని మమతల మూట.. తల్లి ప్రేమ నోచుకున్న కొడుకే కొడుకు/ ఆ తల్లి సేవ చేసుకున్న బ్రతికే బ్రతుకు/ అన్నారు ఓ సినీ మహాకవిగారు. నిజమే కదండి అమ్మ మాట కమ్మని మాట అని గుర్తుచేసుకొని తల్లికి సేవ చేసుకుంటూ తల్లిప్రేమని సొంతం చేసుకోవడానికి పైన చెప్పిన విధంగా మాతృమూర్తులకు ఓ రోజు కేటాయించి మాతృదినోత్సవాన్ని ఓ పండుగలాగా జరపుకోవడం చాలా సంతోషించదగ్గ విషయం. అంటే ఆ రోజు మనమంతా మన తల్లులకి ప్రత్యేకమైన గుర్తింపుని ఇస్తున్నాము ఆమె అంబరాన్నంటే సంబరాలు చేయాలి. ఇది మన పిల్లలకు కూడా నేర్పిస్తే వాళ్లు కూడా మనకి మంచి గుర్తింపునిస్తారు. వాళ్ల పిల్లలు కూడా దీన్నే అనుసరిస్తారు. మనం మన స్నేహితులు, బంధువులు వీళ్ళలో ఎవరు కొంచెం ఎదిగినా మనలో గిల్టీ ఫీలింగ్ అనేది కొంచెమైనా కలుగుతుంది. అదే పిల్లలు ఎంత ఎత్తు ఎదిగినా తల్లి మనసు మాత్రం




ఆకాశమంత ఎత్తుకు ఉప్పొంగిపోతుంది. అటువంటి తల్లి రుణం ఎన్ని జన్మలైన తీర్చుకోలేము. కనీసం ఈ రోజైనా తల్లి రుణం కొంతలో కొంతైనా తీర్చుకోవడానికి వచ్చిన గొప్ప సదవకాశంగా భావించాలి. అమ్మ ఔన్నత్యాన్ని చాటుతూ మాతృమూర్తులందరికి పాదాభివందనం చేద్దాం.

నవ మాసాలు మోసి పెంచిన కన్న తల్లిని పిల్లలు ఎప్పుడూ ఆరాధిస్తూ 'మాతృదేవోభవ' అని గౌరవించాలి. ఈ సృష్టిలో అన్ని బంధాల్లోకెల్లా పేగు బంధం గొప్పది. అందుకే అహర్నిశలు బిడ్డల కోసం కష్టపడుతూ ప్రేమానురాగాలని రంగరించి మరీ మనకి అందించి పెంచి పెద్ద చేసే అమ్మ ఎన్ని కష్టాలెదురైనా బిడ్డల సుఖం కోసం చిరునవ్వుతో అధిగమిస్తుంది. పిల్లలు చేసే ప్రతి పని విజయవంతంగా, ఫలవంతంగా, శుభప్రదం కావాలని బిడ్డలు తమకంటే గొప్పగా ఎదగాలని, సద్గుణాలతో సంస్కృతి సంప్రదాయాలను



గౌరవిస్తూ, అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరుకుంటుంది అమ్మ మనసు. కంటిపాపలాంటి తన బిడ్డకు చిన్న గాయమైనా ఆ తల్లి మనసు విలవిల్లాడుతుంది. అందుకే దేవుడు అన్ని చోట్ల ఉండలేక తనకు బదులుగా అమ్మని మనకు అందించాడు. దేవుడే లేడని మనిషన్నాడు/అమ్మే లేదనే మనషి అసలు ఉండదు/ అందుకే ఈ ప్రపంచ యావత్తు తల్లికిచ్చిన బంధం మరే బంధానికి ఇవ్వదు.

అందుకే అమ్మ లాలి పాట, అమ్మ ఒడి వెచ్చదనం.. అమ్మ ఇచ్చే ఓదార్పు, ప్రేమ, ఆనందం, అప్యాయత, అనురాగం, మమకారం కలిగించే సంతోషానికి ప్రపంచంలో మరేవీ సాటిరావు. పెదవి నుంచి పలికే మాటలన్నింటిలో తీయని పదం అమ్మ ఒక్కటి అంటూనే అమ్మ కదిలే దేవత అన్నారు పెద్దలు. నిజంగా అమృతం ఎలా ఉంటుందో తెలియదు కానీ అమ్మ ప్రేమ ముందు అది దిగదురుపేనని చెప్పాలి. కష్టమొస్తే శిశువైనా, పశుపక్షాదులైన తల్లి బడికే పరుగులు తీయాలి. అమ్మ అనే పదానికి అంతటి మహత్యం ఉంది. బ్రహ్మ దేవుడు సృష్టించిన వాటిల్లో కూడా అమ్మని మించిన



అపురూపమైనదేదీ లేదు. నిజం చెప్పాలంటే బ్రహ్మదేవుడు అమ్మని సృష్టించలేదు. అమ్మే బ్రాహ్మని సృష్టించింది. బ్రహ్మ కూడా అమ్మ కడుపు నుండే పుట్టాడు. మన పెద్ద వాళ్లు సైతం మాతృదేవోభవ/ పితృదేవోభవ/ అంటూనే అమ్మకే పెద్ద పీట వేశారు. అంగడిలో దొరకనిది అమ్మ ఒక్కటే/ అందరికీ ఇలవేల్పు అమ్మ ఒక్కటే/ అమ్మ ఉన్న ఇంటిలో లేనిది ఏది/ అమ్మ అనురాగం ఇక నీది నాది అంటూ గొప్పగా చెబుతారు. అందుకే అమ్మ అనురాగం మన అందరిదీ అంటాను నేను. కానీ నేటి ఆధునిక యుగంలో కొందరు జన్మనిచ్చిన అమ్మని మర్చిపోతున్నారు. బాల్యం నుంచి నడక, నడత, జ్ఞానం నేర్పించిన అమ్మని భారంగా చూస్తున్నారు. పట్టెడన్నం పెట్టలేక నిర్దయగా వృద్ధాశ్రమాలకు తరలిస్తున్నారు. వద్దు అలా చేయొద్దు. వాళ్ళ వయసు వచ్చాక మన పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ఆలోచించండి. అమ్మని మన బిడ్డలా చూసుకుందాం. మనకందించిన ప్రేమలో కాస్త తనకి తిరిగి ఇచ్చినా చాలు తన కష్టాన్నంతా మర్చిపోతుంది. అంతకు రెట్టింపు ప్రేమను మనికి తిరిగి ఇస్తుంది. అందుకే మా మాతృదినోత్సవం రోజున మన మాతృమూర్తిని సంతోషపెట్టి తనతో కాస్త సమయం గడుపుదాం. అప్పుడు మనందరికీ ప్రతిరోజు మాతృదినోత్సవమే. అమ్మ నీకు వందనం అభినందనం.

- పింగళి భాగ్యలక్ష్మి,

## ఇలా చెబితే వింటారు..

**పిల్లలు మన మాట వింటున్నట్టే ఉంటారు. కానీ వినరు. వాళ్లు చేయాలనుకున్నదే చేస్తారు. కారణం మనం వాళ్లకి చెప్పాల్సిన విధంగా చెప్పటం లేదు కాబట్టి..**

◗ పిల్లల ముందు పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇవ్వాలనుకోవద్దు. ఏం చెప్పినా సూటిగా, సుత్తి లేకుండా చెప్పండి. అదే వాళ్లకు అర్థమౌవుతుంది. మీరు సుదీర్ఘంగా చెప్పే మాటల్ని వాళ్లు ఏ మాత్రం బుర్ర కెక్కించుకోరు సరికదా.. 'అమ్మ ఏం చెప్పినా ఇంతే బోర్ అనుకుంటారు.

◗ 'చిన్నీ అది చెయ్యకు', 'బుజ్జీ ఇలా చెయ్యకు'.. ఇలా మాట్లాడటం మానేసేయండి. పిల్లలకు చెప్పేటప్పుడు 'ఇది చెయ్యి'.. 'ఇలా చెయ్యి'.. అలాంటి సానుకూల పదాలనే వాడాలి. అప్పుడే పిల్లలతో మీరు అనుకున్న పనులు చేయించ గలరు. ◗ గౌరవం ఇచ్చిపుచ్చు కోవడం అనేది పెద్దవాళ్ల విషయంలోనే కాదు. పిల్లల విషయంలోనూ వర్తిసు_ంది. మీరు చెప్పింది వాళ్లు వినాలని మీరు కోరుకున్నట్టే..



వాళ్లు కూడా తాము చెప్పేది అమ్మానాన్నలు వినాలనిఅనుకుంటారు. కాబట్టి వాళ్లు చెప్పేది మనసుపెట్టి వినండి. ◗ 'హోం వర్క్ చెయ్?' 'అన్నం తిను' ఇలా పిల్లలకి ఎప్పుడూ హుకుంలు జారీ చేయకండి. అదే మాటని ఇలా చెప్పి చూడంఇ. 'హోంవర్క్ ఇప్పుడు చేస్తావా?.. కాసేపున్నాక చేస్తావా? ఇలా రెండు ఆప్షన్లు ఇస్తే ఏదో ఒకటి ఎంచుకుంటారు. ఎండింట్లో ఏదో ఒకటి ఎంచుకునే స్వేచ్ఛ ఉన్నందుకూ, సొంతంగా నిర్ణయం తీసుకున్నందుకు సంతోషపడతారు. ❑

### చెలి చిట్కా

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి.

వేసవి కాలంలో ఎక్కువగా అలసి పోతుంటాం. చిన్న పని చేసినా నీరసం వచ్చేస్తుంటుంది. అలాంటప్పుడు కాస్త జావ తాగితే చాలు. రోజంతా ఉత్సాహంగా పనిచేసుకోగలుగుతాం. ఇంకెందుకాలస్యం. రకరకాల జావలను మీరూ ప్రయత్నించండి మరి. వేసవికాలంలో ఎక్కువగా అలసిపోతుంటాం. చిన్న పని చేసినా నీరసం వచ్చేస్తుంటుంది. అలాంటప్పుడు కాస్త జావ తాగితే చాలు. రోజంతా ఉత్సాహంగా పనిచేసుకోలుగుతాం. ఇంకెందుకాలస్యం రకరకాల జావలను మీరూ ప్రయత్నించండి మరి.

# వేసవిలో శక్తినిచ్చే జావ



### రాగి జావ

**కావల్సినవి :** రాగిపిండి-రెండు టేబుల్‌స్పూన్లు, బెల్లం-చిన్నముక్క, పాలు-అరకప్పు, యాలకులపొడి చిటికెడు,

**మజ్జిగజావ, కోసం :** రిగిపిండి రెండు టేబుల్‌స్పూన్లు, మజ్జిగ-కప్పు, సన్నగా తరిగిన ఉల్లిపాయ-ఒకటి, జీలకర్ర పొడి- చిటికెడు, కొత్తిమీర, కరివేపాకు తరుగు-కొద్దిగా, ఉప్పు-తగినంత.

**తయారీ :** రాగిపిండిని అరకప్పు, నీళ్లలో ఉండలు లేకుండా కలిపి పక్కన పెట్టుకోవాలి. మందపాటి గిన్నెలో రెండు కప్పుల నీళ్ల పోసి మరగనివ్వాలి. ఇప్పుడు ముందుగా కలిపి పెట్టుకున్న రాగిపిండి మిశ్రమాన్ని మరుగుతున్న నీళ్లలో కలిపి సన్నని మంట మీద ఉండలు కట్టకుండా ఐదు నుంచి ఎనిమిది నిమిషాలపాటు ఉడికించాలి. జావ తియ్యగా కావాలంటే కొద్దిగా బెల్లం, అరకప్పు పాలు, చిటికెడు యాలకుల పొడి వేసుకుని రెండు నిమిషాలపాటు ఉడికించాలి. మజ్జిగతో కావాలంటే.. జావ తయారైన తర్వాత పల్చటి మజ్జిగ, సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు, ఉప్పు, జీలకర్ర పొడి, కొత్తిమీర, కరివేపాకు తరుగు చేర్చాలి.

### బార్లీ జావ..



**కావాల్సినవి :** బార్లీగింజలు-పావుకప్పు, మజ్జిగ-కప్పు, దానిమ్మ గింజలు-గుప్పెడు, ఉప్పు తగినంత.

**తయారీ :** బార్లీ గింజలను కడిగి నీళ్లపోసి ఆరు నుంచి ఎనిమిది గంటలపాటు నానబెట్టాలి. ఇలా చేస్తే త్వరగా ఉడుకుతాయి. ఈ గింజలను కుక్కర్‌లో వేసి ఏడు నుంచి ఎనిమిది విజిల్స్ వచ్చేంత వరకు ఉడికించాలి. పూర్తిగా చల్లారిన తర్వాత వడపోసి పటిక బెల్లం, నిమ్మరసం కలిపి తాగొచ్చు. పనల్చటి మజ్జిగ కలిపి దానిమ్మ గింజలు వేసుకుని కూడా తాగొచ్చు. మజ్జిగకు బదులుగా పుచ్చకాయ రసం ఫైనాపిల్ రసం కలిపి తాగినా చాలా రుచిగా ఉంటుంది.

### సత్తు జావ

**కావాల్సినవి :** సత్తుపిండి-రెండు టేబుల్‌స్పూన్లు, సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి ఒక్కోటి చొప్పన, నిమ్మరసం-టేబుల్‌స్పూన్, నల్లఉప్పు-చిటికెడు

**తయారీ :** సత్తుపిండిని నూనె వేడిచేసి పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు వేయించాలి. రెండు గ్లాసుల నీటిలో సత్తుపిండిని కలిపి దీన్ని ఉల్లిపాయల్లో వేసి మిశ్రమం గట్టి పడేంత వరకు ఉడికించుకోవాలి. రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపాలి. చివరగా నిమ్మరసం పిండాలి. తియ్యటి సత్తుకోసం: రెండు గ్లాసుల నీళ్లలో సత్తుపిండి వేసి ఉడికించాలి. దీంట్లో పంచదార/ బెల్లం పొడి వేసిబాగా కలపాలి. దీన్ని పేదవారి ప్రొటీన్ అని కూడ అంటారు. ఎండలో పనిచేసే వారికి వడదెబ్బ నుంచి సత్తు రక్షణ లభిస్తుంది.



### సగ్గు బియ్యం...

**´¢IðN :** సగ్గుబియ్యం-నాలుగు టేబుల్‌స్పూన్లు, పాలు-అరకప్పు, పంచదార-టేబుల్‌స్పూన్, ఉప్పు చిటికెడు.

**తయారీ :** సగ్గుబియ్యాన్ని రెండు, మూడు గంటలసేపు నానబెట్టుకోవాలి. నాలుగు కప్పుల నీళ్ల పోసి బాగా మెత్తబడేంతవరకు ఉడికించాలి. చల్లారిన తర్వాత పాలు, పంచదార, ఉప్పు కలపాలి. . ఇది ఎండాకాలంలో వచ్చే నీళ్ల విరేచనాలను అరికట్టడానికి బాగా



ఉపయోగపడుతుంది. అయితే పాలు కాకుండా పెరుగుగానీ మజ్జిగగానీ కలపాలి. ఉడికేటప్పుడే జీలకర్ర లేదా పొడి వేసి మెత్తని పేస్టులా చేసుకోవాలి. ❑

## దేవుడు ఏది చేసినా మన మంచికే..

'మీరు నాకు కీడుచేయ నుద్దేశించితిగాని నేటిదినమున జరుగుచున్నట్లు, అనగా బహు ప్రజలను బ్రతికించునట్లుగా అది మేలుకే దేవుడు ఉద్దేశించెను' (ఆది 50:20). యోసేపును అతని అన్నలు ఎంతగానో హింసించారు. అంతేకాదు, అతడిని ఇష్మాయేలీయులకు 20తులముల వెండికి అమ్మివేశారు.



తర్వాత ఐగుప్తు దేశానికి చెందిన పోతీఫరునకు ఆ మిద్యానీయులు యోసేపును అమ్మి వేశారు. దీంతో యోసేపు తన తల్లిదండ్రులను, అన్నలను, తన స్వదేశాన్ని వదిలే ఐగుప్తులో జీవించాల్సి వచ్చింది. అయితే దేవుడు అతడికి తోడై ఉన్నాడు. నిజమే దేవుడు మనకు తోడై ఉంటే చాలు, ఎన్ని ఇబ్బందులు, బాధలు వచ్చినా ఆయనే మనపక్షాన పోరాడుతాడు. మనల్ని రక్షిస్తాడు. ఇదే జరిగింది యోసేపు విషయంలో. యోసేపు ద్వారా దేవుడు పోతీఫరును ఆశీర్వదించాడు. యోసేపు ద్వారా దేవుడు తనను దీవిస్తున్నాడని పోతీఫరు గ్రహించి, తన ఇంటి అంతటిపై అధికారాన్ని ఇచ్చాడు. అయినా యోసేపు అన్యాయంగా జైల్లో ఉండాల్సి వచ్చింది. ఇందుకు యోసేపు చింతించి ఉండవచ్చు. అయితే రెండేళ్ల గడిచిన తర్వాత యోసేపును దేవుడు ఫరో రాజు తర్వాత రెండో అధికారిగా ఐగుప్తు దేశమంతటిపై నియమించాడు. ఐగుప్తు, దాని చుట్టుపక్కల దేశాలకు ఏడుసంవత్స రాలు తీవ్రమైన కరువు వచ్చింది. ప్రజలకు తినేందుకు ఆహారం లేదు. ఫరో రాజుకు అంతకు ముందే ఒక కల ద్వారా కరవు రాబోతుందని చెప్పాడు. ఈ కల భావాన్ని యోసేపు రాజుకు వివరించి చెప్పడం వల్ల, ఆ దేశస్తులు పండిన పంటను యోసేపు వద్దకు తీసుకొచ్చారు. యోసేపు ఆ పంటను పెద్దమొత్తంలో దాచిపెట్టాడు. కరవులో ఐగుప్తు దేశస్తులు చనిపోకుండా, ఆహారాన్ని భుజించగల్గారు. వీరు మాత్రమే కాదు యాకోబు సంతానం కూడా తినడం మాత్రమే కాదు, ఐగుప్తు దేశానికి వచ్చి, జీవించారు. ఇదే విషయాన్ని యోసేపు తన అన్నలకు వివరించి చెప్పాడు. అన్నలు యోసేపుకు అన్యాయం చేశారు. కానీ దేవుడే తన ప్రణాళిక ద్వారా యాకోబును, అతని సంతానాన్ని కాపాడేందుకు ముందుగా ఐగుప్తు దేశానికి యోసేపును పంపించాడు. అవును అన్నలు తనకు అన్యాయం చేశారని బహుశా యోసేపు బాధపడి ఉండవచ్చు. కానీ ఆ బాధనంతా దేవుడిపై వేశాడు. దేవుడి ప్రణాళికలు, ఉద్దేశాలు గొప్పవి. భవిష్యత్తులో మనకు ఏం జరుగుతుందో తెలియదు. కానీ దేవుడికి తెలుసు కాబట్టి, మనకు మేలు చేసేందుకే అని గుర్తించాలి. ప్రతికూల పరిస్థితుల్లో సైతం మనం దేవుడిపై విశ్వాసాన్ని ఉంచి, ముందుకు సాగిపోదాం.

అంతర్వాణి

-పి.వాణిపుష్ప

## మీ ఉంగరాల జుట్టుకు..

**కొంత మంది అమ్మాయిల ముఖానికి అందాన్నిచ్చేవి ఉంగరాల జుట్టే అంటారు. అయితే శిరోజాలు రాలే సమస్య మొదలవడంతో తన జుట్టునెలా సంరక్షించు కోవాలో తెలియడంలేదామెకు. ఈ తరహా జట్టును కాపాడుకోవడంలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి అంటున్నారు సౌందర్య నిపుణులు.**

ఉంగరాల జుట్టును పరిరక్షించుకోవడం కాస్త కష్టమే. ఒత్తుగా ఉండటంతో ఈ జుట్టు ఎక్కువగా చిక్కుపడుతూ ఉంటుంది. పొడిగా మారిందంటే ఈ సమస్య పెరుగుతుంది. తలస్నానం చేసేటప్పుడు షాంపూ తక్కువగా వాడాలి. లేదంటే ఇందులోని సల్ఫేట్స్ శిరోజాలను పొడి బారేలా చేస్తాయి. సహజంగానే నొక్కుల జుట్టు ఉన్నవారికి పొడిగానే అనిపిస్తుంది. ఎక్కువ షాంపూ ఈ సమస్యను ఇంకా పెంచుతుంది. మాడుకు షాంపూ ఎక్కువగా



తగలకుండా శిరోజాలకు మాత్రమే వేయాలి. దువ్వెన లేదా బ్రష్‌తో కాకుండా చేతివేళ్లతోనే మృదువుగా రుద్దాలి. వేడినీటి స్నానం చేసినా, చివరిగా ఓ మగ్గు చన్నీటితో జుట్టును తడపాలి. ఇది జుట్టును బిగిసేలా కాకుండా మృదువుగా మారుస్తుంది. చివరిగా సీరం ఉపయోగిస్తే ఉంగారాల జుట్టు మరింత మృదువుగా కనిపిస్తుంది. మృదృవైన వస్త్రంతో తలను తుడిచి సహజంగా ఆరేలా చూడాలి.

**నూనెతో..** మాడుకు గోరువెచ్చని కొబ్బరినూనె లేదా నువ్వుల నూనె మర్దనాతో ఈ విటమిన్, పాటీ యాసిడ్స్ రక్తప్రసరణను మెరుగుపరిచి కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. అయితే ఈ తరహా జుట్టు ఉన్నవారు మాడుకు మాత్రమే నూనె అంటేలా జాగ్రత్తపడాలి. లేదంటే నూనె జిడ్డు పోవడం కోసం ఎక్కువగా షాంపూ వాడాలి. దాంతో మళ్లీ పొడిబారే సమస్య ఎదురవుతుంది. ఆరకుండా.. తల స్నానం తర్వాత తడి జుట్టును దువ్వెనతో దువ్వోకూడదు. చేతి వేళ్లతో చిక్కును వీలైనంత విడదీయాలి. లేదంటే జుట్టు దెబ్బతినే ప్రమాదం ఉంది. పూర్తిగా ఆరనివ్వకుండా, అలాగే తడి ఎక్కువగా లేకుండా పెద్ద దువ్వెనతో దువ్వితే చిక్కు పోతుంది. రకరకాల హెయిర్‌స్టైల్స్ కోసం బిగుతుగా బ్యాండ్స్‌ను ఉపయోగించినా శిరోజాలు రాలే సమస్య ఎదురవుతుంది. ప్రతి సారీ డ్రయర్ వాడితే శిరోజాలు పొడిబారి, చివర్లు చిట్లిపోతాయి. మృదుత్వాన్ని కోల్పోయి సహజ అందానికి దూరమవు తాయి. తరచూ ట్రిమ్ చేయించుకోవడమూ మంచిది కాదు. ఇది శిరోజాల ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తుంది. ❑

స్వప్న సినిమా నిర్మాణంలో టాలెంటెడ్ డైరెక్టర్ నందినిరెడ్డి దర్శకత్వంలో రూపొందిన చిత్రం అన్నీమంచి శకునములే.. సంతోష్ శోభన్,మాళవిక నాయర్ హీరోహీరోయిన్లుగా నటించారు.. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మించారు. ఈచిత్రం మే 18న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా సంతోష్ శోభన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..

# చాలా నిజాయితీగా తీసే మూవీ అన్పించింది: సంతోష్ శోభన్




ఈ చిత్రం ఎలా మొదలైందంటే.. నాకు అడ్వాన్స్ చెక్ 2018లో ఇచ్చింది ప్రియాంక దత్‌గారే.. పేపర్ బాయ్ తర్వాత అయిదేళ్ల గాప్‌తోసరైన కథ, సరైన టైమ్‌లోవచ్చింది అను కున్నాను..అలా ఈ సినిమా మొద లైంది..నేను కథ విన్నపుడు పలు పాత్రలున్నాయని తెలిపారు.. నందిని రెడ్డిగారు స్వప్న గారు నన్ను ఆడిషన్‌లో ఎంపిక చేశారు. ఆరోజు నన్ను నమ్మి నాకు అవకాశం ఇచ్చారు.. నేను వారిని కలవటం అనేది చాలా సంతోషం గా ఫీలయ్యాను.. వెన్నెల కిశోర్‌తో ఇంతకుముందు చేశాను..కానీ మిగిలిన వారితోమొదటి సారి నటించా.. ఈ సినిమాలో కొన్ని మెమొరబుల్ సం ఘటనలు ఉన్నాయి.. ఈసినిమా లో నేను, షావుకారు జానకిగారు డార్లింగ్ అని పిలుచు కుంటాం.. ఇలాంటి పాత్ర చేసే అవకాశం యూత్‌లోనాకే వచ్చింది అనుకుం టున్నా.. తను చాలా ఫ్రెండ్లీగా ఉంటారు.. సీనియర్‌గా ఆమె నటనా నుభవాలను షేర్ చేసుకున్నారు. నందినిరెడ్డిగారితో పనిచేయటం ఎట్రాక్ట్.. అలా మొదలైంది సినిమా చూశాక చాలా కాలం తర్వాత బోనిఫైడ్ రామ్‌కామ్‌ను అద్భు తంగా తీశారని పించింది.. కథలో ప్రేక్షకులను లీనం చేశారు. ఈ సినిమాలో చాలా మ్యాజిక్ జరిగింది.. నాకు అవకాశం రావటం అదృ ష్టమే.. నా కెరీర్‌లో ఇలాంటి కథకానీ, ఇంత మంది నటీనటుల కాంబినేషన్ లో భాగమయ్యే అవకాశం రాదేమోనని అనుకుం టున్నా... నాకెరీర్‌ఓలనే బిగ్గెస్ట్ కథ,. వెండితెరపై చూడాల్సి న సినిమా ఇది.. ఆ ఫీలింగ్ సినిమాచేసేటపుడు అన్పించింది.. ఈసినిమా టైటిల్‌వినగానేచాలా నిజాయితీగా తీసేసినిమా అని అన్పించింది. ఇటీవలే ఈసినిమాను ఎలాంటి బీజియమ్ లేకుండా చూశాను.. బయటకు వచ్చాక చాలా తేలిగ్గా హాయిగా అన్పించింది.. అదే శుభశకునం నాకు.. యూరప్‌లో ఒక సీన్ ఉంటుంది.. నా ఫేవరేట్ హీరో ప్రభాస్ కటౌట్ ని పెట్టటం ఆ సీన్ ఫన్‌గా ఉంటుంది. సినిమాలో చూస్తే మీరు ఎంజాయ్ చేస్తారు.. ఈచిత్రంలో రుషి అనే పాత్ర చేశాను.. ఏక్‌మినీ కథలో బరువుమోసే పాత్ర చేశాను.. ఇందులోనవ్వుతూ, నవ్విస్తూ ఉండే పాత్ర పోషించాను.. నేను ఇలా చేయగలనా.. అని అన్పిస్తుంది.. చాలా మందికి.. కాగా హీరోయిన్ మాళవిక ..ఆమెకళ్లలోనే అభినయించగల నటి., చాలా తక్కువ మందికి ఆ ప్రతిభ ఉంటుంది.. ఈ విషయంలో ఆమెను చూసి ఒక్కోసారి జెలసీ గా ఫీలవుతా.. మా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ విషయానికొస్తే మాది మూడు స్టేజ్‌ల్లో కథ నడుస్తుంది.. ప్రతిచోటా మా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ బాగుంటుంది.. యూవీ క్రియేషన్స్‌తో కొత్త సినిమాచేస్తున్నా... ఆ తర్వాత కొత్త బ్యానర్‌లో చేయబోతున్నా.. త్వరలో ఆ వివరాలు వెల్లడిస్తా.

# బోయపాటి-రాపో ఫస్ట్ థండర్ రిలీజ్ డేట్



బ్లాక్‌బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని క్రేజీ ప్రాజెక్టు ప్రస్తుతం హైదరా బాద్‌లో చిత్రీకరణ జరుపుకుంటోంది. అన్ని కమర్షి యల్ అంశాలతో కూడిన యాక్షన్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందు తున్న ఈచిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు.. ఈచిత్రాన్ని జీ స్టూడియోస్, పవన్‌కుమార్ సమర్పి స్తున్నారు.. ఈచిత్రం ఫస్ట్ థండర్‌ను రామ్ పుట్టినరోజు మే 15న విడుదల చేస్తున్నట్టు ప్రకటిం చారు. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో రామ్ డాషింగ్, డైన మిక్‌గా కన్పిస్తున్నారు. స్టైలిష్ హెయిర్‌డో, మందపాటి గడ్డం రగ్గడ్ నెస్‌ను తీసుకొచ్చింది.. డెనిమ్ షర్ట్, జీన్స్ ధరించిన రామ్ తన చేతిలో బేస్‌బాల్ బ్యాట్‌తో ఇంటెన్స్ లుక్‌లోకన్పిస్తున్నారు. బ్యాగ్రౌండ్లఓ పెద్దఎద్దును చూడవచ్చు.. ఈ సినిమాలో మాసీవ్ క్యారెక్టర్‌లో నటించేందుకు రామ్ బీస్ట్‌లుక్‌లో కన్పించారు.. శ్రీలీల ఈ మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్‌లోరామ్‌కు జోడీగా నటి స్తోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు.. దసరా కానుకగా అక్టోబర్ 20న హిందీతోపాటుఅన్ని దక్షిణాది భారత భాషల్లో విడుదలకానుంది.

# విద్యార్థుల ఆత్మహత్యలపై దర్శకుడు పాపారావు స్పందన



సిబిఎస్ఇ ఇంటర్‌ఫలితాలు, శుక్రవారం నాడు విడుదలైన సంగతి తెలిసిందే. అదేసందర్భంలో తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్, నిజామాబాద్ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు తక్కువ మార్కులు తెచ్చుకోవటంతో ఇటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న వైనం విదితమే.. ఈ ఘటనలపై మ్యూజిక్ స్కూల్ మూవీ దర్శకుడు పాపరావు బియ్యాల స్పందించారు.. కాగా ఆయన ఐఎఎస్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఆయన మ్యూజిక్ స్కూల్‌చిత్రంతో దర్శకుడిగా మారారు.. ఇళయరాజా సంగీతం అందించారు. ఈచిత్రాన్ని తెరకెక్కించటంతో పాటు నిర్మించారు. పిల్లల్లో కళల పట్ల ఆసక్తి పెంపొం దించాల్సి న తల్లిదండ్రులు, టీచర్లు, సమాజం అందకు భిన్నంగా వ్యవహరిస్తోంది.. విద్యార్థు లపై విద్యాపరమైన ఒత్తిడి పెంచేస్తోంది.. ఇదే వారిలోని ఎదుగుదలను అపేస్తోంది.. ఈ విషయాన్ని మ్యూజిక్‌స్కూల్ అనే మల్టీ లింగ్వువల్ చిత్రం ద్వారా ఎంటర్‌టైనింగ్‌గా వివరించారు.. డ్రామా టీచర్‌గా శర్మన్ జోషి, మ్యూజిక్ టీచర్‌గా నటించిన శ్రియాశరణ్, ఓ లొకేషన్‌లో తల్లిదండ్రులు, టీచర్స్ ద్వారా విద్యాపరమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్న కొంత మందిపిల్లలతో కలిసి సౌండ్ ఆఫ్ మ్యూజిక్ అనే సంగీత నాటకాన్ని రూపొందించటానికి కష్టపడటమే మ్యూజిక్ స్కూల్ ప్రధాన కథాంశంగా ఉంది.. ఈసందర్భంగా పాపారావు మాట్లాడుతూ, చుట్టూ సమాజం కారణంగా వారు నిర్ణయించుకున్న కొన్నిప్రమాణాల కారణంగా గొప్ప సామర్థ్యం ఉన్నకుర్రాడు తన ప్రాణాలను కోల్పోవటం మన దురదృష్టకరమని అన్నారు. ఈ విషయాన్నే మా చిత్రం ద్వారా తెలియజేశా మన్నారు.. విద్యార్థుల శ్రేయస్సు అభివృద్ధి ముఖ్యమని తెలియజేసేలా ఈచిత్రాన్ని రూపొదించినట్టు తెలిపారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లోవిడుదలై మ్యూజిక్ స్కూల్ విజయవంతంగా ప్రదర్శించబడుతోందన్నారు.




# 'టక్కర్' నుంచి రొమాంటిక్ సాంగ్



చార్మింగ్ హీరో సిద్ధార్థ్ త్వరలో టక్కర్ అనే సినిమాతో రాబోతున్నారు.. ఈచిత్రానికి కార్తీక్ జి.క్రిష్ దర్శకత్వం వహిస్తు న్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఫాషన్ స్టూడియోస్‌తో కలిసి టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈసినిమాలో దివ్యాంశ కౌశిక్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మే 26న తెలుగు, తమిళ భాషల్లో భారీ స్థాయిలో విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన టక్కర్ టీజర్ ప్రేక్షకులను ఆకట్టు కుంది.. టీజర్‌లో సిద్ధార్థ్ సరికొత్త మేకోవర్ అయ్యారు.. ఈచిత్రంతో ఆయన రో విజయం అందుకోవటం ఖాయమనే అంచనా లున్నాయి. ఈచిత్రం నుంచి పెదవులు వీడి మౌనం.. అనే పాటను విడుదల చేశారు. ఈ రొమాంటిక్ యాక్షన్ రైడ్ ప్రేక్షకులను ఆకట్టుకుని ఘన విజయం సాధిస్తుందని ఎంతో నమ్మకంగా ఉన్నారు. ఈసినిమాలో అభిమన్యు సింగ్, యోగిబాబు, మునీశ్‌కాంత్, ఆర్జే విఘ్నేశ్ తదితరులు నటిస్తున్నారు.. నివాస్‌కె. ప్రసన్నసంగీతం అందిస్తున్నారు..


# 'బూట్ కట్ బాలరాజు' సాంగ్



బిగ్‌బాస్ ఫేమ్ సోహెల్ టైటిల్ రోల్‌లోశ్రీ కోనేటి దర్శకత్వంలో ఎండి పాషా నిర్మిస్తున్న చిత్రం బూట్ కట్ బాలరాజు.. మేఘ లేఖ, సునీల్, సిరి హన్మంత్, ఇంద్రజ తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రాన్ని ఎండీ పాషా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచ్త్రిరం నుంచి రాజు నా బాల రాజు..అనే పాటను హీరో విజయ్ అంటోనీ విడుదలచేశారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు..

# 'అజాగ్రత్త' ప్రారంభం

పుష్ప సినిమాతో అల్లు అర్జున్‌కు నార్త్‌లో ఎంత పేరు వచ్చిందో తెలిసిందే. ఆ పాత్రకు డబ్బింగ్ చెప్పిన శ్రేయాస్ తల్పడేకు కూడ అంతే గుర్తింపు వచ్చింది.. బాలీవుడ్ పాపులర్ యాక్టర్ శ్రేయాస్ తల్పడే కామెడీ, సీరియస్ రోల్స్‌లో తన నటనతో అందరినీ మెప్పించారు.. ఆజాగ్రత్త సినిమాతో శ్రేయాస్ ఇపుడు తెలుగు ఇండస్ట్రీ లోకిఎంట్రీ ఇస్తున్నారు. ఈ టైటిళ్ చూస్తుంటే ఎంతో పవర్‌ఫుల్‌గా కన్పిస్తోంది. రాధిక కుమారస్వామి ఈ సిని మాలో హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రానికి ఎం.శశిధర్ దర్శకత్వం వహిస్తున్నారు. రవిరాజ్ ఈ మూవీని నిర్మిస్తు న్నారు. ఈసినిమాను శనివారం టాలీవుడ్ ప్రముఖుల సమక్షంలోఘనంగా ప్రారంభించారు.. తొలి సన్నివేశానికి నిర్మాత ఎఎం రత్నం క్లాప్ ఇచ్చారు.. నిర్మాత ఠాగూర్ మధు కెమెరా స్విచ్చాన్‌చేశారు.. సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ జానర్‌లో వస్తున్న ఈ అజాగ్రత్త సినిమాలో ప్రముఖ నటీనటులు ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు. రావు రమేష్, సునీల్, ఆదిత్య మీనన్ తదితరుల నటిస్తున్నారు. నిర్మాత రవిరాజ్ మాట్లాడుతూ, అన్ని భాషల్లో ఈసినిమాను నిర్మిస్తున్నా మని తెలిపారు. అందరూ ఈచిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. దర్శకుడు శశిధర్‌మాట్లాడుతూ, ఇలాంటి మంచి ప్రొడక్షన్ కంపెనీ చాన్స్ లభించటం , రాధిక మేడం అవకాశం ఇవ్వటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో విలన్ పాత్రధారి శ్రవణ్, ఆదిత్య మీనన్, రాధిక కుమారస్వామి, శ్రేయాస్ తల్పడే తదితరులు మాట్లాడారు.



# ప్రతి యాక్షన్‌సీన్‌ను ప్రేక్షకులు మెచ్చుకుంటున్నారు: నాగచైతన్య

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు తెలుగు, తమిళ చిత్రం కస్టడీ.. కృతిశెట్టి హీరోయిన్‌గా నటించింది.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై నిర్మాత శ్రీనివాస చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ సమర్పించారు.. ఈచిత్రం మే12న విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈసందర్భంగా శనివారం హైదరాబాద్‌లోయూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది. నాగచైతన్య మాట్లాడుతూ, కస్టడీని ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. మొదటి షో నుంచి పాజిటివ్ టాక్ వచ్చిందన్నారు. మేం




నమ్మి చేసిన అండర్ వాటర్ సీన్, పోలీసు స్టేషన్‌లోసింగిల్ షాట్‌ఫైట్ , ట్రైన్ ఫైట్, ఫ్లాష్‌బ్యాక్‌లో వచ్చే ఓ సీన్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. రొటీన్‌గా కాకుండా కొత్తగా చేయాలని ప్రయత్నం చేశానని అన్నారు. ఆదరిసుత్న్ను ప్రేక్షకులకు అభినందనలు అన్నారు. హీరోయిన్‌కృతిశెట్టి మాట్లాడుతూ, దర్శకుడు వెంకట్ ప్రభు గారు నన్నునమ్మి మంచిపాత్ర ఇచ్చారన్నారు. ఆపాత్రకు థియేటర్‌లో మంచి అప్లాజ్ వస్తోందన్నారు. నాగచైతన్యతో నటించటం ఆనందంగా ఉందన్నారు.. కార యక్రమంలో చిత్ర దర్శకుడు వెంకట్ ప్రభు, నిర్మాత శ్రీనివాస్ చిట్టూరి, ఆర్ట్ డైరెక్టర్ సత్యనారాయణ తదితరులు మాట్లాడారు.

# పంజా వైష్ణవ్ తేజ్ సరసన శ్రీలీల



బ్లాక్ బస్టర్ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, మెగా చార్మింగ్ హీరో పంజా వైష్ణవ్‌తేజ్‌తో ఓయాక్షన్ ఎంటర్‌టైనర్ ను నిర్మిస్తోంది.. శ్రీకరా స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సహ నిర్మాతగా వ్యవహరిస్తోంది.. ఈ చిత్రాన్ని భారీస్థాయిలో రూపొందిస్తు న్నారు నిర్మాతలు నాగవంశీ, సాయి సౌజన్య. ఎక్కడా వెనుకాడకుండా ప్రేక్షకులకు థియేటర్లలో అద్భుత మైన అనుభూతిని అందిం చాలన్న ఉద్దేశ్యంతో అత్యున్నత స్థాయిలో నిర్మిస్తున్నారు.. శ్రీకాంత్ ఎస్,రెడ్డి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రాన్ని ఆయన అదిరిపోయే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తు న్నారు..శ్రీలీల కథానాయికగా నటిస్తోంది.. సినిమాకు కీలకమైన పవర్‌ఫుల్ పాత్రలో జోజు జార్జ్, అపర్ణా దాస్ నటిస్తున్నట్టు ఇటీవల యూనిట్ అధికారంగా తెలిపింది.. ఇప్పటికే విడుదలైన ప్రచారచిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని సినిమాపై అంచనాలను పెంచే శాయి.. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్ శ్రీలీల పాత్ర వివరాలను తాజాగా యూనిట్ తెలిపింది. ఇందులో ఆమె ఉల్లాసభరితంగా కొంటెగా ఉంటూ అందరి మనసులుదోచుకునే అందమైన చిత్ర పాత్రను పోషిస్తోంది.. తాను పోషిస్తున్న చిత్ర పాత్ర పట్ల శ్రీలీల ఎంతో ఉత్సా హంగా ఉన్నారు.. ఇప్పటిదాకా చిత్రీకరించిన ఆమె పాత్రకు సంబంధించిన సన్నివేశాలన్నీ అద్భుతంగా వచ్చాయని అనానరు. త్వరలోనే ప్రేక్షకుల అంచనాలను రెట్టింపుచేసేలా ఈమూవీ నుంచి అదిరిపోయే యాక్షన్ గ్లింప్స్ విడుదల కానుంది. పివిటి04 ప్రాజెక్టుకు సంబంధించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

# 'మేమ్ ఫేమస్' టీజర్, సాంగ్స్

సరికొత్త కథలతో విభిన్నమైన చిత్రాలు నిర్మించే చాయ్ బిస్కెట్, లహరి ఫిలింస్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం మేమ్‌ఫేమస్.. విడుదలైన టీజర్ మంచి ఆదరణ పొందింది.. ఈసినిమా ప్రమోషన్‌కు విజయ్ దేవరొండ, అనిల్ రావిపూడి , హరీశ్‌శంకర్, నాగచైతన్య వంటి ప్రముఖులు సపోర్ట్‌గా నిలిచి ఈసినిమాకు మరింత హైప్‌క్రియేట్ చేశారు. ఇందులో నటించిన 35 మంది



కొత్తవారితో పాటు, సినిమా కంటెంట్ విడుదలకు ముందే ఫేమస్ అయిపోయింది.. ఈసందర్భంగా శనివారం మేమ్ ఫేమస్ చిత్రం యూనిట్ ధావత్ అనే కార్యక్రమాన్ని ప్రసాద్‌ల్యాబ్స్‌లో నిర్వహించి టీజర్, రెండు పాటలను మీడియాకు ప్రదర్శించింది.. నిర్మాతల్లో ఒకరైన శరత్‌చంద్ర మాట్లాడారు.. కొత్తవారిని లాంచ్ చేయటం ఆనందంగా ఉందన్నారు. గీతా ఆర్ట్స్ రెండు రాష్ట్రాల్లో విడుదల చేస్తోందన్నారు. నిర్మాతల్లో మరొకరు అనురాగ్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల26న ఈచిత్రం విడుదల అవుతుందన్నారు. కార్యక్రమంలోలహరి ఫిలింస్ చంద్రు మనోహర్, రచయిత, దర్శకుడు సుమంత్ ప్రభాస్,సంగీత దర్శకుడు కల్యాణ్ నాయక్, కెమెరా మెన్ శ్యామ్, నటి సిరి రాశి మాట్లాడారు

# స్వచ్ఛమైన తెలంగాణ పల్లె కథ: తురుమ్‌ఖాన్‌లు



తెలుగు పరిశ్రమలోప్రస్తుతం తెలంగాణ మట్టి కథలను తెలంగాణ నేపథ్యంలో వస్తున్న పల్లెకథలను రెండు తెలుగు రాష్ట్రాల సినిమా ప్రేక్షకులు విశేషంగా ఆదరిస్తున్నారు.. ఇదే తరహా తెలంగాణ పల్లె కథలో వస్తున్న చిత్రం తురుమ్ ఖాన్‌లు.. స్టార్‌ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై ఎండి ఆసిఫ్ జానీ నిర్మాతగా వ్యవహరి స్తున్నారు. శివకల్యాణ్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోంది. ఈచిత్రం శంషాబాద్‌లో జరిగిన చివరి షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తిచేసుకుంది.. పల్లెటూరు రివెంజ్ కామెడీ జోనర్‌లో మొదటిసారి మహబూబ్‌నగర్ స్లాంగ్‌లో తెరకెక్కిస్తున్న ఈచిత్రంలో దాదాపు 90శాతం కొత్త నటీనటులే కన్పిం చారు.. చిత్ర దర్శకుడు శివకల్యాణ్‌మాట్లాడారు.. 12 ఏళ్లుగా తెలుగులోఎన్నో సినిమాలకు అసి స్టెంట్ డైరెక్టర్‌గా , డైలాగ్ రైటర్‌గా పనిచేసిన నాకు దర్శకుడిగా మొదటి సినిమాఅన్నారు.. నన్ను నా కథను నమ్మిన నిర్మాత అసిఫ్ జానీకి ఎపుడూ కృతజ్ఞుడిగా ఉంటున్నానని అన్నారు. నిర్మాత ఆసిఫ్ జానీ మాట్లాడుతూ, బలమైన కథ, సహజమైన పాత్రల ఉన్న ఈచిత్రాన్ని క్వాలిటీగా ఊపొందించటానికి ఎక్కడా, ఏమాత్రం కాంప్రమైజ్ అవలేదని అన్నారు..

## పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ను

# జైల్లోనే హత్య చేసేలా కుట్ర!

**ఇస్లామాబాద్, మే 13:** మాజీ ప్రధాని, తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ పార్టీ అధినేత ఇమ్రాన్‌ను జైల్లోనే గుట్టుగా మట్టుబెట్టేందుకు కుట్రలు జరిగాయని ఆయన తరఫు న్యాయవాదులు సంచలనాత్మక ఆరోపణలు చేశారు. ఖాన్ అరెస్టు అక్రమమని, వెంటనే విడుదల చేయాలని పాక్ సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఇమ్రాన్‌తో న్యాయవాదులు భేటీ అయ్యారు.



జైల్లో నిద్రపోనివ్వలేదని, మరుగు వసతి, మంచం లేని ఒక గదిలో ఉంచారని ఇమ్రాన్ తమకు తెలిపినట్లు వారు చెప్పారు. మూత్రవిసర్జనకు కూడా అనుమతించడం లేదని, చిత్రహింసలు పెట్టి నెమ్మదిగా గుండెపోటును ప్రేరేపించే పదార్థాలు, ఇంజెక్షనున్న ఇచ్చారని ఇమ్రాన్ వాపోయినట్లు న్యాయవాదులు తెలిపారు. అరెస్టు అనంతరం ఇస్లామాబాద్‌లోని పోలీస్ లైన్స్‌కు తీసుకెళ్లి ఆహారమైనా ఇవ్వలేదనని ఆరోపించారు. అల్ ఖదీర్ ట్రస్ట్ అవినీతి కేసులో ఇమ్రాన్‌పై ఇస్లామాబాద్ హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం విచారణ జరిపి, రెండువారాల రక్షణాత్మక బెయిల్ మంజూరు చేసింది. ఖాన్ ఈ నెల 9న అరెసున్న అరెస్టు అయిన తర్వాత దాఖలైన ఏ కేసులోనూ ఆయన్ని ఈ నెల 17 వరకు అరెస్టు చేయవద్దని, కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని ఇదే కోర్టులో మరో ధర్మాసనం ఇంకో పిటిషన్‌పై ఆదేశించింది. ఒక హత్య కేసులో ఖాన్‌కు ఇచ్చిన మెయిల్‌ను ఈ నెల 22 వరకు పొడిగిస్తున్నట్లు మూడో ధర్మాసనం ప్రకటించింది. దీంతో ఒకేరోజు వేర్వేరు కేసుల్లో ఇమ్రాన్‌ను తాత్కాలిక ఉపశమనం లభించినట్లయింది. సుప్రీంకోర్టు రక్షణలో ఖాన్‌ను ఉంచి, తదుపరి విచారణ కోసం హైకోర్టులో హాజరుపరచారలని, అక్కడి ఆదేశాలకు కట్టుబడి ఉండాలని పాక్ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించడంతో భారీ భద్రత మధ్య ఆయన్ని పోలీసులు కోర్టుకు తీసుకువచ్చారు. ఖాన్ అనుకూల న్యాయవాది ఒకరు నినాదాలు చేయడంతో ఇద్దరు న్యాయమూర్తులు కొద్దిసేపు కోర్టురూం నుంచి బయటకు వెళ్లిపోయారు. తమ క్లయింట్‌పై ఉన్న అన్ని కేసులను ఒకేచోటకు చేర్చి, వాటిలోని వివరాలేమిటో తెలిపేలా ఆదేశించాలని ఖాన్ న్యాయవాదులు కోరారు. విచారణ ముగిశాక పిటిఐ అధినేత విలేకరులతో తనను అరెస్టు చేసి జైలుకు తీసుకువెళ్లాకే వారెంటు చూపించారని, ఇది ఆటవిక న్యాయమని అన్నారు. కోర్టు వద్దకు ఆయన మద్దతుదారులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు లాఠీఛార్జి చేశారు. బెయిల్ మంజూరైన తర్వాత కూడా రాత్రి పొద్దుపోయేవరకు కోర్టులోనే ఇమ్రాన్ ఉన్నారు. తనను బలవంతంగా అక్కడ ఉంచారని, మళ్లీ ఏదో చేయాలనే దురద్దేశం దాని వెనుక ఉందని వీడియో సందేశం వెలువరించారు. చివరకు పోలీసు ఉన్నతాధికారి వాహనంలో తన భద్రత సిబ్బందితో కలిసి అక్కడినుంచి వెళ్లారు. పాకిస్థాన్‌లో న్యాయం చచ్చిపోయిందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్ర వ్యాఖ్య చేశారు. ఇమ్రాన్‌కు బెయిల్ ఇవ్వడం ద్వారా పాక్ సుప్రీం కోర్టు ద్వంద్వ ప్రమాణాలను చాటుకుందని కేబినెట్ సమావేశంలో విమర్శించారు.

## ప్రపంచదేశాల్లో 68.82 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు
## 68.74 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, మే 13:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు ఇప్పటికీ పెరుగుతూనే ఉన్నాయి. శనివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.82 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 68.74 లక్షల మంది చనిపోయారు. మరో 39, 005 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.06 కోట్లకుపైగా ఉంటే మరో 2.07కోట్లమంది



ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.91 కోట్లకుపైగా ఉన్నాయి. వారిలో 20.56 లక్షలమందిచనిపోయారు. మరో 6306 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.50 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.28 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.71 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,627 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోసతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. మరో 10,125 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మో 8,16,388 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాలపరంగాచూస్తే ఇప్పటివరకూ 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,750 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,78,189 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 27,611 మందిచనిపోయారు. రికవరీలు 1.41 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,722 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1220, మృతులు 11
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,79,402

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1220 కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,79,402కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,31,137మంది కోలుకోగా 18, 009 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5, 31,767చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారిన పడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,217కి చేరగా,80,18,643మంది వరకు కోలుకున్నారు. 1,48,542మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,02,879కి చేరింది.అందులో 68,26,393మంది కోలుకున్నారు. 71,893 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,679కి చేరింది. అందులో 40,46,970మంది కోలుకున్నారు. 40,353మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,10,177కి చేరింది. అందులో 35,71,463మంది కోలుకున్నారు. 38,075మంది మరణించారు.

## కుమారస్వామి తనయుడి పరాజయం
### - తల్లి త్యాగం వృధా

**బళ్లారి, మే 13 :** కర్నాటక ఎన్నికల్లో ఈసారి ఓటర్లు తమ ప్రత్యేకతను చాటుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్తి స్థాయి మెజారిటీ ఇచ్చేందుకు వీలుగా ఓటర్లు ఏకతాటిపై నిలిచారు. మరో సారి అధికారాన్ని చేజిక్కించుకోవాలన్న ప్రయత్నించిన బిజెపి చుక్కలు చూపించగా, తక్కువ సీట్లు సాధించినా కింగ్‌మేకర్‌గా మారాలని, కలిసివస్తే ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోవాలని కలలు కన్న జెడిఎస్‌కు షాక్ ఇచ్చారు. కుమారస్వామి కుమారుడు నిఃల్ కుమారస్వామికి పట్టం కట్టాలని అతని తల్లి అనిత కుమారస్వామి చేసిన త్యాగం కూడా వృధాగా మారింది. గత ఎన్నికల్లో జెడిఎస్ అధినేత కుమారస్వామి తక్కువ సీట్లు సాధించినా, ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజేపీలకు మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో చక్రం తిప్పారు. ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని భావించారు. అయితే అనూహ్య పరాజయాన్ని మూటకటుకున్నారు. ఎన్నికల్లో కుమారస్వామి విజయం సాధించినా అతని తనయుడు నిఃల్ మాత్రం పరాజయం పాలయ్యాడు. ఈ ఎన్నికల్లో నిఃల్ రామనగర నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఈ స్థానానికి అతని తల్లి అనిత కుమారస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈసారి తన తనయుడిని ఎమ్మెల్యేగా గెలివించుకోవాలన్న కోరికతో తన స్థానాన్ని త్యాగం చేసి కుమారుడికి బిఫారం అందించారు. నిఃల్‌పై కాంగ్రెస్ నుంచి ఇక్బాల్ హుస్సేన్, బిజెపి నుంచి గౌతమ్ గౌడ పోటీ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి హుస్సేన్ ఈ స్థానం నుంచి గెలుపొందారు. అయితే నిఃల్ గతంలో లోక్‌సభ ఎన్నికల్లో మాండ్య నియోజకవర్గం నుంచి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అప్పట్లో ఆయనపై స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన సుమలత విజయం సాధించారు. 2018 ఎన్నికల్లో కుమారస్వామి చన్నపట్నం, రామనగర స్థానాల నుంచి పోటీ చేసి రెండు స్థానాల్లో విజయం సాధించారు.

దీనితో రామనగర నియోజకవర్గానికి రాజీనామా చేసి తన భార్య అనితను అభ్యర్థిగా బరిలో దింపి గెలిపించు కున్నారు. ప్రస్తుతం ఈస్థానం కుమారుడు నిఃల్‌కు ఇవ్వగా ఆయన విజయం సాధించలేకపోయారు.

## రాహుల్ యాత్ర చేసిన 36 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలుపు



**బెంగళూరు, మే 13:** కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపులో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కీలక పాత్ర పోషించింది. రాహుల్ పర్యటించిన జిల్లాల్లో పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం 51 నియోజకవర్గాల్లో రాహుల్ యాత్ర చేయగా 36 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. రాహుల్ చేపట్టిన భారత్ జోడో యాత్ర చామరాజనగర్ జిల్లా నుంచి కర్ణాటకలోకి ప్రవేశించింది. తర్వాత మైసూర్, మాండ్య, తుమకూరు, చిత్రదుర్గ, బళ్లారి, రాయచూరు జిల్లాల్లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ ఏడు జిల్లాల్లో మొత్తం 51 నియోజకవర్గాలు ఉన్నాయి. చామరాజనగర్‌లోని 4 నియోజకవర్గాల్లో 3, మైసూర్‌లోని 11 నియోజకవర్గాల్లో 8, మాండ్యలోని 7 నియోజకవర్గాల్లో 5, తుమకూరులోని 11 సీట్లలో 6, చిత్రదుర్గలోని 6 నియోజకవర్గాల్లో 5, బళ్లారిలో 5 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. రాయచూర్‌లోని ఏడింటిలో కాంగ్రెస్ 4 గెలుచుకుంది.

# ఒకేఒక్క రోజు ప్రచారం : లక్ష పైచిలుకు మెజారిటీ
### - సత్తా చాటిన డికె శివకుమార్



**బళ్లారి, మే 13 :** డికె శివకుమార్ పేరు కర్నాటక రాజకీయాల్లో అత్యంత ప్రముఖంగా వినిపిస్తూ ఉంటుంది. రాష్ట్రంలోని పార్టీ అభ్యర్థుల లోనే అత్యంత ధనవంతుడైన శివ కుమార్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్‌గా కొనసాగుతున్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా, కాంగ్రెస్‌కు చిక్కులు వచ్చినా ఆదుకోవడానికి శివకుమార్ ముందుంటారు. ట్రబుల్ షూటర్‌గా పేరొందిన డికె క్యాంపు రాజకీయాలు నిర్వహించడంలో ఆయనకు ఎవ్వరూ సాటిరారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు సుమారు ఏడాది ముందు నుంచే డికె రాజకీయ ఎత్తుగడల్లో, వ్యూహాల్లో బిజీబిజీగా కాలం గడిపారు. రాష్ట్రం మొత్తం పర్యటిస్తూ ఎన్నికల్లో విజయం కోసం అహర్నిశలూ శ్రమించారు. అయితే ఆయన తన స్వంత నియోజకవర్గమైన కనకపురలో మాత్రం పూర్తి స్థాయిలో దృష్టి సారించే అవకాశం లేకుండా పోయింది. అనేక మంది కాంగ్రెస్ అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వారి విజయం కోసం ఆయా నియోజకవర్గాల్లో కాళ్లకు బలపం కట్టుకుని మరీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ తరుణంలో ఆయన నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించేందుకు సమయం సరిపోలేదు. దీనితో కేవలం ఒకే ఒక్క రోజు కనకపురలో పర్యటించి ఓటర్లను, నేతలను కలిసారు. తాను రాష్ట్ర పార్టీ బాధ్యతలు చూస్తున్నందున మరోసారి కలవడానికి కాని, అన్ని ప్రాంతాలు పర్యటించడానికి గాని అవకాశం కలగడం లేదని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఆయన ప్రచారం చేయకపోయినా ఓటర్లు ఆయనకు అండగా నిలిచారు. రాష్ట్రంలో పార్టీ తరపున కీలక బాధ్యతలను నిర్వహిస్తున్న డికెను ఓడించాలని ముందు నుంచీ బిజెపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ వచ్చింది. కనకపుర బిజెపి అభ్యర్థిగా అశోక్ పోటీ చేశారు.

ఆయన నియోజకవర్గంలోనే ఉండి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అయినా ఫలితం దక్కలేదు. కౌంటింగ్ ప్రారంభం నుంచి ప్రతి రౌండ్‌లో డికె తన సత్తా చాటుతూ వచ్చారు. ఏకంగా లక్షకుపై ఓట్ల మెజారిటీతో విజయం సాధించి తన నియోజకవర్గంలో తనకు ఏమేరకు పట్టు ఉందో నిరూపించారు.



## పంజాబ్, యూపి, ఒడిశాలో వెలువడిన ఉప ఎన్నికల ఫలితాలు

**న్యూఢిల్లీ, మే 13:** ఇటీవల పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో నిర్వహించిన ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడు చేపట్టారు. ఈ ఉప ఎన్నికల ఫలితాలు కొద్దిసేపటి కిందట వెలువడ్డాయి. పంజాబ్‌లోని జలంధర్ పార్లమెంట్ నియోజకవర్గానికి నిర్వహించిన ఉప ఎన్నికలోన్ల ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి సుశీల్ కుమార్ రింకూ విజయం సాధించారు. కాంగ్రెస్ ఎంపి సంతోష్ సింగ్ మరణంతో జలంధర్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక జరిపారు. ఒడిశాలోని జార్సుగూడ అసెంబ్లీ నియోకవర్గం ఉప ఎన్నికల్లో బిజెడి విజయం సాధించింది. బిజెడి అభ్యర్థి దీపాలీ దాస్ గెలిచారు. ఇక్కడ సిట్టింగ్ స్థానాన్ని బిజూ జనతాదళ్ నిలబెట్టుకుంది. ఇక, ఉత్తరప్రదేశ్‌లో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నిక నిర్వహించగా రెండు చోట్ల అప్నాదళ్‌నే విజయం వరించింది. యుపిలో సువార్, ఛన్బే అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిపారు. సువార్‌లో అహ్మద్ అన్సారీ నెగ్గారు. సమాజ్‌వాది పార్టీ సీనియర్ నేత అజామ్‌ఖాన్ తనయుడు అబ్దుల్లా అజామ్ ఖాన్‌కు కోర్టు 15 ఏళ్ల నాటి కేసులో రెండేళ్ల జైలు శిక్ష విధించడంతో సువార్‌లో ఉప ఎన్నిక నిర్వహించారు. ఛన్బే నియోజకవర్గంలో రింకీ కోలే గెలిచారు. యుపిలో అప్నాదళ్ అధికార బిజెపికి భాగస్వామిగా ఉంది.

## నియోజకవర్గంలో అడుగుపెట్టకపోయినా గెలుపు వరించింది
### - ధార్వాడ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి అదృష్టం

**బళ్లారి, మే 13 :** ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే నెలల తరబడి ప్రచారం చేయడమే కాకుండా పోలింగ్‌కు ముందు రేయింబవళ్లు చమటోడ్చినా గెలుపు అవకాశాలు అంతంత మాత్రంగా ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో కనీసం నామినేషన్ వేయడానికి కూడా వెళ్లకుండా, ప్రచారం చేయకుండా కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఏకంగా 18 వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తాడు. కర్నాటకలోని ధార్వాడ రూరల్ నియోజకవర్గంలో వినయ్ కులకర్ణి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. రెండు సార్లు ఎమ్మెల్యేగాను, ఒకసారి మంత్రిగాను ఆయన అక్కడి ప్రజలకు సేవలందించారు. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ కులకర్ణికి అనేక సమస్యలు చుట్టుముట్టాయి. ఒక హత్యకేసులో ఆరోపణలు ఉండటంతో కోర్టు ఉత్తర్వుల కారణంగా ఆయన కనీసం నామినేషన్ వేసే సమయంలో కూడా ప్రత్యక్షంగా హాజరు కావడానికి వీలులేకుండా పోయింది. ఆయన తరపున బంధువులు, కార్యకర్తలు హాజరై నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. అనంతరం ధార్వాడ జిల్లా కలెక్టర్ యోగీష్ గౌడ హత్య కేసులో ఆరోపణలు ఆయనను ధార్వాడ జిల్లాలోకి ప్రవేశించకూడదని కోర్టు నిషేదాజ్ఞలు జారీ చేసింది. ఎన్నికల ప్రచారానికి అనుమతి ఇవ్వాలని కోర్టుకు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయింది. దీనితో ఆయన ప్రత్యక్షంగా ఓటర్లను కలిసే అవకాశం కోల్పోయారు. ప్రత్యర్థి, బిజెపి అభ్యర్థి అమృత్ అయ్యప్ప దేశాయ్‌కి ఈ అంశం సానుకూలంగా మారడంతో ఆయన పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించుకునే అవకాశం కలిగింది. దేశాయ్‌ని గెలిపించాలని బిజెపీ అగ్రనేతలు ఈ నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటించారు. సిఎం బసవరాజ్ బొమ్మై, నటుడు సుదీప్, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, సీనియర్ నేత యడియూరప్ప, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ వంటి నేతలు పర్యటించారు. దీనితో కులకర్ణి విజయావకాశాలపై అనుమానాలు వ్యక్తం అయ్యాయి. కోర్టు ఉత్తర్వుల కారణంగా కులకర్ణి జిల్లాలోకి అడుగుపెట్టే అవకాశం లేకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. అభ్యర్థిగా బరిలో ఉన్న కులకర్ణి సోషల్ మీడియా ద్వారా ఓటర్లకు చేరవయ్యేందుకు ప్రయత్నించారు. వీడియోలు, ఆడియోల ద్వారా ఓటర్లను అభ్యర్థించారు. కోర్టు ఉత్తర్వుల కారణంగా తాను ప్రత్యక్షంగా మీ ముందుకు రాలేకపోతున్నానని విన్నవించుకుంచుకున్నారు. దీనితో ఆయన పట్ల ఓటర్లు సానుభూతి వ్యక్తం చేశారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున కులకర్ణి తరపున ప్రచారంలో పాల్గొన్నారు. అయితే అనూహ్యంగా విజయం కులకర్ణికి వరించింది. ప్రత్యర్థిపై భారీ విజయాన్ని సాధించారు. బిజెపి అభ్యర్థి అమృత్ అయ్యప్ప దేశాయ్‌కు 70 వేల 546 ఓట్లు రాగా, కులకర్ణికి ఏకంగా 88 వేల 660 ఓట్లు పోలయ్యాయి. దీనితో సుమారు 18 వేల 114 ఓట్ల మెజారిటీతో కులకర్ణి విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.



## గాజాలో మళ్లీ మొదలైన దాడులు

**గాజాసిటి, మే 13:** ఇజ్రాయెల్ సైన్యం, పాలస్తీనా మిలిటెంట్ల మధ్య ఉద్రిక్తతలు మరింత రాజుకున్నాయి. కాల్పుల విరమణ కోసం ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ ఘర్షణలు ఆగడంలేదు. శుక్రవారం పాలస్తీనా మిలిటెంట్లు జెరూసలేంపైకి రాకెట్లు ప్రయోగించారు. అందుకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు గాజాస్ట్రిప్‌లోని ఉగ్రవాద స్థావరాలపై విరుచుకుపడ్డాయి. ఇందులో ఇద్దరు పాలస్తీనావాసులు చని పోయారని స్థానిక అధికారులు తెలిపారు. ఒక అపార్ట్‌మెంట్‌లోని ఏడో అంతస్థు మంటల్లో చిక్కుకుందని పేర్కొన్నారు. గాజాస్ట్రిప్‌లోని ఇజ్రాయెల్ బలగాలకూ..ఇస్లామిక్ జిహాదీలకు మధ్య మంగళవారం ఘర్షణలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. శుక్రవారం గాజా నుంచి జెరూసలేం దిశగా జిహాదీలు రాకెట్లను ప్రయోగించిన ఘటనలో ఎంతమంది చనిపోయారన్నది ఇంకా వెల్లడి కాలేదు. ఒక రాకెట్ ఇజ్రాయెల్ ఆధీనంలోని బాత్ అయిన్ సెటిల్‌మెంట్ సమీపంలో ఖాళీ ప్రదేశంలో పడింది.

## ఆరోసారి గెలిచిన కాంగ్రెస్ కురువృద్ధుడు అప్పాజీ

**దావణగేరే, మే 13:** కాంగ్రెస్ కురువృద్ధుడు 92 ఏళ్ల శివశంకరప్పఎన్నికల్లో వరుసగా నాలుగోసారి గెలిచారు. 92ఏళ్లవ్యక్తికి టికెట్ ఇస్తే గెలిచి ఆయనేంచేస్తాడని పార్టీలోనే ఆయనకు టికెట్ ఇచ్చినపుడు గుసగుసలు వినిపించాయి. అయితే టికెట్‌సాధించి దావణగేరే దక్షిణ నియోజకవర్గంనుంచి సుమారు 28 వేల ఓట్ల మెజారిటతో గెలుపొంది చరిత్ర సృష్టించారు కాంగ్రెస్ అభ్యర్థి శివశంకరప్ప.తనకు టికెట్ ఇవ్వడంపై వ్యాఖ్యలుచేసిన వారికి ధీటుగా కౌంటర్ ఇచ్చారు. నేను రేసుగుర్రాన్ని అని అందుకే కాంగ్రెస్ పార్టీ నాకు టికెట్ ఇచ్చిందని,భారీ మెజార్టీతోగెలుస్తానని చెప్పారు. మాటల్లోనే కాదు చేతల్లోనూ చూపించారు. సుమారు 28 వేల ఓట్లమ ఎజార్టీతో ఆయన గెలుపొందారు. కర్ణాటక ఎన్నికల చరిత్రలోనే కురు వృద్ధునిగా బరిలోకి దిగిన శంకరప్ప(అప్పాజీ)మరోసారి గెలిచి తన సత్తాచూపించారు. శివశంకరప్పకు



84,298 ఓట్లురాగా ఆయన సమీప బిజెపి అభ్యర్థి అజయ్‌కుమార్‌కు 56,410 ఓట్లు వచ్చాయి. శామనూరు శివశంకరప్ప 1994లో రాజకీయాల్లోకివచ్చారు. అదే ఏడాది దావణగెరె నియోజకవర్గంనుంచి తొలిసారి గెలిచారు. 1999లో లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి చవిచైసిన ఆయన 2004లో మరోసారి దావణగేరేనుంచి పోటీచేసి గెలిచారు. 2008నుంచి దావణగెరె దక్షిణ నియోజకవర్గంనుంచి పోటీలో ఉన్నారు. 2న013,2018, 2023లో వరుసగా గెలిచి మొత్తం ఆరుసార్లు ఎమ్మెల్యే అయ్యారు. ఈ ఎన్నికల్లో శివశంకరప్పకు పోటీగా అజయ్‌కుమార్‌ణు బిజెపి నిలిపింది. నియోజకవర్గంలోమెజార్టీ ఓటర్లు ముస్లింలతో అజయ్‌కు మంచి సంబంధాలున్నాయి. బిజెపి విజయం ఖాయం అనుకున్నారు. కానీ నియోజకవర్గ ఓటర్లు అప్పాజీ అని పిలుచుకునే శివశంకరప్పకే మళ్లీ పట్టంకట్టారు.

## సిద్ధరామయ్యవైపే అధిష్ఠానం మొగ్గు?

**బెంగళూర్, మే 13:** కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు కైవసం చేసుకొని అధికారాన్ని చేపట్టనుండగా..ముఖ్యమంత్రి పదవికి ఎవరిని ఎంపిక చేస్తారన్నది ఇప్పుడు ఆ పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. సిఎం పదవి కోసం మాజీముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ డికె శివకుమార్ మధ్య పోటీ నెలకొన్నదన్న వార్తల నేపథ్యంలో ఊహాగానాలు జోరందుకున్నాయి. కాంగ్రెస్ అధిష్ఠానం సిద్ధరామయ్యవైపే మొగ్గ చూపుతున్నట్లు తెలుస్తోంది. సిద్ధరామయ్యను ప్రజాదరణ ఉన్న నేతగా ఆ రాష్ట్రంలోని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వెనకబడిన



కురుబ సామాజిక వర్గానికి చెందిన నేతగా సిఎం పదవికి సిద్ధరామయ్యనే ఎంపిక చేయాలని అధిష్ఠానం యోచిస్తున్నట్లు సమాచారం. 2024 లోక్‌సభ ఎన్నికలకు పార్టీకి ఓబీసి వర్గాల్లో ఆదరణను పెంచుకునేందుకు సిద్ధరామయ్యనే ఎంపిక చేస్తారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే, కర్నాటకలో పార్టీని విజయతీరాలకు చేర్చడంలో డికె శివకుమార్ కీలక పాత్ర పోషించారన్న టాక్ కూడా ఉంది. ట్రబుల్ షూటర్‌గా కూడా కాంగ్రెస్ శ్రేణుల్లో డికెకు పేరుంది. పార్టీకి నిధులు సమకూర్చడంలోనూ డికెదే కీలక పాత్రగా చెబుతున్నారు. అంతేగాక కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి దాడులను ఎదుర్కొని నిలిచిన నేతగా కూడా డికె పట్ల ఆ పార్టీ శ్రేణుల్లో సానుభూతి ఉంది. దాంతో, సిఎం పదవికి ఎవరిని నిర్ణయిస్తారనేది స్పష్టంగా చెప్పలేని పరిస్థితేనన్నది గమనార్హం.

## టైటిల్ 42 ఎత్తివేత.. అమెరికా సరిహద్దుల్లో జనం జాతర

**వాషింగ్టన్, మే13:** అమెరికాలో ఆశ్రయం కోరేవారిపై టైటిల్ 42 పేరుతో ఇప్పటివరకు కొనసాగిన ఆంక్షలు ముగిశాయి. దీని స్థానంలో కొత్త శరణార్థి విధానాన్ని అమెరికా ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. మెక్సికోతో పాటు ఇతర దేశాల నుంచి అమెరికాకు శరణార్థుల తాకిడి గత కొన్నేళ్లుగా విపరీతంగా పెరుగుతున్న విషయం తెలిసిందే. వీటిని కట్టడి చేసేందుకు అమెరికా ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది.



మెక్సికోతోపాటు ఇతర దేశాల నుంచి అమెరికా శరణార్థుల తాకిడి గత కొన్నేళ్లుగా విపరీతంగా పెరుగుతున్న విషయం తెలిసిందే. వీటిని కట్టడి చేసేందుకు అమెరికా ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతూనే ఉంది. ఈ క్రమంలో కొవిడ్ 19 విజృంభణ సమయంలో శరణార్థులపై టైటిల్ 42 పేరుతో అమెరికా విధించిన ఆంక్షల గడువు మే 11తో ముగిసింది. దీని స్థానంలో బైడెన్ ప్రభుత్వం కొత్త విధానం తీసుకురావడంతో అమెరికా సరిహద్దుకు భారీ సంఖ్యలో వలసదారులు తరలివస్తున్నారు. కరోనావేళ అత్యవసర ఆరోగ్య పరిస్థితిలో అమెరికా ప్రభుత్వం టైటిల్ 24 నిబంధనను తీసుకొచ్చింది. 2020 మార్చి నెలలో ట్రంప్ ప్రభుత్వం తెచ్చిన ఈ విధానం ప్రకారం అమెరికా మెక్సికో సరిహద్దుకు వచ్చే వలసదారులను తిరిగి వెనక్కి పంపించడంతోపాటు శరణుకోరడాన్ని తిరస్కరించవచ్చు. ఇది అమల్లోకి వచ్చినప్పటి నుంచి సుమారు 28 లక్షల మంది వలసదారులను తిరస్కరించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. అయితే శరణార్థులను నిలువరించినప్పటికీ చట్టపరమైన చర్యలు లేకపోవడం వచ్చినవారే మళ్లీ మళ్లీ వచ్చేందుకు కారణమయింది. జోబైడెన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టైటిల్ 42ను పక్కనపెట్టాలని నిర్ణయించింది. కొవిడ్ ఆంక్షలు సైతం సడలించిన నేపథ్యంలో దీని స్థానంలో కొత్త నియమాలు తీసుకువస్తామని ప్రకటించారు. రిపబ్లికన్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు మాత్రం పాత విధానాన్నే కొనసాగించాలని కోరాయి. అయినప్పటికీ బైడెన్ ప్రభుత్వం కొత్త విధానానికే కట్టుబడడంతో టైటిల్ 42 గడువు మే 11తో ముగిసింది. బైడెన్ ప్రభుత్వం తీసుకొచ్చే కొత్త నిబంధనల ప్రకారం ఎవరైనా అమెరికాకు వచ్చి శరణుకోరవచ్చు. ఇలా వచ్చేవారంతా ముందస్తుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వివిధ దేశాల నుంచి వచ్చేవారిని అమెరికా, మెక్సికో సరిహద్దులో పరీక్షిస్తారు. జాతి, మతం తదితర కారణాలతో స్వదేశంలో వేధింపుల భయం ఉందని చెప్పి ఆశ్రయం కోరేవారిని సరిహద్దులోనే ఇంటర్వ్యూ చేసి వారి అర్హతను తేల్చుతారు. ఒకవేళ ఎవరైనా అక్రమంగా సరిహద్దు దాటి ప్రవేశిస్తే మాత్రం అయిదేళ్లపాటు తిరిగి రానివ్వరు. అలా వచ్చినవవారు క్రిమినల్ విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుంది. గతంలో వలసదారులు అక్రమంగా ప్రవేశించి శరణు కోరితే పరిశీలించి అనుమతి ఇచ్చేవారు.

## మాజీ సిఎం జగదీష్‌షెట్టార్‌కు తప్పని ఓటమి
## పార్టీ మారినా ఆదరించని ఓటర్లు

**బెంగళూరు, మే 13:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వెల్లువలాంటి విజయం నమోదుచేస్తే ఆరుపర్యాయాలు ఎమ్మెల్యేగా కొనసాగిన మాజీ సిఎం జగదీష్‌షెట్టార్‌కు మాత్రం ఓటమి ఎదురయింది. హుబ్లి ధార్వాడ్ సెంట్రల్ నియోజకవర్గంనుంచి పోటీచేసిన షెట్టార్‌బిజెపి అభ్యర్థి మహేశ్ తెంగినకాయ్‌చేతిలో 30 వేల ఓట్లతో ఓటమి చవిచూసారు. ఎన్నికలకు ముందు బిజెపి ఆయనకుటికెట్‌నిరాకరించడంతో ఆయన కాంగ్రెస్ పార్టీలోచేరి హుబ్బలిస్థానంనుంచి పోటీచేసారు.



ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన షెట్టార్ సిఎంగా కూడా పనిచేసారు. ఎన్నికల సమయంలో ముందునుంచి షెట్టార్‌పేరు నలుగురతూనే వచ్చింది. ఎఐసిసి అద్యక్షుడు ఖర్గే మాట్లాడుతూ షెట్టార్‌కాంగ్రెస్‌లోకి రావడం పార్టీకి మరింత శక్తినిచ్చిందని, భారీ మెజార్టీ సాధించి తీరుతామని క్రటించారు. అయితే బిజెపి మాత్రం షెట్టార్‌కు ఓటమి తప్పదని ముందునుంచీ చెపుతూనే వచ్చింది. మాజీ సిఎం యెడియూరప్ప మాట్లాడుతూ షెట్టార్ పార్టీ మారి తప్పుచేసారని పేర్కొన్నారు. మేం ఆయనకు రాజ్యసభ సభ్యత్వం కల్పించి కేంద్ర మంత్రిగాచ ూడాలనుకున్నామని, అమిత్‌షా కూడా షెట్టార్‌తో మాట్లాడారన్నారు. అయితే జగదీశ్ పార్టీని వీడి తప్పుచేసారని ప్రతి నిమిషం ఆయనకు చిత్తశుద్ధితో మద్దతిచ్చామని యెడియూరప్ప చెప్పారు.

# లక్నో దెబ్బకు తేలిపోయిన సన్‌రైజర్స్!

## ఏడు వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్ విక్టరీ



**హైదరాబాద్:** ఐపిఎల్ 2023సీజన్‌లోసన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లేఆఫ్ ఆశలకు గండిపడింది. ఉప్పల్ మైదానంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్‌జెయింట్స్ హిట్టర్ల దెబ్బకు సన్‌రైజర్స్ బౌలర్లు తేలిపోయారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన హైదరాబాద్ టీమ్ 182 పరుగులుచేయగా ఛేదనలో ప్రేరక్ మన్కడ్ 64 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 45 బంతుల్లో ఏడు ఫోర్లు, రెండు సిక్సులు సాధించాడు. నికోలస్ పూరన్ 44 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 13 బంతుల్లో మూడుఫోర్లు, నాలుగు సిక్స్‌లతో చెలరేగడంతో లక్నోటీమ్ 19.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని సులువుగాఛేదించింది. సీజన్‌లో 11వ మ్యాచ్ ఆడిన హైదరాబాద్‌కి ఇది ఏడో ఓటమి కాగా మూడు మ్యాచ్‌లను మాత్రమే లీగ్‌దశలో హైదరాబాద్ ఆడుతుంది. ఈ మూడింట్లోగెలిచినా ప్లే ఆఫ్స్‌కు కష్టమే. మరోవైపు 12వ మ్యాచ్ ఆడిన లక్నోజట్టు ఐదో విజయంతో పాయింట్ల పట్టికలో టాప్ నాలుగులో దూసుకుపోయింది. 183 పరుగుల ఛేదనలో లక్నోటీమ్‌కి పేలవమైన ఆరంభం లభించింది ఓపెనర్ కైల్‌మేయర్స్ 14 బంతులలో కేవలం రెండు పరుగులకే ఔట్ అయ్యాడు. మరో ఓపెనర్ డికాక్‌కూడా 19 బంతుల్లో 29 పరుగులుచేసి వికెట్‌సమర్పించాడు. మూడోనెంబరులో వచ్చిన మన్కడ్‌చివరివరకు క్రీజులో నిలిచి బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. అతనికి మిడిల్ ఓవర్లలో మార్కస్ స్టొయినిస్ 40 పరుగులతో కొంత ఊరటనిచ్చాడు. ఇన్నింగ్స్ 16వ ఓవర్ వేసిన స్పిన్నర్ అభిషేక్‌శర్మ బౌలింగ్‌లో రెండు సిక్సర్లుకొట్టి మూడో బంతికి స్టొయినిస్ ఔట్ అయిపోగా తర్వాతక్రీజులోకి వచ్చిన పూరన్ వరుసగా మూడు సిక్సర్లు బాదేశాడు. దాంతో ఆ ఓవర్‌లో 31 పరుగులు వచ్చాయి ఇక్కడే మ్యాచ్ లక్నోవైపు మలుపు తిరిగింది. అంతకుముందు హెన్రిచ్‌క్లాసెన్ 47 పరుగులు, అన్‌మోల్‌ప్రీత్‌సింగ్ 36 పరుగులు చేశారు. అబ్దుల్‌సమద్ 37 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మొదట బ్యాటింగ్‌చేసిన హైదరాబాద్ టీమ్ ఆరువికెట్లనష్టానికి 182 పరుగులుచేసింది. లక్నోబౌలర్లలో కృనాల్‌పాండ్యా రెండు, యుద్వీర్, ఆవేశ్‌ఖాన్, యశ్‌ఠాకూర్, మిశ్రా తలో వికెట్‌తీశారు.



# ఉప్పల్‌లో కైల్‌మేయర్స్ వింత నోబాల్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఆల్‌రౌండర్ కైల్‌మేయర్స్ వింత నోబాల్ విసిరాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఉప్పల్‌లో జరిగిన మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్ రెండో ఓవర్‌ని కైల్‌మేయర్స్ వేశాడు. ఆ ఓవర్‌లోని ఐదో బంతిని ఓపెనర్ అభిషేక్‌శర్మ మిడ్‌వికెట్‌దిశగా హిట్‌చేసి సింగిల్ తీయగా ఆ బంతిని నోబాల్‌గా అంపైర్ ప్రకటించాడు. దాంతో కైల్ మేయర్స్ తానుచేసిన తప్పు ఏంటో అర్థంకాక అంపైర్‌వైపు చూశాడు. ఐదో బంతిని క్రీజులోపలే పాదం ఉంచి విసిరాడు. అలాగే బీమర్‌కూడా కాదు. మరి ఎందుకు నోబాల్ ఇచ్చారని ప్రశ్నార్థకంగామేయర్స్ చూశాడు. అయితే రిప్లేలోకానీ అసలు విషయం అతనికి తెలియరాలేదు. కైల్‌మేయర్స్ బంతిని విసిరే క్రమంలో రిటర్న్ క్రీజుపై పాదం ఉంచాడు. వికెట్లకు అటూ ఇటూ ఉండే రిటర్న్ క్రీజుపై పాదం ఉంచి బౌలర్ బంతి విసరకూడదు. రూల్ 21.5.1 ప్రకారం అలా బౌలర్ రిటర్న్‌క్రీజులో పాదం ఉంచి బంతిని విసిరితే దాన్ని బ్యాక్‌ఫుట్‌నోబాల్‌గా అంపైర్లుప్రకటిస్తారు. అలాగే ఫ్రీ హిట్‌ఛాన్స్‌కూడా బ్యాటింగ్ టీమ్‌కి ఇస్తారు. ఈరోజు మ్యాచ్‌లో కైల్‌మేయర్స్ విసిరిన ఫ్రీహిట్ బంతికి అన్‌మోల్‌ప్రీత్‌సింగ్ కనీసం ఒక్కపరుగుకూడా చేయలేకపోయాడు. లక్నో సూపర్‌జెయింట్స్ టీమ్‌లో ఓపెనర్‌గా ఆడుతున్న కైల్‌మేయర్స్ బౌలర్‌గా కూడా సత్తాచాటుతున్నాడు. పవర్‌ప్లేలోనేకాదు డెత్‌ఓవర్లలోనూ ఆ వెస్టిండీస్ ఆల్‌రౌండర్ లక్నో టీమ్‌కి సాయంచేస్తున్నాడు. అయితే పొదుపుగా బౌలింగ్‌చేస్తున్నా వికెట్లు తీయలేకపోతున్నాడు.

# ఆ సెంచరీ తర్వాత అతికష్టంగా నవ్వాను

## తన మనోగతం వెల్లడించిన కోహ్లీ



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2022లో అఫ్ఘనిస్తాన్‌పై సెంచరీ సాధించిన తర్వాత అతికష్టంగా నవ్వానని టీమిండియా మాజీ సారథి విరాట్‌కోహ్లీ గుర్తుచేసుకున్నాడు. ఈ సెంచరీకోసం తాను రెండేళ్లకుపైగా నిరీక్షించి వాల్సివచ్చిందని, ఎన్నో బాధలు ఎదుర్కొనాల్సి వచ్చిందని తెలిపాడు. 2019 బంగ్లాదేశ్‌పై టెస్ట్ సెంచరీ తర్వాత విరాట్ మూడేళ్ల పాటు ఒక్కసెంచరీ కూడా చేయలేక పోయాడు. అర్ధసెంచరీలు సాధించినా వాటిని సెంచరీలుగా మార్చడంలో విఫలం అయ్యాడు. ఈ క్రమంలోనే కెప్టెన్సీ కూడా కోల్పోయిన కోహ్లీ జట్టులో చోటుకోల్పోయే ప్రమాదాన్ని తెచ్చుకున్నాడు. నెలరోజులపాటు ఆటకు దూరంగా ఉన్న కోహ్లీ గత ఏడాది టి20 ఫార్మాట్‌లోజరిగిన ఆసియాకప్‌లో అఫ్ఘనిస్తాన్‌పై సెంచరీసాధించాడు. అంతర్జాతీయ టి20ల్లో కోహ్లీకి తొలి శతకం కూడా అదేకావడం విశేషం. ఇది విరాట్‌కోహ్లీకి 71వ అంతర్జాతీయ సెంచరీ. ఆ తర్వాత వన్డేల్లోకూడా వెంటవెంటనే సెంచరీలు చేసి పాత కోహ్లీని గుర్తుచేశాడు. ఒక టివిలో ప్రసారం అవుతున్న రెడ్‌బుల్ స్పోర్ట్ అనే కార్యక్రమంలో విరాట్‌కోహ్లీ ఆ సెంచరీని మళ్లీ గుర్తుచేసుకున్నాడు. 94 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఒక్కటే అనుకున్నానని, ఎలాగైనా సెంచరీ సాధించాలని తర్వాత బంతిని సిక్స్‌గా మలిచానని, సెంచరీ పూర్తికాగానే అతికష్టంగా నవ్వానని, ఎందుకంటే దాదాపు రెండేళ్లకుపైగా దీనికోసం ఎదురుచూసానని ఇందుకేనా నేను బాధపడిందని అప్పుడు అనిపించిందని కోహ్లీ అన్నాడు. ప్రస్తుతం 75 సెంచరీలు, వన్డేల్లో 46, టెస్టులు 26, టి20ల్లో ఒకటితో ఉన్న కోహ్లీ సచిన్ వందసెంచరీల రికార్డును దాటలంటే ఇంకా 25 సెంచరీలు చేయాలి. వన్డేల్లో మరోనాలుగుచేస్తే సచిన్ 49 సెంచరీలరికార్డును లాగేస్తాడు. వన్డే ప్రపంచకప్, ఆసియాకప్‌లున్నందున సచిన్‌రికార్డుబ్రేక్ చేయడం పెద్ద కష్టమేమీ కాదని కోహ్లీ ఫాన్స్ అంచనాలు వేస్తున్నారు.

# సైబర్‌క్రైమ్‌కు సచిన్ ఫిర్యాదు



**ముంబయి:** తన పేరును అక్రమంగా ఉపయోగిస్తూ దుర్వినియోగంచేస్తున్న ఒక మెడికల్‌కంపెనీపై టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఫిర్యాదుచేశాడు. సచిన్ అనుమతిలేకుండా ఆతడి ఫోటోలతోపాటు వాయిస్‌ను కూడా ప్రమోషన్స్ కోసం ఈ మెడికల్‌కంపెనీ ఉపయోగించుకుంటున్నట్లు తేలింది. ఈ మెడికల్ కంపెనీపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సచిన్ టెండూల్కర్ సైబర్ పోలీసులను ఆశ్రయించాడు. సచిన్‌హెల్త్ డాట్‌ఇన్ పేరుతో డ్రగ్‌కంపెనీ వెబ్‌సైట్‌నేర్పాటుచేసింది. సచిన్‌ఫోటోను ఉపయోగిస్తూ తమ సంస్థకు చెందిన మెడికల్ ఉత్పత్తులను అమ్ముతున్నట్లు సమాచారం. సచిన్ వాయిస్‌ను డబ్బింగ్‌ద్వారా ఉపయోగిస్తూ ప్రమోషన్స్ చేస్తున్నట్లు తెలుస్తోంది. తనపేరును ఉపయోగించుకునేలా ఈ సంస్థకు సచిన్‌కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిసింది. తన అనుమతిలేకుండా పేరుతో పాటు వాయిస్ ఫోటోగ్రాఫ్స్ వాడుతున్న మెడికల్ కంపెనీపై చర్యలు తీసుకోవాలంటూ సచిన్ వెస్ట్ రీజియన్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదుచేశాడు. సచిన్ వన్డేలకు 2012లోను, టెస్ట్‌లకు 2013లోను రిటైర్‌మెంట్‌ప్రకటించాడు. అయినా ఆటడికి ఉన్న ఇమేజ్‌మాత్రం తగ్గలేదు. ప్రస్తుతం ఒక్కోబ్రాండ్ ప్రమోషన్‌కోసం సచిన్ ఏడునుంచి ఎనిమిదికోట్ల వరకూ తీసుకుంటున్నట్లు సమాచారం. కోహ్లీ,ధోనీ తర్వాత బ్రాండ్స్‌ద్వారా అత్యధికంగా ఆదాయాన్ని ఆర్జిస్తున్న క్రికెటర్‌గా సచిన్‌నిలుస్తున్నాడు.

# ఎయిర్‌పోర్టులో చాహల్ అల్లరి

**న్యూఢిల్లీ:** యుజ్వేంద్రచాహల్ క్రికెట్ అభిమానులకు ప్రత్యేకించి పరిచయం చేయనవసరంలేని పేరు. తన స్పిన్ మాయాజాలంతో టీమిండియాకు ఎన్నో మరుపురాని విజయాలు తెచ్చాడు. ఐపిఎల్ లీగ్‌లో అత్యధిక వికెట్లుతీసిన ఆటగాళ్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. మైదానంలో తన బౌలింగ్‌తో ఆకట్టుకునే ఈస్పిన్నర్ తన చేష్టలతో అభిమానులను ఎంటర్‌టైన్‌చేస్తాడు. సోషల్‌మీడియాలోనూ చాలా యాక్టివ్. ఈ ఐపిఎల్‌లోతన తోటిఆటగాడైన రూట్‌తోకలిసి డ్యాన్స్‌చేసిన వీడియో నెట్టింట వైరల్ అయింది. తాజాగా రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న చాహల్‌జోరూట్‌తో కలిసి మరో సరదాలీలచేశాడు. చూసేందుకు చిన్నగా కనిపించే చాహల్ ఎయిర్‌పోర్ట్‌లో సూట్‌కేస్ ట్రాలీలో ప్రయాణం చాడు. ఇదంతా ఆది ఆశ్చర్యపోవడం మనవంతవుతుంది. రాజస్థాన్ రాయల్స్ ఆటగాడు జోరూట్ చాహల్ కూర్చుని ఉన్న సూట్ కేసును తోసుకుంటూ వెళుతున్నాడు. దానిపై కూర్చుని చాహల్‌చేసే చేష్టలుచూపరులను ఆకట్టుకుంటున్నాయి.

# లండన్‌లో ఆసియాకప్!

## పాక్ బోర్డు కొత్త ప్రతిపాదన



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ ఆతిథ్యంపై గడచిన కొన్నిరోజులుగా ఆసియా క్రికెట్ కౌన్సిల్ సభ్యదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరడంలేదు. షెడ్యూలు ప్రకారం ఈ మెగా టోర్నీ పాకిస్థాన్‌లో జరగాల్సి ఉండగాభద్రతా కారణాల రీత్యా భారత్ పాక్‌లో అడుగుపెట్టేది లేదని చెప్పింది. దీనితో మరో ఆప్షన్ లేని పాక్ టీమిండియా ఆడే మ్యాచ్‌లను తటస్థ వేదికపై అంటే యుఎఇలో నిర్వహిస్తామని ప్రతిపాదిస్తూనే వన్డేప్రపంచకప్‌కోసం తాముకూడా భారత్‌లో పర్యటించమని మెలికపెట్టింది. తాము భారత్‌లో జరిగే ప్రపంచకప్‌లో పాల్గొనాలంటే టీమిండియా సైతం పాక్‌లో ఆసియా కప్ మ్యాచ్‌లు ఆడాలని ప్రకటించింది. ఈమధ్యలో ఎసిసి మిగతా సభ్యదేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్‌లు యుఎఇలో ఆసియాకప్ జరిగే రోజుల్లో ఎండ తీవ్రత ఎక్కువ ఉంటుందని, యుఎఇలో ఆడలేమని ప్రకటించాయి. ఈ పరిస్థితుల్లో పిసిబి చీఫ్ నజమ్‌సేథి కొత్తప్రతిపాదన తెచ్చాడు. ఆతిథ్య హక్కులు తమవే కాబట్టి వేదికను ఎంచుకునే అధికారం తమకే ఉంటుందని చెపుతూ ఆసియాకప్ 2023ను పాక్, యుఎఇ, శ్రీలంకల్లో కాకుండా ఇంగ్లండ్‌లోనిర్వహిస్తే బాగుంటుందన్నాడు. పిసిబి బాస్‌కొత్తప్రతిపాదనపై ఇపుడు ఎసిసి సభ్యదేశాల స్పందన ఎలా ఉంటుందన్నది ఇపుడు అంతుబట్టకుండా ఉంది.

# మింట్ నుంచి నేరుగా స్వచ్ఛమైన వెండి, పసిడి

**న్యూఢిల్లీ, మే 13:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ క్రమంలో చాలా మంది తమ డబ్బును సురక్షితమైన స్వర్గంగా భావించే బంగారంలోకి మళ్లిస్తున్నారు. పైగా భారతీయులకు బంగారానికి మధ్య ఉన్న సంబంధం విడదీయలేనిది. ఈ క్రమంలో బంగారం, వెండి కొనుగోలును సులభతరం చేసేందుకు భారత ప్రభుత్వం మంచి అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చింది. ప్రజలు ఇప్పుడు నేరుగా భారత ప్రభుత్వ మింట్ నుంచి గోల్డ్, సిల్వర్ నాణేలను కొనుగోలు చేయవచ్చు. ఈ క్రమంలో పసిడి ప్రియులు 2.5 గ్రాముల నుంచి 100 గ్రాముల వరకు నాణేల ధరలను కనుగొనవచ్చు. ఎవరైనా స్వచ్ఛమైన బంగారం, వెండిని కొనుగోలు చేయాలనుకునే కస్టమర్లు నేరుగా ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసుకోవచ్చు. దేశంలోని ముంబై, ఢిల్లీ, హైదరాబాద్, నోయిడా, కోల్‌కత్తాలోని ఐదు ప్రదేశాల్లో మింట్ విక్రయ కేంద్రాలను సందర్శించి నేరుగా కొనుగోలు చేయవచ్చు. అలాగే భారతీయ ప్రభుత్వ మింట్ అధికారిక డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ ఇండియా గవర్నమెంట్ డాట్‌ఇన్ నుంచి వినియోగదారులు బంగారం, వెండి నాణేలను కొనుగోలు చేయవచ్చు. క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు లేదా నగదు చెల్లింపు ఆప్షన్లను వినియోగించుకునేందుకు వెసులుబాటు ఉంది.



భారతప్రభుత్వ మింట్‌లో ముద్రించి దేశంలో విక్రయించబడే నాణేలు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్‌మార్క్ ప్రకారం నాణ్యత ధృవీకరణను పొందుతాయి. నాణేలు 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛతను కలిగి ఉంటాయి. బంగారం ద్రవ్యోల్బణానికి రక్షణగా పనిచేస్తూ, పెట్టిన పెట్టుబడి మొత్తాన్ని స్థిరంగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఇన్వెస్టర్లు తమ పోర్ట్‌ఫోలియోలో బంగారం, వెండి వంటి లోహాలను చేర్చుకుంటుంటారు.

# దిగుమతి పన్నులు ఎగ్గొట్టిన 24 పెద్ద సంస్థలు..

**న్యూఢిల్లీ, మే 13:** ఇండియన్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ భారీగా పన్ను ఎగవేతదారులను గుర్తించాయి. ఇందులో దాదాపు 24 పెద్ద దిగుమతిదారులు ఉన్నట్లు వారు వెల్లడించారు. ఈ బడా దిగుమతి దారులు ప్రభుత్వానికి దాదాపు 1.5 బిలియన్ డాలర్లు అంటే రూ.11వేల కోట్ల ఇంటిగ్రేటెడ్ జిఎస్‌టిని ఎగ్గొట్టినట్లు అధికారులు కనుగొన్నారు. పన్ను ఎగవేసిన వాటిలో ఉక్కు, ఫార్మాస్యూటికల్, రత్నాలు, ఆభరణాలు, టెక్స్‌టైల్స్ రంగాల్లోని కొన్ని కంపెనీలు ఇందులో ఉన్నట్లు వెల్లడైంది. పరోక్ష పన్నుల్లో అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్ రూపొందించిన డేటా ఆధారంగా పన్ను మోసం బయటపడింది. మొత్తం 24 పెద్ద దిగుమతిదారులు రూ.11వేల కోట్ల మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించగా, దీనికి సంబంధించిన 7 యూనిట్లకు నోటీసులు పంపారు. గత 20 రోజుల్లో ముంబై, కోల్‌కతా, చెన్నై అధికార పరిధిలోని దిగుమతిదారులకు ఈ నోటీసులు పంపబడ్డాయి. ఇతర ఇంపోర్టర్లకు కూడా నోటీసులు పంపే ప్రక్రియను ఏజెన్సీలు ప్రారంభించాయి. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను తప్పుగా పొందే సంస్థలను గుర్తించేందుకు అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్ సాంకేతికతను అధికారులు వినియోగిస్తున్నందున ఈ వ్యవహారం బయటకు వచ్చింది. అయితే డేటా స్వతంత్రంగా ధృవీకరించబడిన, ఫీల్డ్ ఫార్మేషన్‌ల ద్వారా తనిఖీ చేయబడిన సందర్భాల్లో మాత్రమే నోటీసులు పంపబడ్డాయని అధికారి తెలిపారు. దిగుమతిదారులు, ఎగుమతిదారుల గురించి కొత్త సమాచారాన్ని సంగ్రహించడానికి పరోక్ష పన్నుల్లో అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్‌ని మరింత బలోపేతం చేయడాన్ని ప్రభుత్వం ఇప్పుడు పరిశీలిస్తోంది. నకిలీ ఇన్‌వాయిస్‌లు, నకిలీ జిఎస్‌టి రిజిస్ట్రేషన్, తప్పుడు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌లను గుర్తించడానికి ప్రభుత్వం మే 16 నుంచి రెండు నెలల పాటు ఇంటెన్సివ్ ప్రచారాన్ని ప్రారంభించబోతోంది.



# ఈ యేడాదిలో టాప్ 5 ఐపిఓలు..

**ముంబై, మే 13:** మారుతున్న జీవన శైలికి అనుగుణంగా ప్రజలు ఇన్వెస్ట్‌మెంట్ వైపు మొగ్గుచూపుతున్నారు. కొంత రిస్క్ ఎక్కువగా ఉన్న అధికరిటర్న్స్ వస్తుండడంతో, ఈక్విటీస్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇటీవల మార్కెట్‌లోకి వచ్చిన ఐపిఓలు ఓవర్ సబ్‌స్క్రైబ్ కావడమే ఇందుకు నిదర్శనం. 2023లో ఐపిఓకి రానున్న టాప్ 5 కంపెనీలు ఇవే. ఈ యేడాది మార్కెట్లోకి రానున్న ఐపిఓల్లో ప్రముఖంగా చెప్పుకోవాల్సింది టాటా టెక్నాలజీస్. ప్రొడక్ట్ డిజైన్, డెవలప్‌మెంట్, ఇంజినీరింగ్, సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, కన్సల్టింగ్ సర్వీసెస్‌ను ఈ సంస్థ అందిస్తోంది. టాటా గ్రూపు నుంచి దాదాపు 19యేళ్ల తర్వాత వస్తున్న ఐపిఓ ఇది కావడం విశేషం. దీనికి సంబంధించి సైజ్ వివరాలు ఇంకా వెల్లడించలేదు. పాపులర్ పేమెంట్స్ ప్లాట్‌ఫారం మొబిక్విక్ ఈ యేడాది మార్కెట్లో అరంగేట్రం చేయనుంది. మొబైల్ రీఛార్జ్ దగ్గర నుంచి బిల్లుల చెల్లింపులు, ఆన్‌లైన్ షాపింగ్ సహా అనేక రకాల సేవలను అందిస్తోంది. 1,900 కోట్ల ఇష్యూ సైజ్‌తో రానుంది. సేకరించిన నిధులను కంపెనీ అభివృద్ధితో పాటు ప్రొడక్ట్ ఆఫర్‌లను విస్తరించడం సహా మార్కెట్ వాటాను పెంచుకోవడానికి వినియోగించ నున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ నుంచి ఈ యేడాది ఐపిఓ విడుదల కానుంది. పోర్ట్ ల్యాండ్ పోజోలానా సిమెంట్ (పిపిసి), ఆర్డినరీ పోర్ట్ ల్యాండ్ సిమెంట్ (ఒపిసి), పోర్ట్ ల్యాండ్ స్లాగ్ సిమెంట్ (పిఎస్‌పి) సహా పలు సిమెంట్ ప్రొడక్టులను ఈ కంపెనీ తయారు చేస్తోంది. రూ.1,550 కోట్లు సమీకరించాలని ఇది లక్ష్యంగా పెట్టుకుంది. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకింగ్ రంగంలో మంచి గుర్తింపు సొంతం చేసుకున్న ఫిన్‌కేర్ బ్యాంకు కూడా ఐపిఓకు సిద్ధమైంది. సేవింగ్ అకౌంట్స్, లోన్‌లు, మైక్రో ఫైనాన్స్ సర్వీసులు సహా పలు రకాల బ్యాంకింగ్ ప్రొడక్టులు, సర్వీసులు అందిస్తోంది. 625 కోట్ల నిధులు సమీకరించే యోచనలో సంస్థ ఉంది. న్యూట్రిషన్ ఇండస్ట్రీలో హెక్సాగాన్ న్యూట్రిషన్ అగ్రగామిగా ఎదిగింది. 600 కోట్లు సేకరించడమే లక్ష్యంగా ఐపిఓతో ముందుకు రానుంది. 2021 డిసెంబరులోనే ఇందుకోసం సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి డ్రాఫ్ట్‌ను ఫైల్ చేసింది.



# గోఫస్ట్ విమాన లీజుదారుల ఆందోళన..

**న్యూఢిల్లీ, మే 13:** గోఫస్ట్ విమాన సంస్థకు అనుకూలంగా ఎన్సీఎల్టీ తీర్పు ప్రకటించినప్పటికీ కష్టాలకు మాత్రం ఫుల్‌స్టాప్ పడలేదు. ఎయిర్ క్రాఫ్ట్ లీజర్లు అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు వివాదాన్ని తీసుకెళ్లారు. దివాలా తీసిన విమాన సంస్థకు చెందిన విమాన అద్దెదారులు ఎస్ఎంబిసి ఏవియేషన్ కేపిటల్, ఎస్ఎఫ్‌వి ఎయిర్ క్రాఫ్ట్ హోల్డింగ్స్, జివై ఏవియేషన్ వంటి ఎయిర్ క్రాఫ్ట్ లీజర్లు తమ వాదనను వినిపించాయి. ఎయిర్‌క్రాఫ్ట్ లీజర్ ఎస్ఎంబిసి 26 ఫంక్షనల్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను కలిగి ఉన్నప్పటికీ, భవిష్యత్తు తేదీల కోసం బుకింగ్‌లను తీసుకున్నప్పటికీ, గో ఫస్ట్ స్వచ్ఛంద దివాలా దాఖలు చేయడం వెనుక ఉన్న హేతుబద్ధతను ప్రశ్నించింది. గోఫస్ట్ నుంచి తమకు రూ.700-800కోట్ల వరకు చెల్లించని బకాయిలు ఉన్నాయని ఎస్ఎంబిసి ఏవియేషన్ పేర్కొంది. లా ట్రిబ్యునల్ తమ పక్షాన వాదనలు వినిపించే అవకాశాన్ని కల్పించలేదని, మొత్తం పరిస్థితిని నిర్ధారించకుండానే దివాలా కోసం గోఫస్ట్ అభ్యర్థనను అంగీకరించిందని వెల్లడించింది. మారటోరియం కంటే ముందే తాము లీజులను రద్దు చేశామని, కానీ ట్రిబ్యునల్ ఆదేశం కారణంగా తాము విమానాలను స్వాధీనం చేసుకోలేకపోతున్నామని విమాన అద్దెదారు వాదించారు. కేవలం లీజుకు తీసుకున్న విమానాన్ని నిర్వహించ డానికి, ఛార్జీలు చెల్లించడానికి గోఫస్ట్‌కి నెలకు 4.2 మిలియన్ డాలర్లు ఖర్చు అవుతుందని లీజింగ్ కంపెనీ ఎస్ఎంబిసి వాదించింది. ఈ క్రమంలో తమ స్వంతం కానీ ఆస్తులను తమ ఆధీనంలో ఉంచుకునేందుకు గోఫస్ట్ ప్రయత్నిస్తోందని విమాన అద్దెదారులు వాదించారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తాత్కాలిక నిషేధం కారణంగా విమానాల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయలేమని లీజర్‌లకు చెప్పినట్లు వాదించింది.



# వాణిజ్యం

# వడ్డీరేట్లు పెంచిన బ్యాంకు ఆఫ్ బరోడా!

**న్యూఢిల్లీ, మే 13:** ప్రభుత్వ రంగ బ్యాంకు ఆఫ్ బరోడా తన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. రూ.2 కోట్ల వరకు డిపాజిట్లపై 30 బేసిస్ పాయింట్లు పెంచుతూ నిర్ణయించింది. సవరించిన రేట్లు అమల్లోకి వచ్చాయి. దీంతో బ్యాంకు ఆఫ్ బరోడాలో సాధారణ ఖాతాదారుల ఎఫ్‌డిలపై కనిష్టంగా 3శాతం నుంచి గరిష్టంగా 7.05శాతం వడ్డీ ఇవ్వనుంది. సీనియర్ సిటిజన్లకు 3.50శాతం నుంచి 7.55 శాతం వడ్డీ రాబడిని బ్యాంకు ఆఫర్ చేస్తోంది. బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ వివ రాల ప్రకారం, సాధారణ ఖాతా దారులకు 7-45రోజులకు 3శాతం, 46-180 రోజులకు 4.5శాతం, 181-210 రోజులకు 5.25శాతం, 211 రోజుల నుంచి యేడాది కాలవ్యవధి ఉన్న డిపాజిట్లపై 5.75శాతం, 1-2 యేళ్లకు 6.75శాతం, 2-3 యేళ్లకు 7.05శాతం, 3-10యేళ్లకు 6.50 శాతం వడ్డీ ఇవ్వనుంది. సీనియర్ సిటిజన్లకు అన్ని కాల వ్యవధులపై అదనంగా 0.50శాతం వడ్డీఆదాయం లభిస్తుంది. 399 రోజుల కాల వ్యవధి కలిగిన ప్రత్యేక డిపాజిట్ పథకం 'బరోడా తిరంగా ప్లస్'కు అధికంగా 7.25 శాతం వడ్డీ ఇవ్వనుంది.

# పెరుగుతూ పోతున్న పసిడి ధరలు

**ముంబై, మే 13:** దేశీయంగా బంగారం ధరలు కాస్త తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి. శని వారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.100, 24 క్యారెట్లు రూ.110 మేర పెరిగాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,650గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.61,850గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,800లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,950గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,850గా ఉంది. విజయవాడ, విశాఖ పట్నం, గుంటూరు, చిత్తూరు, తిరుపతి, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, అనంతపురంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,650 గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,850గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.56,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.61,850గా ఉంది. దేశంలోనే బంగారం ధరలు ఎక్కువగా ఉండే తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై, మధురై, కోయంబత్తూర్, సేలం, ఈరోడ్, తిరుపూర్, తిరునవ్వేలి, తిరుచ్చిలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 57,150గా ఉండగా, 10 గ్రాముల 24క్యారెట్ల బంగారం ధర రూ. 62,350గాఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.